RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 336 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, మార్చి , 12 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# పునర్విభజనతో సీట్లు పెరుగుతాయి

తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్

పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా ఉంటుందన్న రాజ్‌నాథ్ సింగ్

అభ్యంతరాలు ఉంటే ఆ అంశాలను స్టాలిన్ లేవనెత్తవచ్చన్న కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ,మార్చి,11: నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిథ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాల ను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నా రు. సంబంధిత అధికారులు చర్చ జరు పుతా రని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.



## మారిషస్ పర్యటనలో

# మోడీ...

మారిషస్ అధ్యక్షుడికి పవిత్ర గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ

మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గంగాజలంతో పాటు పలు బహుమతులు అందజేసిన నరేంద్ర మోదీ - మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్న నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, మార్చి,11: మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు మహా కుంభమేళా నుంచి తీసుకువెళ్లిన పవిత్ర జలాన్ని అందించారు. నరేంద్ర మోదీ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవిత్ర జలంతో పాటు పలు బహుమతులను అందజేశారు. అనంతరం మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. అంతకుముందు, మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గోలంతో నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఆ దేశ జాతిపిత సీవోసాగర్ రామ్ గోలం పేరు మీద ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను వారు సందర్శించారు. ఇరువురు ప్రధానులు గార్డెన్‌లో చెరొక మొక్క నాటారు. అమ్మ పేరిట మొక్క నాటినట్లు నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## పాకిస్థాన్‌లో రైలు

# హైజాక్



బలూచిస్థాన్ కోసం పోరాడుతున్న బీఎల్ఏ

జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై దాడి 400 మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకున్న వైనం

న్యూఢిల్లీ,మార్చి,11: పాకిస్థాన్‌లో ఓ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేశారు. బలూచిస్తాన్ ను స్వతంత్ర ప్రాంతంగా గుర్తించాలన్న డిమాండ్ తో పోరాడుతున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఈ దుశ్చర్యకు పాల్పడింది. వందలాంది మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకుంది. ఈ క్రమంలో ఆరుగురు సైనికులను హతమార్చింది. 400 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న జఫ్ఫార్ ఎక్స్‌ప్రెస్ రైలుపై బీఎల్ఏ మిలిటెంట్లు దాడి చేశారు. రైలులోని మొత్తం 9 బోగీలను తమ అధీనంలోకి తీసుకున్నారు. రైలు ను హైజాక్ చేసినట్టు బీఎల్ఏ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘట నకు తమదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేసింది. పాక్ భద్రతా బలగా లు ఏవైనా చర్యలకుదిగితే బందీలందరినీ చంపేస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ లో బలూచిస్తాన్ విస్తీర్ణం పరంగా అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. దేశంలోని 44 శాతం భూభాగం ఈ రాష్ట్ర పరిధిలోకే వస్తుంది.

# సిరిసిల్లలో లిఫ్ట్ ప్రమాదంలో పోలీస్ ఉన్నతాధికారి మృతి!



- ఓ బిల్డింగ్ లో లిఫ్ట్ ప్రమాదం..?
- లిఫ్ట్ వచ్చిందనుకుని అడుగుపెట్టిన పోలీస్ అధికారి
- దుర్మరణం పాలైన టీజీఎస్పీ 17వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్
- గతంలో తెలంగాణ సచివాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా పనిచేసిన గంగారామ్

సిరిసిల్ల,మార్చి,11,తెలంగాణపత్రిక: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ పోలీసు ఉన్నతాధికారి లిఫ్ట్ ప్రమాదంలో మరణించారు. సిరిసిల్లలోని ఓ బిల్డింగ్ లో లిఫ్ట్ వచ్చిందనుకుని అడుగుపెట్టడంతో ఒక్కసారిగా కిందికి పడిపోయారు. కింద ఉన్న లిఫ్ట్ పై పడి ప్రాణాలు వదిలారు. ఈ ప్రమాదంలో పోలీస్ అధికారి గంగారామ్ (55) దుర్మరణం పాలయ్యారు. గంగారామ్ తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ గా పనిచేస్తున్నారు. గతంలో ఆయన తెలంగాణ సచివాలయానికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం:

మృతదేహాలను గుర్తించినా బయటికి తీసేందుకు

# అడ్డంకిగా మెషీన్ భాగాలు

ఎస్ఎల్బీసీ వద్ద నేటికి 18 రోజులుగా సహాయక చర్యలు

టన్నెల్ ప్రమాదంలో 8 మంది గల్లంతు - ఇప్పటివరకు ఒకరి మృతదేహం వెలికితీత

నాగర్ కర్నూలు,మార్చి,11,తెలంగాణపత్రిక: నాగర్ కర్నూలు జిల్లాలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కేరళ నుంచి తీసుకువచ్చిన కడావర్ డాగ్స్ మృతదేహాలను గుర్తిస్తున్నప్పటికీ, ఆమృతదేహాలను వెలికితీయడంలో అవాంతరాలు ఎదురవుతున్నాయి. మృతదేహాలు బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉండగా, టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలు అడ్డుగా ఉండడంతో, మృతదేహాలను బయటికి తీసుకురావడం కష్టంగా మారింది. ఇప్పటివరకు గురుప్రీత్ సింగ్ అనే మెషీన్ ఆపరేటర్ మృతదేహాన్ని వెలికితీశారు. నిన్న మరో రెండు మృతదేహాలు గుర్తించారు. ఈ నేపథ్యంలో, అడ్డుగా ఉన్న మెషీన్ భాగాలను రెస్క్యూ టీమ్ సిబ్బంది గ్యాస్ కట్టర్లతో తొలగిస్తున్నారు. సహాయక చర్యలు నేటికి 18వ రోజు కూడా



కొనసాగుతున్నాయి. ఇవాళ ప్రత్యేకంగా రోబోలను కూడా రంగంలోకి దించినట్టు తెలుస్తోంది. టన్నెల్ లో మరింత ముందుకుపోయేకొద్దీ సహాయక చర్యల సిబ్బంది ప్రాణాలకు కూడా ముప్పు ఉండడంతో రోబోలను తీసుకువచ్చారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన మోహన్ బాబు, మంచు విష్ణు



రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించిన సినీ నటులు

రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చించామని విష్ణు ట్వీట్

హైదరాబాద్, మార్చి ,11,తెలంగాణ పత్రిక : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు విష్ణు కలిశారు. ముఖ్యమంత్రికి శాలువా కప్పి సన్మానించారు. ముఖ్యమంత్రితో భేటీకి సంబంధించిన ఫొటోలను మంచు విష్ణు తన 'ఎక్స్' ఖాతా వేదికగా పంచుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం తమకు లభించిందని మంచు విష్ణు పేర్కొన్నారు. పలు ముఖ్యమైన అంశాలపై ఆయనతో చర్చించడం ఆనందంగా ఉందని రాసుకొచ్చారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆయన చూపిన చొరవకు, నిబద్ధతకు ధన్యవాదాలు అని తెలిపారు.

## నితిన్ గడ్కరీతో..

# కోమటిరెడ్డి భేటీ

ఢిల్లీలో కేంద్ర మంత్రితో సమావేశం

రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ అంశాలపై చర్చ

కోమటిరెడ్డి వెంట ఎంపీలు వంశీకృష్ణ, కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామరెడ్డి

హైదరాబాద్, మార్చి,11, తెలంగాణ పత్రిక : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిఢిల్లీలో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ భేటీలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామరెడ్డి ఉన్నారు.

### గురుకులాల నిధుల కేటాయింపుపై కాంగ్రెస్ ఎంపీల హర్షం

తెలంగాణలోని 55 సమీకృత గురుకులాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 11వేల కోట్లు కేటాయించింది. ఈనిధుల కేటాయింపుపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు హర్షంవ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య,రామసహాయం రఘురామరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

## మంత్రి పదవిపై విజయశాంతి

# దృష్టి సారించారా..!?



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 11 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ వర్గ రాజకీయాల్లో ఇమడలేక అలసిపోయి విజయశాంతి అడ్రస్ లేకుండా పోయారని అందరూ అనుకున్నారు. కానీ ఆమె ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు చివరి రోజు అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ ఊహించని విధంగా సిక్సర్ కొట్టారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది నేతలు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ విజయశాంతి నేరుగా హైకమాండ్ వద్దకు వెళ్లి తన పేరు ఎమ్మెల్సీ అభ్యర్థుల లిస్టులో వచ్చేలా ప్రయత్నం చేసి సఫలీకృతులయ్యారు. ఆమె రాజకీయ చతురతకు మిగతా కాంగ్రెస్ నేతలు నిజంగానే షాక్ కు గురయ్యారు. తాజాగా ఆమె మంత్రి పదవిపై కన్నేశారు. తనను కేబినెట్ లోకి తీసుకునే అంశంపై హైకమాండ్ సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని విజయశాంతి సన్నిహితులతో పేర్కొంటున్నారు. తెలంగాణలో ఆరు మంత్రి పదవులు ఖళీగా ఉన్నాయి. ఎమ్మెల్యేలుగా గెలిచిన సీనియర్లు పదవుల కోసం ఏడాదిగా హైకమాండ్ పై ఎంతగా ఒత్తిడి తీసుకు రావాలో అంతగా ఒత్తిడి తెస్తున్నారు. కానీ అలాంటి వారి విషయంలో మాత్రం అడుగు ముందుకు పడటం లేదు. అసలు పదవులు భర్తీ చేస్తారా లేదా అన్న విషయంపై స్పష్టత లేకుండా పోయింది. కానీ హైకమాండ్ ఆశీస్సులతో నేరుగా పదవి తెచ్చుకున్న విజయశాంతి మాత్రం తనకు కేబినెట్ బెర్త్ ఖాయమనే విషయంపై ఆశలు పెట్టుకున్నారు. ఇలాంటి ఊహకు అందని పరిణా మాలు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే జరుగుతాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. విజయశాంతి ఒక్కో పార్టీలో రెండేసి సార్లు చేరారు. బిఆర్ఎస్, బీజేపీ,కాంగ్రెస్ఇలా అన్ని పార్టీలలో చేరి తన సత్తా చాటే ప్రయత్నం చేశారు. అయితే తల్లి తెలంగాణ పేరుతో సొంత పార్టీ కూడా ఆమె ఖాతాలో ఉంది.

ఆ పార్టీని తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఇతర పార్టీలోఆమె విలీనం చేశారు. అయితే విజయశాంతికి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ వద్ద ప్రత్యేకమైన పలుకుబడి ఉందనితాజా పదవుల భర్తీతో సుస్పష్టమైంది. ఆమె పలుకుబడిని బట్టి చూస్తే మంత్రి పదవి కూడా వచ్చినా ఆశ్చర్యం లేదని కాంగ్రెస్ వర్గాలు, జరిగిన పరిణామాలను పరిశీలించిన విశ్లేషకులు పేర్కొంటు న్నారు.సినిమాలలోవిజయశాంతితనదైనలో దూసుకెళ్లి అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరాభిమానాలను సంపాదించుకున్నారు. కాగారాజకీయ చదరంగంలో పదవిని దక్కించుకున్న విజయశాంతి ప్రజా పరిపాలనలోకూడా తనదైన ముద్రతోరాణించి ప్రజల హృద యా లను గెలుచుకోవాలని ఆశిద్దాం.

# నీళ్లను ఆంధ్రాకు వదిలి పెట్టి.. తెలంగాణలో పంటలను ఎండబెడుతున్నారు: కేటీఆర్



హైదరాబాద్, మార్చి,11, తెలంగాణ పత్రిక : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కనపెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టడం ద్వారా తెలంగాణలో పంటలను ఎండబెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు ఇచ్చామని అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది... కరవును తెచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమవుతోందని ఆయన విమర్శించారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట ఎండిపోతుంటే ఏం చేయాలో తెలియక కొందరు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనలో ఎండాకాలంలోనూ చెరువులు నిండుగా కనిపించాయని, నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలపోతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోళ్లతో రైతు సంతోషంగా ఉన్నాడని పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేట లో ఈరోజు నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్,గారితో విద్యార్థులు ముఖాముఖి కార్యక్రమాన్ని కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది

( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 11 : ఈ కార్యక్రమం జనరేషన్ జెడ్ అనగా ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్స్ సోషల్ మీడియా, వంటి సాంకేతిక పరిజ్ఞానం తెలిసి,సామాజిక స్పృహ కలిగిన ,తెలివైన యువత తో కూడిన ఈ జనరేషన్ జెడ్ వారు రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ గారిని వివిధ ప్రశ్నలు అనగా బాల్యం నుండి రాజకీయ జీవితం, వారి వైవాహిక జీవితం, మొదలగు ప్రశ్నలు వారిని అడగటం వారు చాలా ఓపికగా విద్యార్థులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానము ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి మాట్లాడుతూ ఇంగ్లీషు తెలుగు సబ్జెక్టుల లో ఇంటర్వ్యూ స్కిల్స్ ఎట్లా పెంపొందించుకోవాలి అనేదానిపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం, ఇంటర్వ్యూలో ప్రశ్నలు ఎట్లా అడగాలి అనే స్కిల్ పై వివిధ రకాలుగా తర్ఫీది ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు చివరగా నిర్మల జగ్గారెడ్డి గారిని తమ ఇంటర్వ్యూ స్కిల్ ద్వారా అనేక అనేక ప్రశ్నలు వారిని అడగడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతమైనందుకు సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ జి రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్




రాములు గౌడ్, సదాశివపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కుమార్ , వైస్ చైర్మన్ కంది కృష్ణ టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ ఎక్స్ చైర్మన్ కౌన్సిలర్ జి రవి విశ్వనాథం సుభాష్ నాగరాజు మొదలుగా వారు పాల్గొన్నారు కళాశాల సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధులు మురళీకృష్ణ శకుంతల సర్వయ్య విద్యార్థి విద్యను పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

కుకునూరుపల్లి, మార్చి 11,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి శంకుస్థాపన చేశారు. కుకునూరుపల్లి, రాముని పల్లి గ్రామాల్లో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఐలం యాదవ్, మాజీ ఎంపీటీసీ లు తూం మహేందర్, ఇండ్ల కనకయ్య, రెడ్డమైన రవీందర్, కాంగ్రెస్ నాయకులు కోల ఉపేందర్, కొంతం కర్ణాకర్, తూం శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి, భూపాల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. బీరప్ప ఆలయంలో పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డికి యాదవ సంఘం ప్రతినిధులు సన్మానం చేశారు.



## చక్కగా చదివి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలి....

### -ఎంఈఓ దేశి రెడ్డి



నంగునూరు, మార్చి 11(తెలంగాణ పత్రిక):విద్యార్థులు చిన్నప్పటినుండే చక్కగా చదువుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించుకోవాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి విషయాన్ని ఎందుకు, ఏమిటి, ఎలా, ఎక్కడ, ఎప్పుడు, ఏ విధంగా అనే ప్రశ్నలను వేసుకుని వాటికి సమాధానాలు వెతకాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి పిల్లలకు పాఠాలు బోధించడం ద్వారా నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు చక్కటి నడవడిక అలవరచుకోవాలని, తాము కన్న కలలను నెరవేర్చుకోవాలని సూచించారు.స్వపరి పాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదన్నారు. ఒక రోజు ఈ వృత్తిని నిర్వర్తించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వపరిపాలన దినోత్సవంలో డీఈవోగా చైత్ర, ఎంఈఓగా శ్రీనిత్, ప్రధానోపాధ్యాయులుగా అస్మిత, ఉపాధ్యాయులుగా హర్షిత, మనస్విని, అశ్విత, హర్షిని, భాను ప్రసాద్, శశివర్ధన్, సాత్విక్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, నారాయణరెడ్డి, సత్యం పాల్గొన్నారు.

## ఘనపురం రైతుల జల హారతి...

### - కేసీఆర్, హరీశ్ రావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

నంగునూరు, మార్చి 11(తెలంగాణ పత్రిక):రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా గోదావరి జలాలు మోయ తుమ్మెద వాగు(సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి పెద్దవాగు)లోకి ప్రవహించి గణపురం చెక్ డ్యామ్ మత్తడి దూకి నంగునూరు, అక్కెనపల్లి చెక్ డ్యాంలలోకి ప్రవహిస్తుండడంతో రైతులు మంగళవారం జల హారతి కార్యక్రమం నిర్వహించారు. బీ ఆర్ ఎస్ నాయకులు కరెడ్ల లక్ష్మారెడ్డి, అల్లూరి విజయేందర్ రెడ్డి, అల్లూరి అనిల్ రెడ్డి, కలువల రాజు, చిటికెల శేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో రైతులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుల ఫ్లెక్సీలతో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసీఆర్, హరీశ్ రావు చిత్ర పటాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి తన్నీరు హరీశ్ రావుల కృషి వల్ల మోయ తుమ్మెద వాగులో చెక్ డ్యామ్ ల నిర్మాణం జరిగి భూగర్భ జలమట్టం పెరిగిందన్నారు. కేసీఆర్, హరీశ్ రావులు పట్టించుకోకపోతే ఈ ప్రాంతం ఏనాడో ఎడారిగా మారి రైతుల బతుకులు దుర్భరంగా తయారయ్యే పరిస్థితి ఉండేది అన్నారు. వారి కృషి వల్లనే ఒకప్పుడు కనీసం ఒక్క పంటను కూడా పండించుకోలేని పరిస్థితుల్లో ఉన్న తాము ప్రస్తుతం రెండు పంటలు సాగు చేస్తున్నామని తెలిపారు.




## కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని ఆత్మహత్య



నార్సింగి మార్చ్ 11 తెలంగాణ పత్రిక :నార్సింగి మండలంలో కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వట్టేపు స్వామి( 32) కి మూడు సంవత్సరాల క్రితం చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన ధ్యానబోయిన శిరీష తో వివాహం జరిగింది.వారికి ఇప్పటికీ పిల్లలు కలగలేరు.ఆ విషయమై ఇరువురి మధ్య తరచుగా గొడవలు జరుగుతున్న క్రమంలో శిరీష భర్త ఓ గొడవపడి గత తొమ్మిది నెలల క్రితం తల్లి గారింటికి వెళ్ళిపోయింది.కొద్ది రోజుల క్రితం పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించిన మృతుని తండ్రి వట్టేపు ఆగమయ్య కోడలు శిరీష ఒప్పించి సంసారానికి తీసుకుని వచ్చాడు.గత ఇరవై రోజుల క్రితం శిరీష అన్న చనిపోగా అంత్యక్రియలకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు.భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపంతో ఉన్న స్వామి,మంగళవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో వల్లూరు అటవీ ప్రాంతంలో చెట్టుకు ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఆత్మహత్య చేసుకోవడానికి ముందు స్వామి తన తమ్ముడు వట్టేపు శ్రీకాంత్ కు ఫోన్ చేసి తాను వల్లూరు అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపాడు.శ్రీకాంత్ తండ్రి తో పాటు వల్లూరు అటవీ ప్రాంతానికి వెళ్లేసరికి చెట్టుకు ఉరి వేసుకుని కొన ఊపిరితో కనిపించాడు. వెంటనే నార్సింగి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని అక్కడి వైద్యులు నిర్ధారించగా పోలీసులు మృత దేహానికి పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి తరలించారు. మృతుని తండ్రి ఆగమయ్య తన కొడుకు మృతి పై ఎలాంటి సందేహాలు లేవని, తదుపరి కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## నాటి జైన విద్యా కేంద్రం... నేటి నంగునూరు

### - 'స్థాపనాచార్య' జైన శిల్పం గుర్తింపు- కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ పరిశోధన





పూర్వం జైన కేంద్రంగా విలసిల్లిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రం తాజాగా జైన విద్యా కేంద్రంగా వెలుగొందిందని తెలిపే ఆధారాలను తెలంగాణ కొత్త చరిత్ర బృందం గుర్తించింది. కొత్త తెలంగాణ చరిత్ర బృందానికి చెందినహౌపరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ నంగునూరులో జైన విద్యాకేంద్రం చిహ్నామైన జైన స్థాపనాచార్య శిల్పాన్ని ఆదివారం గుర్తించారు. నంగునూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్దహౌ ఉన్న శిలా స్తంభాన్నిహౌ పరిశీలించి, అది జైనశిల్పమని ప్రాథమికంగా నిర్ధారించారు. గ్రామంలోని ఈ శిల్పంలో జైన గురువు, అతనికి రెండు పక్కల శ్రావకులు, కింద వ్యాస పీఠానికి రెండు వైపులా అతని బోధనలు వింటున్న శిష్యులు కనిపిస్తున్నారు. ఈ శిల్పాన్ని పరిశీలించిన చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ఇది 11,12వ శతాబ్దాలకు చెందిన జైన శిల్పాలలో అరుదైన స్థాపనాచార్య శిల్పం అని తెలిపారు. జైన ధర్మంలో విగ్రహ పూజ రావడానికి ముందు చిహ్నాల ఆరాధన ఉండేది. అందులో ధర్మచక్రం,మాన స్తంభం, శిలా పటం, ఆయగ పట్టాలు, స్తూపాలు, పంచ పరమేష్టి, సిద్ధ చక్రం, అష్ట మంగళాలు, త్రి రత్న, చైత్య వృక్షం, నందీశ్వర ద్వీపం, చరణ పాదుకలు, నిశీధులు, స్థాపనాచార్యలు ముఖ్యమైనవి. జైన సాధువు, పుస్తకం, వ్యాసపీఠం, శిష్యులున్నట్టు చెక్కిన శిల్పాన్ని స్థాపనాచార్య అంటారు. పుస్తక గచ్ఛ, సరస్వతీ గచ్ఛగా గుర్తించిన ఇలాంటి శిల్పాలు ప్రాథమికంగా 'స్థాపనా చార్య'లే. స్థపతి, చరిత్రకారుడు డా.ఈమని శివనాగిరెడ్డి గారు కూడా ఇదే విషయాన్ని నిర్ధారించారు.లభించిన ఆధారాలను బట్టి గ్రామం పెద్ద జైన కేంద్రంగా ఉండేదని తెలుస్తోంది. తాజాగా లభించిన ఈ శిల్పాన్ని బట్టి గ్రామం గొప్ప జైన విద్య కేంద్రంగా కూడా వెలుగొందిదని తెలుస్తోంది.

కత్తుల లక్ష్మారెడ్డి –(సిద్ధన్నపేట, నంగునూరు మండలం, సిద్దిపేట జిల్లా )

## రైతుల శ్రేయస్సే ప్రభుత్వం లక్ష్యం....

### - పంటలు ఎండుతున్న పాపం హరీష్ రావు, కెసిఆర్‌లదే

### - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి





నంగునూరు, మార్చి 11(తెలంగాణ పత్రిక):రైతుల శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. గోదావరి జలాలతో మోయ తుమ్మెద(అక్కెనపల్లి పెద్దవాగు)లోని గణపురం చెక్ డ్యాం నిండి అలుగు పారి నంగునూరు, అక్కెనపల్లి చెక్ డ్యాముల్లోకి ప్రవహిస్తున్న సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గణపురం గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి గంగమ్మ పూజలు చేశారు. అనంతరం దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ వాగవతలి ఐదు గ్రామాలలో భుగర్భజలాలను పెంచడానికి తుమ్మెద వాగుపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి చెక్ డ్యాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు సాగునీటి సద్వినియోగంపై శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ఫలితంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కాలువల నిర్మాణం పూర్తి కాలేదని తెలిపారు. అధికారంలో ఉన్నపుడు పట్టించుకోకుండా, అధికారం పోగానే బీ ఆర్ ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచులు తిప్పని రమేష్, కర్ణకంటి రవీంద్ర చారి, చేర్యాల బాలయ్య, గాండ్ల రమేష్, అనరాజు నాగరాజు, రాగుల కృష్ణ, రాగుల కనకయ్య, మ్యాకల భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట రెడ్డి, గోనెపల్లి శివ గౌడ్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గణపురం శ్రీనివాస్, గణపురం భాను, రజినీకాంత్, రమేష్, కొడముంజ కరుణ, అల్లూరి మంగవ్వ, రాధిక, ఎల్లవ్వ, బుచ్చవ్వ, మమత, స్రవంతి, పల్లవి, పోచవ్వ పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రాజీవ్ రహదారి దిగ్బంధనానికి కుకునూరుపల్లి ఎస్సైకి వినతి పత్రం

### - ఎండుతున్న పంటలను చూస్తే గుండెల్లో మంటలు

### - బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్

కొండపాక, మార్చి 11, (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులను పట్టించుకునే నాధుడే లేడని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కావాలంటే, రైతుల బాధలు తెలియాలంటే కొండపాక మండలంలో రాజీవ్ రహదారిని ఈనెల 13వ తేదీన రైతులతో కలిసి దిగ్బంధం చేస్తామని, అనుమతి ఇవ్వాలని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ కు కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాగల దుర్గయ్య, రైతుబంధు సమితి నాయకులు దొమ్మాట మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పెద్దనుకుల శ్రీనివాస్ గౌడ్ , పిడిశెట్టి శ్రీనివాస్, మల్లమారి రవీందర్ తో కలిసి నూనె కుమార్ మాట్లాడుతూ పంట పొలాలు ఎండిపోకుండా సాగునీటి కోసం తపస్పల్లి రిజర్వాయర్ నుండి డి4 కెనాల్ ద్వారా కొండపాక మండలంలోని 11 గ్రామాల చెరువులను నింపి సుమారు 6 నుండి 7 ఎకరాల పంటను ఎండిపోకుండా కాపాడి రైతుల పక్షాన నిలవమని నీటిపారుదల శాఖ అధికారులను, ప్రభుత్వ పెద్దలను వేడుకున్న ఎన్ని రకాలుగా మొరపెట్టుకున్న పట్టించుకున్న నాధుడే లేడని అన్నారు. ఎద్దేడిసిన యవుసం రైతేడ్చిన రాజ్యం బాగుపడ్డ దాఖలాలు లేవని, ఈ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతుల ఉసురు తగిలి కొట్టుకపోవడం ఖాయమని అన్నారు. ఈ మార్చ్ 13వ తేదీన కొండపాక రాజీవ్ రహదారి మీద వేలాది మంది రైతులతో నిరసన తెలియజేస్తే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కనీసం అప్పుడైనా రైతుల బాధ ఏందో తెలుసుకుని అయినా నీరు విడుదల చేస్తారేమోనని అందుకే నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతులు ముత్యంరావు, కూరాటి రమేష్, కోడెల మల్లేశం, సున్నం భాస్కర్, పెరుగు ఆంజనేయులు, పెరుగు స్వామి, సాదుపల్లి కనకసేన గౌడ్, చిక్కుడు భాను, ఆరేళ్ల అఖిల్ గౌడ్, గాదగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చిన ఇజ్రాయిల్

గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి అక్టోబరు 7వ తేదీతో ఏడాది పూర్తవుతుంది. హమాస్ దాడిని ఒక సాకుగా చూపించి ఇజ్రాయిల్ గాజాపై మానవ మారణహోమం ప్రారంభించింది. హమాస్‌ను నిర్మూలించేందుకే తాను గాజాపై దాడి చేస్తున్నానని చెప్పింది. ఆ లక్ష్యం సాధించడం అటుంచి ఇజ్రాయిల్ ఈ రోజుకు వచ్చేసరికి మొత్తం పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చింది. లెబనాన్, ఇరాన్, సిరియా, ఎమెన్, ఇరాక్‌లపై దాడికి ఒడిగడుతున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణలో భాగంగా వేసే ప్రతి అడుగునూ బలపరుస్తూ అమెరికా గట్టిగా వత్తాసుదారుగా నిలిచింది. గత పక్షం రోజులలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక దాడులు యుద్ధం స్వభావాన్నే మార్చేశాయి. ఒక పథకం ప్రకారం మొదలుపెట్టిన దాడిలో అది దక్షిణ లెబనాన్‌పై ముమ్మర వైమానిక దాడులకు దిగింది. పేజర్లు ఇతర సమాచార సాధనాలను ఉపయోగించి హిజ్బుల్లా నాయకుల హత్యలకు పాల్పడింది. సంస్థ కేంద్రంలో వున్న హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి హసన్ నస్రుల్లాను ఒక బంకర్ విధ్వంసక బాంబర్‌తో హత్య చేయడంతో యుద్ధం మరింత తీవ్రమైంది. దక్షిణ లెబనాన్‌పై ఒక పరిమిత స్థానిక లక్ష్య నిర్దేశిత భూతల యుద్ధం ప్రారంభిస్తున్నట్టు ఇజ్రాయిల్ అక్టోబర్ ఒకటిన ప్రకటించింది. అయితే వాస్తవంలో అది పూర్తి స్థాయి భూతల యుద్ధం కోసం లెబనాన్ సరిహద్దులలో భారీ సంఖ్యలో బలగాలను మొహరించింది. ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో ఒక దుష్ట రాజ్యం. అన్ని అంతర్జాతీయ చట్టాలనూ, ఒప్పందాలనూ ఉల్లంఘించి అది దేశ దేశాలలో పథకం ప్రకారం హత్యలు, దాడులు సాగిస్తున్నది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఇరానియన్ భూభాగంపై వైమానిక దాడులకు పాల్పడ్డం ద్వారా హమాస్ ప్రధాన ప్రతినిధి ఇస్మాయిల్ హనియే ప్రాణాలు తీసింది. నూతనంగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వెళ్లిన హనియేను బలిగొన్న తర్వాత అది బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని నస్రుల్లాను హతమార్చింది. నస్రుల్లా హత్య తర్వాత హిజ్బుల్లా దాదాపు తుడిచి పెట్టుకు పోయినట్టేనని ఇజ్రాయిల్ ప్రకటించింది. అలాంటి దారుణమైన హూంకరింపులు వాస్తవానికి చాలా దూరంగా వుంటాయి. 1992లో ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు, రెండవ కార్యదర్శి అబ్బాస్ అల్ ముసావీని హత్య చేసినట్టు ప్రకటించింది. ఆ స్థానంలో నస్రుల్లా వచ్చాడు. తను రెండు సార్లు ఇజ్రాయిల్ సైన్యం దురాక్రమణను ప్రతిఘటించాడు. హిజ్బుల్లా చేతుల్లో రెండుసార్లు పరాజయం పాలైన తర్వాత 2006లో ఇజ్రాయిల్ తను అనుకున్న లక్ష్యం సాధించలేక పోయినట్టు అంగీకరించాల్సి వచ్చింది. ఇదివరకటి తన దుస్సాహసాలకు ఏ గతి పట్టిందో ఇజ్రాయిల్ మరచి పోయినట్టు కనిపిస్తుంది. పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన స్థావరంగా వున్న ఇజ్రాయిల్ అమెరికా భాషనే మాట్లాడుతున్నది. 'ఉధృతం నుంచి ఉపశమనం' అంటూ అది తన సైనిక వ్యూహాన్ని ప్రకటించింది. ఇదో లోపభూయిష్టమైన అవగాహన, విఫల వ్యూహం. ఉధృత సైనిక దాడితో శత్రువు లొంగిపోవలసి వస్తుందనేది ఈ వ్యూహంలో వుండే ఆలోచన. అయితే ఈ వ్యూహం ప్రకారమే విజయాలు దక్కుతాయనే గ్యారంటీ ఏమీ లేదని చెప్పడానికి చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా లిబియాలలో అమెరికా దారుణంగా ఓడిపోవడం చూశాం, ఇప్పుడూ ఇజ్రాయిల్‌కు అదే గతి పట్టబోతున్నది. హిజ్బుల్లా దళాలు తమ దాడులతో నిస్సహాయ స్థితిలో పడిపోయాయనీ, కనుక ఇరాన్ కూడా ఆ ప్రభావానికి గురై బలహీనంగా మారిందని యుద్ధోన్మాద ఇజ్రాయిల్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై సైనిక దాడులు జరగాలని, ఆ దేశ అణు కేంద్రాలనూ లక్ష్యంగా చేసుకోవాలనీ చెబుతున్నారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు తీసుకురావడం గురించీ, పశ్చిమాసియా రాజకీయ ముఖచిత్రం మార్పు గురించీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతున్నారు. ఈ విశృంఖల భావాలతో రెచ్చిపోయిన ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో తన ఆధిపత్యం నెలకొల్పుకోవాలని నిర్లక్ష్యపూరితంగా ప్రయత్నిస్తోంది. అది అమెరికా ప్రయోజనాలకూ ఉపయోగకరమవుతుంది. ఇజ్రాయిల్‌ను నిలవరించడానికి తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఇరాన్ ఇప్పుడు ఆ దేశంపై 180కి పైగా మిసైళ్లను ప్రయోగించింది. తమ గగనతలంపై ఇజ్రాయిల్ దాడి చేశాక ఇరాన్ ప్రతీకార దాడి చేయడం ఇది రెండోసారి. అమెరికా నుంచి, దాని మిత్ర దేశమైన బ్రిటన్ వంటి దేశాల నుంచి తిరుగులేని మద్దతు వల్లనే ఈ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు ధైర్యం వస్తున్నది. ఈ సంఘర్షణ ప్రతి దశలోనూ అమెరికా నుంచి ఇజ్రాయిల్‌కు మద్దతు లభిస్తూనే వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మరే దేశానికీ ఇవ్వనంతగా 12,400 కోట్ల డాలర్ల సహాయం అందించింది. 2016 నుంచి చూస్తే దశాబ్ది సహాయం పథకంలో భాగంగా ఇజ్రాయిల్ ఏటా మొత్తం 3800 కోట్ల డాలర్ల సహాయం అందుకున్నది. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిన రోజున అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరింత సైనిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. పేలుడు పదార్థాలు, విధ్వంసక పరికరాలు అందించి ఇజ్రాయిల్ ఉక్కు చట్రాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇజ్రాయిల్ రక్షణ బలగాలు మానవ హక్కుల హననానికి పాల్పడుతున్నారని వస్తున్న నివేదికలను బొత్తిగా పెడచెవిన పెట్టి అమెరికా ఆగష్టులో ఇజ్రాయిల్‌కు తమ దేశ సైనిక పరిరకాలను, ఆయుధాలను కొనుగోలు చేయడం కోసం 3500 కోట్ల డాలర్ల అదనపు సహాయం పంపించింది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఆయుధ పాటవం పెంపు కోసం 1400 కోట్ల డాలర్ల సాయం లభించింది. వీటన్నిటినీ మించి అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతుగా యుద్ధ విమానాలు, క్షిపణి విధ్వంసక ఆయుధాలు తరలించింది. ఇరాన్ మిసైళ్లను తిప్పికొట్టడంలో తమ సైన్యం కీలకమైన వ్యూహాత్మక పాత్ర పోషించిందని అమెరికా ప్రకటించింది. బ్రిటన్ కూడా అలాంటి ప్రకటనే చేసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఇన్ని విధాల ఆర్థిక, ఆయుధ సహాయం అందిస్తుంటే కాల్పుల విరమణకూ యుద్ధ ప్రజ్వలన చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నాని మాట్లాడటం కేవలం కంటి తుడుపు, పసలేని పల్లవి మాత్రమే. పాలస్తీనాతో సంఘీభావం అనే విధానం నుంచి వైదొలగిన భారత ప్రభుత్వం అమెరికాకు, ఇజ్రాయిల్‌కు కూడా వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. 12 నెలల్లోగా అన్ని ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయిల్‌ను ఆదేశిస్తూ ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిన తీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా వుండిపోయింది.

### కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా..

## కొండా దంపతులకు వీరాభిమానులుగా

**-అనునిత్యం పార్టీ కోసం కష్టపడి పనిచేసే తత్వం వారి సొంతం-ఎన్నిక ఏదైనా పార్టీ అభ్యర్థులను గెలిపించడమే వారి లక్ష్యం -వారే మహిళా కాంగ్రెస్ పార్టీ వరంగల్ నగర అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతులు-నామినేటెడ్ పోస్ట్ ఇప్పించి వారిని గౌరవించండి-కొండా దంపతుల అభిమానులు..కాంగ్రెస్ నాయకులు**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,11(తెలంగాణ పత్రిక) : కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా..కొండా దంపతుల వీరాభిమానులుగా వారి సూచన మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే తత్వం వారి సొంతం. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం..కొండా దంపతుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. వారే వరంగల్ నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ లు..బీకాం వరకు విద్యనభ్యసించిన నారగోని స్వప్న భర్తతో కలిసి వ్యాపార రంగంలో స్థిరపడినప్పటికీ, ప్రజాసేవ చేయాలనే ఏకైక సంకల్పంతో భార్యాభర్తలిద్దరూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో 2013-14 సంవత్సరంలో క్రియాశీలకంగా పని చేశారు. 2014 సంవత్సరంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వారి రాజకీయ గురువర్యులు కొండా సురేఖ-మురళీ గెలుపులో క్రియాశీలకంగా వ్యవహరించి కొండా దంపతుల అభిమానాన్ని చూరగొన్నారు. అదేవిధంగా 2016 సంవత్సరంలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కొండా దంపతుల ఆదేశానుసారం క్రియాశీలకంగా పాల్గొన్నారు. 2018 సంవత్సరంలో కొండా దంపతుల ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నియమించబడిన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం విశేష కృషి చేశారు. 2021 సంవత్సరంలో కార్పొరేట్ టికెట్ ఆశించి కొండా దంపతుల ఆదేశానుసారం విరమించుకున్నారు. గత ప్రభుత్వం వారిపై అనేక అక్రమ కేసులు పెట్టి ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన కూడా కొండా దంపతులను వీడకుండా..వారు ఇచ్చిన మొక్కవోని ధైర్యంతో పార్టీ కోసం కష్టపడ్డారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని వీడాలని, బీఆర్ఎస్ పార్టీలో చేరాలని భయభ్రాంతులకు గురిచేసి..వారిపై పెట్టిన అక్రమ కేసులు సైతం నేటి వరకు కూడా కోర్టులో నడుస్తున్నాయి. అలాగే స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు నేతృత్వంలో ఢిల్లీలో జరిగిన మహిళా కాంగ్రెస్ మీటింగ్, వారం రోజుల శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ క్రమంలో 2023 లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొండా దంపతుల సూచనల మేరకు నారగోని



స్వప్నను మహిళా కాంగ్రెస్ పార్టీ వరంగల్ నగర అధ్యక్షులుగా నియమించింది. కాగా వరంగల్ నగరంలోని అన్ని డివిజన్ లలో మహిళా కాంగ్రెస్ కమిటీలను వేసి..కాంగ్రెస్ పార్టీకి మహిళలను మరింత చేరువగా చేసింది. ఈ క్రమంలో 2023 డిసెంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొండా సురేఖ గెలుపులో ముఖ్య భూమిక పోషించారు. అలాగే 2024 లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 18వ డివిజన్ ఇన్చార్జిగా కొండా దంపతులు నియమించడంతో కష్టపడి పనిచేసి కడియం కావ్య గెలుపుకు బాటలు వేశారు. అలాగే 2024 లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విపరీతంగా శ్రమించారు. కొండా దంపతులనే నమ్ముకుని..కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ..ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా..పార్టీకి నిస్వార్థంగా సేవ చేస్తున్న నారగోని స్వప్న-మురళి గౌడ్ లు పార్టీ కోసం చేస్తున్న కష్టాన్ని గుర్తించి వారికి ఏదైనా నామినేటెడ్ పోస్ట్ ఇప్పించినట్లయితే పార్టీ మరింత బలోపేతం అవుతుందని కొండా దంపతుల అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సారెస్పీ కాలువ ఎమ్మెల్యే సందర్శన



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 11: మండలంలోని నల్లగుట్ట తండా సమీపంలో ఎస్సారెస్పీ కాలువను ఎమ్మెల్యే మురళి నాయక్ మంగళవారం సందర్శించారు. ప్రవహిస్తున్న జలాలను చూశారు. రైతుల పంటలు ఎండ వద్దని తక్షణమే సాగునీరు విడుదల చేయాలని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసిన మూలంగా జలాలు విడుదలయ్యాయి. దీంతో కాలువలలో ఏ మేరకు నీరు వస్తుందో ఎమ్మెల్యే పరిశీలించారు. కాగా పలువురు రైతులు ఎమ్మెల్యే చొరవపట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, సతీష్ మంగు తదితరులు పాల్గొన్నారు.

## సొల్ల తండాలో దుర్గామాతకు బోనాలు.. పూజలు చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 11: మండలంలోని సొల్ల తండా పరిధిలోని శనగకుంట తండాలో దుర్గామాతకు మంగళవారం బోనాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులలో భక్తి ఆధ్యాత్మికత ఐకమత్యం పెంపొందడానికి బోనాల జాతర ప్రతీక అన్నారు. నియోజకవర్గాన్ని దుర్గామాత చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాలలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, సి ఎస్ మాజీ చైర్మన్ పొనుగోటి రామారావు,మాజీ వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్,మంగు నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### మెరుగైన సమాజ నిర్మాణంలో

## జర్నలిస్టుల, పోలీసుల పాత్ర కీలకం

### - గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 11, (తెలంగాణ పత్రిక):సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు రూపుమాపే జర్నలిస్టులు బాధ్యతగల జర్నలిస్టులని, మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టులు, పోలీసుల పాత్ర కీలకమని గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని స్థానిక ఏసిపి కార్యాలయంలో ఏసిపి పురుషోత్తంరెడ్డికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డైరీ క్యాలెండర్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అందించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని రూపుమాపేందుకు పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. చట్టం పరిధిలో ప్రజలు పనిచేయాలని మద్యం, మాదకద్రవ్యాలు, పేకాట, గొడవలు లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండి మెరుగైన సమాజ నిర్మాణంలో పౌరులందరూ బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసులు రక్షణ కవచంగా నిరంతరం పనిచేస్తున్నారని, దానికి జర్నలిస్టులు బాధ్యతగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా జర్నలిస్టులు తమ దృష్టికి తీసుకువచ్చి మెరుగైన సమాజంలో తమ వంతు కృషి చేస్తున్నారని అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు విద్యపై తమ దృష్టి సాధించి ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని, విద్యతోటే మెరుగైన సమాజానికి బాటలు పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మహేందర్ రెడ్డి జర్నలిస్ట్ లు గుడాల శేఖర్, ఎల్లం రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి నుంచి పంటలు కాపాడుకోవాలి.. తహసిల్దార్ దామోదర్,ఎఒ మహేందర్



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి మార్చి 11: మండల కేంద్రం ఇను గుర్తి పరిది లోని వివిధ పంటలను తహసిల్దార్ దామోదర్, వ్యవసాయాధికారి మహేందర్ క్షేత్రస్థాయిలో మంగళవారం సందర్శించి పరిశీలించారు. వేసవి ఎండలు అధికంగా ఉండడంతో భూగర్భ జలమట్టం తగ్గిపోయి ఎండుతున్న పంటలకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి రక్షించుకోవాలని తాసిల్దార్ సూచించారు. ఎం ఏ ఓ మహేందర్ పలు సూచనలు చేస్తూ.. నీటి ఇబ్బంది అధికంగా ఉన్న ఎడల ఒక శాతం అనగా లీటర్ నీటికి 10 గ్రా. యూరియాను ను కలిపి పంటలపై పిచికారీ చేయాలి. పొటాషియం నైట్రేట్ లీటర్ నీటికి 5 గ్రా.చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉన్న నీటితోనే ఆరుతడి పద్ధతి ద్వారా సర్దుబాటు చేసుకుంటూ పంటలను కాపాడుకోవాలన్నారు.ఆర్ ఐ నరసింహారావు పాల్గొన్నారు.

## న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ

ధర్మసాగర్ మార్చి 11 (తెలంగాణ పత్రిక): ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ 1,2 ,3 హెచ్ డబ్ల్యు ఓ,ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చేస్తామని టి జి పి ఎస్ సి ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోనీ మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణ కొరకు ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమిమ్ అక్తర్ కమిటీ నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను విడుదల చేస్తూ మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆగస్టు1 సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని అవసరమైతే ఇది వరకు ఇచ్చిన నియామకాల ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రత్యేకమైన ఆర్డినెన్సు తీసుకు వచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు వర్గీకరణ అమలు



చేయకుండా గ్రూప్ 1,2 , 3 మరియు హెచ్ డబ్ల్యు ఓ,ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చెయ్యటం మాదిగలను మోసం చెయ్యటమేనని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని తన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ఎల్కుర్తి మాజీ సర్పంచ్ మాదాసి యాదగిరి ఎక్స్ ఎంపీటీసీ ధర్మసాగర్ జాలిగాపు సారయ్య విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు కొలిపాక సుమన్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కొట్టే భాస్కర్ పులిపాక శ్రావణ్ నక్క ప్రవీణ్ గంగారపు బిక్షపతి పొలుమారి శౌరి మాచర్ల బాబు మారపాక విజయ్ కుమార్ నక్క శ్రీధర్ కె మనోజ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

పాలకుర్తి మార్చి 11(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని తిరుమలగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలందరూ స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలోని భాగంగా కలెక్టర్గా ఇర్ల ఉమేష్, డీఈఓ గా చెరిపెల్లి హర్షవర్ధన్, ఎంఈఓ గా పొన్నం పూర్ణచందర్, వ్యవహరించి పిల్లలందరినీ ఉత్తేజపరిచారు. మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు,, అని పాఠశాల ఉపాధ్యాయులు జె సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులు ఎంతో క్రమ శిక్షణ తొ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారని, విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం వలన పిల్లలకు ఆనందదాయకం అని, ముందు ముందు వారు పై చదువులు చదివి ఉన్నత పదవులు పొందాలని వారు పిల్లల్ని ఆశీర్వ దించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## అగ్రవర్ణాల లబ్ధి కోసమే మహిళా బిల్లు

**-బీసీ మహిళా సబ్ కోటా పెట్టాలి-ఉద్యమానికి బీసీ మహిళలంతా సన్నద్ధం కావాలి**

**-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,11, (తెలంగాణ పత్రిక): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33 శాతం బిల్లు అగ్రవర్ణాల మహిళలు లబ్ధి పొందేందుకే తీసుకొచ్చారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని..ఏ రంగంలోనైనా స్త్రీలు ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. మహిళా సాధికారత సాధించాలంటే..మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళా సబ్ కోటా పెట్టాలని, ఉద్యమానికి బీసీ మహిళలంతా సమ్మక్క-సారలమ్మ, రాణి రుద్రమదేవిలు, చాకలి ఐలమ్మగా తయారు కావాలని మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.



## వరి, పత్తి పంటల పరిశీలించిన వ్యవసాయ అధికారి శివరామకృష్ణ



కొండపాక, మార్చి11, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కొండపాక మండల కేంద్రంలో మంగళవారం కొండపాక, మర్పడగ గ్రామాలలో గజ్వేల్ ఏడిఏఎల్ బాబు, మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణలు కలిసి వివిధ రైతులకు సంబంధించిన పత్తి, వరి పంటలను పరిశీలించారు. ఆగస్టు నెలాఖరు, సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు చీడపీడల బెడద పెరుగుతున్నట్టు గమనించి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులుకు కాపర్ ఆక్సి క్లోరైడ్, 13:0:45 వేసుకోవాలని అలాగే పత్తిలో రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉండటంతో వాటికి ఇమిడాక్లోపెడ్ 80 ఎంఎల్ ఎకరానికి డిఫెంతిరోన్ 250 గ్రాములు ఎకరానికి వేసుకోవాలని సూచించారు. అలాగే వరిలో ఆశించే వరి కంకి నల్లికి ఓవరాన్ 100 ఎంఎల్ ఎకరానికి వాడాలని సూచించారు. వీరితో వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు

## సంజీవని పర్వత ఆంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చ్ 11):పట్టణ పరిధిలోని ఆరో వార్డ్ శ్రీకృష్ణ నగర్ కాలనీ లోనిహా సంజీవిని పర్వత ఆంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఆలయ కమిటీ భజన భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆలయంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి. కాలనీలోని మహిళ 108 కళాశాలతో ఊరేగింపుగా హనుమాన్ మందిరం చేరుకొని 108 కళాశాలతో అభిషేకం హనుమాన్ విగ్రహానికి చేయడం జరిగింది. హనుమాన్ చాలీసా పారాయణం, చందనం పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



వీపనగండ్ల మండలంలోని గోపాల్ దీన్నె గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ను విద్యార్థులు జరుపుకున్నారు. హెచ్ఎం గా ఎం జాషువా, ఉపాధ్యాయులుగా పవన్ అభితేజ,నందకిషోర్, జాన్విక, సహస్ర, గాయత్రి, మంచిగా బోధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం హెచ్ ఎం శ్రీనివాసులు, సుస్మిత, ఎండి మక్బూల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఏటూరునాగారం మార్చి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మంత్రి సీతక్క ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో రామన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు గార మహేష్ గత వారం రోజుల క్రితం వరి పొలం పనులు చేసుకుంటున్న క్రమంలో విష పురుగు కాటేయడంతో వరంగల్ అస్పటల్ నందు చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారని మండల ఉపాధ్యక్షుడు చెన్నూరి బాలరాజు ద్వారా తెలుసుకొని అతనిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,యూత్ నాయకులు పెద్ది రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా గౌడ సంఘం అధ్యక్షునిగా నర్సన్ గౌడ్ ఎన్నిక

తెలంగాణ పత్రిక మార్చి 11 శ్రీరంగాపూర్: మండల గౌడ సంఘం కమిటీ సభ్యులు అందరూ మంగళవారంరోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని, ఈ సమావేశంలో శ్రీరంగాపూర్ గౌడ సంఘం సభ్యులు నూతన అధ్యక్షుడు అల్వాల నర్సన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా నీరుగంటి వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా, మధుమోహన్ గౌడ్, నీరు గంటి బాల గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రామన్ గౌడ్ వెంకటాపూర్, కోశాధికారిగా సనేం మేఘనాథ్ గౌడ్, కార్యవర్గ సభ్యుడిగా రామన్ గౌడ్ నాగరాల, పి రాజా గౌడ్ తాటిపాముల, నరేందర్ గౌడ్ నాగరాల, బి.రామన్ గౌడ్ సేరిపల్లె, ఎస్ ఎలా గౌడ్ వెంకటాపూర్, ఎస్ ప్రభాకర్ గౌడ్ వెంకటాపూర్, నిరంజన్ గౌడ్ నాగరాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా



సహాయ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ ప్రచార కమిటీ కార్యదర్శి ఎస్ దామోదర్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ మహేష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# గిరిజనుల భూముల గిరిజనులకే దక్కాలి

### - ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్



ఊరుకొండ మార్చి 11 ( తెలంగాణ పత్రిక )నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని గుండ్లగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్యాతాండ సమీపంలో ఊరుకొండపేట రెవెన్యూ పరిధిలో ఉన్న 186 సర్వే నెంబర్ లో గల 109 ఎకరాల అసైన్డ్ భూమి గిరిజనులకు సంబంధించినటువంటి భూములు గిరిజనులకే దక్కాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ అన్నారు. తాత ముత్తాతల కాలం నుండి గిరిజనుల స్వాధీనంలో ఉందని, అట్టి భూమిపై ఇతరులు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తుండడంతో తండావాసులు జాతీయ ఎస్టీ కమిషన్ కు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం రెడ్యా తండాను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు సందర్శించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అసైన్ భూములు గిరిజనులకు దక్కే విధంగా చూస్తామని, అదేవిధంగా తండా ప్రజల హక్కులను కాలరాసే విధంగా ఏ అధికారి ప్రయత్నం చేసిన చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వాలు పట్టాలు ఇచ్చినప్పటికీ వారు ఏనాడు కూడా ఇక్కడ సేద్యం చేయలేదని, అటువంటివారు నేడు తండా వాసులకు మా భూములు మాకే చెందుతాయని భయభ్రాంతులకు గురి చేయడం వారి అవివేకమని, గిరిజనులకు సంబంధించిన భూములను గిరిజనులకు చెందే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అధికారులు ఎక్కడ తప్పిదాలు చేయకుండా అసైన్ భూములు నిరుపేద గిరిజనులకు దక్కే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించడానికి ఇక్కడికి రావడం జరిగిందని గిరిజన నాయకులు మాట్లాడిన విధానం చూస్తుంటే ఇక్కడ కొందరు కావాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. అధికారులను ఉద్దేశించి వాస్తవాలను నెల రోజుల్లో తెలియజేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, తహశీల్దార్ రామకోటి, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, ఓయూ జేఏసీ చైర్మెన్, బీఆర్ ఎస్ నాయకులు కరాటే రాజు నాయక్, తెలంగాణ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాయక్, నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, రమేష్ నాయక్, దుర్గాప్రసాద్, రాజేందర్ గౌడ్ , ఇతర ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

### ప్రత్తి పంటపై శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 11రాయికోడ్ రైతువేదిక రాయికోడ్ వద్ద ఏరువాక కేంద్రం సంగుపేట్ వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత ప్రత్తి పంటపై శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ అధిక సాంద్ర పద్ధతిలో వేసిన ప్రత్తి పంట సాధారణ ప్రత్తి సాగు కంటే ఈ అధిక సాంద్రత ప్రత్తి సాగు పద్ధతిలో సాగు చేస్తే మేలైన దిగుబడి, మొక్కల సంఖ్య పెరిగి, అనగా ఎకరాకు 22,222 లేదా 25,000 మొక్కలు వస్తాయి, తక్కువ పంటకాలము వల్ల ఒకేసారి పూత కాయలు రావడం వలన పంట తొందరగా చేతికి వస్తుంది, అలాగే రైతులకు ప్రత్తి పంటపై ఎక్కువ గాయపరిచే గులాబి రంగు కాయ తొల్చు పురుగు బారి నుండి తప్పించుకొని నికర ఆదాయంను పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ఈ పద్ధతిలో సాగు చేయడం ద్వారా పూత కాత ఎక్కువ వచ్చి రైతుకు మేలైన దిగుబడులు పొందవచ్చుఅని తెలిపారు, అలాగే పంట కాలం తగ్గి రైతుకు రెండు పంట సాగు చేసుకుంటాము ఆస్కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం బసంత్ పూర్ ప్రధాన శాస్త్రవేత్త ( చెఱకు) విజయ్ కుమార్ ప్రత్తి సాగు పద్ధతులు మరియు



మెలకువలు సూచించారు, అలాగే ప్రస్తుతం చెరకులో చేపట్టాల్సిన చర్యలు రైతులకు వివరించడం జరిగింది. రాయికోడ్ డివిజన్ ఏ డి ఏ సత్యనారాయణ, శాస్త్రవేత్తలు విజయ లక్ష్మి , తబస్సుం ఫాతిమా, వ్యవసాయ అధికారులు సారిక , శ్రీనివాసరావు, రాయికోడ్ డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు,ఆయా గ్రామ రైతులు , ఏరువాక కేంద్రం శ్రీకాంత్,ఆకాశ్,. ఏఈఓ లు సారిక శ్రీనివాస్ రెడ్డి అంజలి ఆత్మ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి మహబూబ్ నగర్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో వనపర్తిలో "ఛలో పిఠాపురం" ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

### జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ జిల్లా నాయకులు - వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు



వనపర్తి జిల్లా మర్చి 11 తెలంగాణ పత్రిక ప్రతినిధి: జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురంలో మార్చి 14 తేదీన జరగునున్న సభను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ చేపట్టినట్టు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాయకులు, వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాయకులు రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు ఎండి మహబూబ్, ఉమ్మడి జిల్లా యూత్ ప్రెసిడెంట్ సాంబశివుడు వివిధ నియోజకవర్గల నాయకుల సమక్షంలో ఆవిర్భావ సభకు అధిక సంఖ్యలో ఉమ్మడి జిల్లా నుంచి పాల్గొనేలా పోస్టర్స్ ఆవిష్కరణ చేపట్టినట్టు ముకుంద నాయుడు పేర్కొన్నారు. జనసేన అధినేత ప్రభుత్వంలో అధికారం చేపట్టి ఏపీ ఉపముఖ్యమంత్రిగా తొలిసారి జరుగుతున్న పార్టీ ఆవిర్భావ సభకు వెళ్ళడం జన సైనికులకు విజయోత్సవ ఆనంద వేడుకని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య నాయకులు ఎండి మహబూబ్ మరియు బైరపోగు సాంబశివుడు మాట్లాడుతూ జనసేన పార్టీ సామాన్యుడి ప్రశించే గొంతుకగా , ప్రజల తరుపున ప్రశ్నించే పార్టీగా అవతరించిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త రాజకీయ నడవడికతో 12వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా వుందని అలాగే గత ఏపీ ఎన్నికల్లో వంద శాతం విజయంతో అధికార పార్టీగా ఈ సారి ఆవిర్భావ సభ వేడుకలు చేసుకోవడం చాలా ప్రత్యేకమని ఉమ్మడి మహబూబ్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఛలో పిఠాపురం సభకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల నాయకులు మణికంఠ, హనుమంతు, ఉత్తేజ్, సురేష్ , ప్రకాష్, రాములు, రాజేందర్, సాయి, శ్యామ్, శరత్, రామకృష్ణ, రామన్ గౌడ్, నంద నాయుడు, బత్తిని బాలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసి ముస్లీంలను బీసీ-ఈ జాబితాలో చేర్చాలి

### శాసన సభలో ప్రజాప్రతినిధులు చర్చించాలిమైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 11 (తెలంగా ణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం: రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ఓసీ ముస్లీంలను బీసీ–ఈ జాబితాలో చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనా రిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్, డిసెంబర్ లలో రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆద్వర్యంలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు 8, 80, 424(2.48 శాతం) ఓసీ ముస్లీంలుగా గుర్తించటం జరిగిందని, ఈ ముస్లీంలలో సయ్యద్, పఠాన్ లతో పాటు మరో 14 ఉపకులాలకు చెందిన వారున్నారని, వీరిలో 80 శాతం మంది ఆర్దికంగా, విద్యాపరంగా వెనుకబడి

ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లకు దూరమవు తున్నారని, ఈ వర్గాలలో ఉన్న

అత్యంత పేద ముస్లీంలను గుర్తించి బీసీ–ఈ లో స్థానం కల్పించే విధంగా నేటి నుంచి ప్రారంభం కానున్న శాసన సభ సమావేశాలలో ప్రజాప్రతినిధులందరూ చర్చించాలని కోరారు.

## పప్పాపురం గ్రామంలో త్రాగునీరు ఇబ్బందిని గ్రహించి అధికారులతో సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




ఏటూరునాగారం మార్చి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని కోయగూడ ఎల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రెడ్డి లక్ష్మీనారాయణ కారోబార్ రాజు తో పాప్కాపురం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గ్రామస్తులతో మాట్లాడి నీటి సమస్య ఎక్కడ ఉందని తెలుసుకొని వెంటనే గ్రామ కార్యదర్శి , ఆర్ డబ్ల్యూ ఈ.డి ఈ తో ఫోన్ లో మాట్లాడి 2 రోజుల్లో వాటర్ సమస్యను పరిష్కరించగలరని కోరారు,ఈ విషయమై డి ఈ సానుకూలంగా స్పందించినారు దీనిని పూర్తి బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శికి అప్పగించి, మరో రెండు రోజులలో నీటి సమస్య పూర్తిగా పరిష్కారంచేలాగా చూస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలోని కరెంటసమస్య,గ్రామస్తులు,పార్టీ అధ్యక్షుడు దృష్టికి తీసుకొని వస్తే కరెంటు ఏ ఈతో మాట్లాడి వీధిలైట్ల లైను హెర్త్ ప్రాబ్లం వల్ల కట్ అవుతుందని అందుకు వీధిలైట్లు వెలగడం లేదని, వీధిలైట్స్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. అందుకు కరెంటు స్పందించి వెంటనే అట్టి సమస్యను పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చెన్నూరు బాలరాజు,మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, ఏటూరు నాగారం టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, పెద్ది రాజబాబు, మండల మహిళా నాయకురాలు బంటు ఉదయ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు.



ఏటూరునాగారం మార్చి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ లు ఈరోజు జెడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాల లో " ప్రపంచ మహిళా దినోత్సవం " ను పురస్కరించుకొని, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను, మధ్యాహ్న భోజన కార్మికులను, అంగన్వాడీ టీచర్స్, ఐ కె పి, వి వో, స్వయం సహాయక గ్రూపు సభ్యులను, ఘనంగా శాలువ మరియు మెమొంటో తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, సభ్యులు కోడి వెంకట్, సమతా విభాగం కన్వీనర్ యమున,కో - కన్వీనర్ వై. అనిత పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్డు డ్రైనేజీ ఆక్రమణ...



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 11 (తెలంగాణ పత్రిక) చంద్రు గొండ : మండల కేంద్రంలోని జూలూరుపాడు రోడ్డుకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ని డ్రైనేజీని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. రహదారి వెడల్పులో భాగంగా చంద్రుగొండ నుండి జూలూరుపాడు వెళ్లే రహదారి కి ఇరువైపులా డ్రైనేజీని నిర్మించారు. నిర్మాణం ఇంకా పూర్తిస్థాయిలో కాకముందే డ్రైనేజీ పై బడ్డీ కొట్టులు, తాత్కాలిక షాపులను కొందరు వ్యాపారులు అక్రమంగా ఆక్రమించుకొని నిర్మిస్తు న్నారు. ఆర్ అండ్ బి శాఖ లోని ఓ అధికారి, అధికార పార్టీ నేత అండదండలతో ఆక్రమంలో జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆక్రమించుకున్న తాత్కాలిక షాపులను అద్దెలకు ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ రహదారిని డ్రైనేజీని ఆక్రమించుకొని అద్దెకి ఇవ్వడం పట్ల గ్రామస్తులు ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి డ్రైనేజీని ఆర్ అండ్ బి రోడ్ను ఆక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుచున్నారు.


## కోటి నలభైతొమ్మిది లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి న ఎమ్మెల్యే జారె



దమ్మపేట తెలంగాణ పత్రిక మార్చి 11దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జమేదార్ బంజర్, పార్కలగండి, బాలరాజుగూడెం, జగ్గారం, అంకంపాలెం, ఆర్లపెంట పూసుకుంట గ్రామపంచాయతీలలో ఒక కోటి నలభైతొమ్మిది లక్షల ఇరవై వేల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్ల పనులను భూమిపూజలు చేసి గౌ ఎమ్మెల్యే గారి చేతులతో ప్రారంభించారు ఈ పర్యటనలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శించారు...ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# పేదల అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టాలి

## ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తా-ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం టౌన్ మార్చి 11( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్టును ప్రవేశపెడుతుందని ఆశిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ప్రవేశపెడుతున్న సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు వుమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు కొత్తగూడెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపులపై ఇప్పటికే పలుమార్లు లేఖలు అందించామని తెలిపారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు, సింగరేణి భూగర్భగనులు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టులకు ప్రోత్సహాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తన స్పష్టమైన అభిప్రాయాన్ని సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు.

# బేగంపేటలో సాంప్రదాయ బద్ధంగా గీతా యజ్ఞం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చి 11: రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో బ్రహ్మ ముహూర్తంలో మంగళవారం గీత యజ్ఞం నిర్వహించగా ఆలయ నిర్వాహకులు రాఘవదాసు, పొట్టి మరి హరే రామ హరే కృష్ణ బత్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.రెండు సంవత్సరాల నుండి ప్రతి శుక్ర శనివారం రోజు సాయంత్రం విష్ణు సహస్రనామాలు లలిత సహస్రమ్మ నామార్చనలు భజనలు ప్రతినెల పౌర్ణమి ముందు ద్వాదశి రోజు గీత యజ్ఞము కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు భోగ హరినాథ్ తెలిపారు. హరే కృష్ణ హరే రామ భక్త కమిటీ అధ్యక్షులు చెడదీపు సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా భోగ హరినాథ్ మాట్లాడుతూ ఇలాంటి యజ్ఞ ఆధ్యాత్మిక నామ భజనలు జరిగినప్పుడు కాలానికి అనుకూలంగా వర్షాలు పడతాయని వాడి పంటలు సమృద్ధిగా కలుగుతాయని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని తెలుపుచూ నిత్యం ఆధ్యాత్మిక సేవ కోసం




ప్రజలు కొంత సమయం కేటాయించాలని కోరారు. యజ్ఞకర్తలు భోగ లత దివాకర్, పెంటవాణి, దయాకర్ విప్ప వర్షిని నరేందర్, భోగ వసంత భోగనిర్మల బోగ సుగుణ, ఇంద్రారెడ్డి సిద్ధా వీరయ్య నాగరాజు పెంట లక్ష్మి చెర్దీపు కృష్ణ కావ్య శ్రావణి కవిత అంబాబాయి ఆంజనేయులు బాలమని ఉమ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 11౨ నియోజకవర్గాల్లో బీసీ భవనాలు ఏర్పాటు చేయాలి

## బిజెపి బిజెఎంసి ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు

కల్లూరు మార్చి 11( తెలంగాణ పత్రిక): బీసీ వర్గాల మనోభావాలను కాపాడుకుంటూ వారి అవసరతలను నెరవేర్చుకునేందుకు వేదికగా బీసీ భవనాలను రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో నిర్మించాలని అదేవిధంగా ప్రతి మండల కేంద్రాల్లో కూడా బీసీ భవనాలకు స్థలాలు కేటాయించి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని బిజెపి బిజేఎంసి ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో బీసీ భవన నిర్మాణాలకు సంబంధించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.గతంలో సత్తుపల్లి పట్టణంలో బీసీ కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు స్థలము కేటాయించవలసిందిగా సమర్పించిన దరఖాస్తు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి పేట రెవెన్యూ బ్రహ్మంగారి దేవాలయమునకు సమీపంలో సర్వే నెంబర్ 185/పి లో య.0-05 కుంటలు స్థలమును కేటాయించినారని 2020 నవంబర్ 13న స్థానిక రెవెన్యూ సిబ్బంది సర్వే



చేసి పంచనామా చేసినారని తెలిపారు.కానీ దరఖాస్తుదారుడైన నాకు ఇంతవరకు సదరు స్థలము స్వాధీనం చేయలేదని అందువల్ల బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో జాప్యం జరుగుతుందని అన్నారు. కావున బీసీ కమ్యూనిటీ హాల్ భవనము నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని స్వాధీనపరిస్తే భవన నిర్మాణ పనులను ప్రారంభించుకుంటామని తెలిపారు.

# శభాష్ సత్తుపల్లి పోలీస్...



సత్తుపల్లి మార్చి 11(తెలంగాణ పత్రిక):సత్తుపల్లి లో అంతర్ రాష్ట్ర దొంగ బీభత్సం సృష్టించాడు. గత కొంతకాలం నుండి సత్తుపల్లి లో వరుస దొంగతనాలతో ప్రాంత ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సత్తుపల్లి సీఐ కిరణ్ గట్టి నిఘా నుంచి ఏర్పాటు చేశారు. పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకునే ఆ క్రమంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా చాట్రాయి మండ లానికి చెందిన 25 సంవత్సరాల తిరువీదుల సురేందర్ అంతరాష్ట్ర దొంగ సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో ఓ అనుమానితుడు తచ్చట్లాడుతు న్నాడని తెలుసుకున్న ఐడి పార్టీ కానిస్టేబుల్ నరేష్ అతన్ని గమనించే క్రమంలో అంతర్రాష్ట్ర దొంగ వేంసూర్ రోడ్లోకి పరారయ్యాడు. వెంబడిస్తూనే నరేష్ తెలివిగా సత్తుపల్లి సిఐ కిరణ్ కి సహ ఐడి పార్టీ కానిస్టేబుల్స్ కి సమాచారం అందించి దొంగని వెంబడించాడు. రాత్రి సుమారు గం 9. 45 నిమిషాలకు సమయంలో వేంసూర్ రోడ్ లో గల మెట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా అంతర్రాష్ట్ర దొంగ బైక్ కి అత్యంత ధైర్యసహసాలతో నరేష్ మోటార్ సైకిల్ ని అడ్డం పెట్టి పట్టుకున్నాడు. వెంటనే దొంగ జేబులో నుంచి పదునైన తల్వార్ ని తీసి విచక్షణారహితంగా కానిస్టేబుల్ నరేష్ పై దాడి చేశాడు. వంటి చేత్తో ఎలాంటి ఆయుధం లేకుండా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కత్తితో దాడి చేస్తున్నా, ఒంటినిడా గాయాలైనా సరే, రక్తం కారుతున్నా సరే భయపడకుండా దొంగని గట్టిగా ఒడిసి పట్టుకొని పెద్దగా కేకలు వేస్తూ రోడ్డుపై వెళ్లే వారిని అలర్ట్ చేశాడు. దొంగ కత్తిపోట్లకు విపరీతంగా రక్తం కారుతుండగా స్పృహ తప్పే క్రమంలో స్థానికులు సహ ఐడి పార్టీ కానిస్టేబుల్ అచటకు చేరుకుని దొంగని పట్టుకొని దేహశుద్ధి చేశారు. హుటాహుటిన కత్తిపోట్ల గురైన నరేష్ ని వేంసూరు రోడ్ లో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.గాయపడిన కానిస్టేబుల్ నరేష్ కు తల భాగంలో రెండు లోతైన కత్తి గాయాలు, భూజం ,వీపు పై భాగంలో రెండు కత్తి గాయాలు అయ్యాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణహాని లేదని వైద్యులు తెలిపారు.

# వివోఏలకు వేతనాలు పెంచాలి



కల్లూరు మార్చి 11(తెలంగాణ పత్రిక): ఐకెపిలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వివో ఏ లకు గౌరవ వేతనాలు పెంచాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే రాగమయి కు వివో ఏలు వినతి పత్రం అందజేశారు. గత 20 సంవత్సరాలుగా సెర్ప్ లో గ్రామ సమాఖ్యలలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు ,బ్యాంకు రుణాలు ,జీవనోపాదుల కొరకు రుణాలు నేరుగా మహిళలకు అందించడంలో సేవలు అందిస్తున్నామని వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని వివోఏలు పేర్కొన్నారు, మంగళవారం మార్కెట్ కమిటీ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మహిళ ఎమ్మెల్యేతో మాట్లాడారు. మహిళల అభివృద్ధికి ప్రతిరోజు వారికి సంబంధించిన సంక్షేమ పట్ల అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. నేటికి కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్న పాఠశాల పాఠశాలకు పిల్లల ఫీజులు, నిత్యవసర ధరలు పెరగడంతో, అరకొర వేతనాలతో జీవనం కొనసాగించలేకపోతున్నామని ,మహిళల ఆదాయం పెంచేందుకు శ్రమిస్తున్నప్పటికీ వారి గౌరవ వేతనాలు పెంచడం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గౌరవ వేతనం నెలకు పదివేలు ఇస్తామని హామీ ఇచ్చిందని అట్టి హామీని అమలుపరచాలని ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ 12వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో ఏ లట ఏఐటీయూసీఊ జిల్లా కన్వీనర్ వేము నాగమణి, ఏఐటీయూసీ కల్లూరు మండలం వివో ఎల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు ,మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, మండల వివో ఏల సంఘం నాయకురాలు జొన్నలగడ్డ కుమారి , ఉబ్బన రమాదేవి ,జి కృష్ణవేణి , వెంకట్రావమ్మ ,అనూష, నాగలక్ష్మి, మెహబూబీ, కళావతి ,జ్యోతి, కళావతి, వివో ఏలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ హిందూ శక్తి సేన మండల అధ్యక్షులుగా చెవుల నరేష్

కల్లూరు మార్చి11( తెలంగాణ పత్రిక): అంతర్జాతీయ హిందూ శక్తి సేన జాతీయ ఉపాధ్యక్షులు, దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జి మద్దిశెట్టి సామేలు మంగళవారం మండల అధ్యక్షులుగా చెవుల నరేష్ ని నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మోరక్షతి, రక్షితం. భారతదేశాన్ని అఖండ హిందూ రాష్ట్రాలుగా తీర్చిదిద్దేందుకు, దేవాలయల అభివృద్ధికి,ఆశ్రమలను అభివృద్ధి చేసేందుకు, హిందూ సమాజం కొరకు పనిచేస్తూ సేవలు అందిస్తున్న వారికి అండగా ఉంటూ సరికొత్త భవిష్యత్ నెలకొలపాలని సూచించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన చెవుల నరేష్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో ఇంతటి భాధ్యతను అప్పగించినందుకు అంతర్జాతీయ హిందూ శక్తి సేన అధ్యక్షులు పండిత్ మనోజ్ కుమార్ శుక్ల కి, ఉపాధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అమోఘమైన బాధ్యతలను అప్పగించినందుకు, హిందూ దేవాలయాల పరిరక్షణ,



హిందూ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా హిందూ సమాజానికి సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు రుణపడి ఉంటానని శక్తి వంచన లేకుండా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

# అర్హత గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి

## - ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

కల్లూరు మార్చి 11(తెలంగాణ పత్రిక):అర్హత గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం కల్లూరు మండలం లో పైలేట్ ప్రాజెక్ట్ తూర్పు లోకారం గ్రామం లో 57 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి గ్రామం లో ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన చేశారు.. 10 సంవత్సరాలు నిరీక్షణ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ఇంటి కల నెరవేరుస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టి కి, ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటికి, తుమ్మల కి ప్రజలు అందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వున్నా సరే ఒక్కక్కటి గా ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు కు గ్యాస్ పథకం, రైతన్న పంటకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ఇలా చెప్పుకుంటూ పోతే



చాలు..అర్హత గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి అన్నారు. ఇంకా బిఆర్ఎస్ పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రం లో ఖాళీ అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో, ఎలక్ట్రికల్ ఎస్ ఈ , కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తహసీల్దార్, ఎంపీడీఓ, సీడీపీఓ, స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఏ ఈ , ప్రభుత్వ అధికారులు మరియు కల్లూరు మండలం మరియు తూర్పు లోకారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# - పేదల సాగులో ఉన్న అటవీ, రెవిన్యూ భూములపై హక్కు కోసం పోరాడదాం-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా




కొత్తగూడెం టౌన్ మార్చి 11( తెలంగాణ పత్రిక): కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వస్వసించిన ప్రజల నమ్మకానికి అనుగుణంగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతర కృషి చేస్తున్నారని, అయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల స్థాయి కౌన్సిల్ సమావేశం మైలారం గ్రామంలో మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మండల పరిధిలో పేదల సాగులో వున్నా పోడు భూములు, అంబసత్రం భూములు, రెవిన్యూ భూములపై హక్కులు కల్పించాలని అనాదిగా సిపిఐ పోరాడుతోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెదలను భూముల నుంచి దూరం కానివ్వబోమన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలు, సదుపాయాలకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుంది కమ్యూనిస్టు పార్టీనేనని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఉత్సావాలు ఘనంగా నిర్వహించాలని, గ్రామా గ్రామాన ఎర్రజెండా ఎగురవేసి త్యాగధనులు స్మరించుకోవాలన్నారు. రైతులు పండించిన మిర్చి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వి పూర్ణదందర్ రావు,నాయకులు కంటెం సత్యనారాయణ, గుత్తుల సత్యనారాయణ,దారా శ్రీనివాసరావు, కుంజా రాంబాబు, కారం జనార్దన్, శాపావత్ రవి, లగడపాటి రమేష్, ఈ రామారావు, మిర్యాల రాము, దేవరగట్ల రాంబాబు, వెంకట నర్సయ్య, గ్రాబ్రియేలు, రామ్ ప్రసాద్, జలీల్ పాషా, కోడి లింగయ్య, జర్పుల ఉపేందర్, బానోత్ నెహ్రూ, పరుపర్తి రాజు, జోగా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్సై రాజ్ కుమార్

## ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్



పినపాక, మర్చి 11(తెలంగాణ పత్రిక)పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు లో ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని షాప్ నిర్వాహకులకు ఎస్ఐ హెచ్చరికలు జారీ చేశారు. ఆర్ అండ్ బి నిబంధనల మేరకురోడ్డు కొలతలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, ఇతర దుకాణాలు వెంటనే తొలగించాలని ఈ.బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. రోడ్డుకిరువైపులా డ్రైనేజీ వరకు ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. దుకాణదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృశ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భోజనం ప్లేట్ల పంపిణీ





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్11 మార్చ్ ( తెలంగాణ పత్రిక) సఫాయి బస్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ మాతృశ్రీ స్వచ్ఛత సేవా సంస్థ నిర్వాహకురాలు సీనియర్ సిటిజన్ సభతిమంగాయమ్మ జ్ఞాపకార్థం సఫాయిబస్తీలో ప్రాథమిక పాఠశాలలో స్టీల్ ప్లేట్లు పంచిపెట్టడం జరిగింది మాతృశ్రీ సేవా సంస్థ అందించిన అనేక కార్యక్రమాల కు ప్రోత్సాహం ఇచ్చిన మంగమ్మ సేవలతో ఇంకా అనేక కార్యక్రమాలు బీదవారికి కూడా అన్ని విధాల మంగమ్మ స్ఫూర్తితో ముందుగా ఉండి కార్యక్రమాలు చేపడతామని ప్రధాన ఉపాధ్యాయురాలు కె మంగమ్మ ని పూలమాల శాలువాతో సత్కరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సమస్త అధ్యక్షురాలు బడిగల పుష్పలత కార్యదర్శి జోగు రమాదేవి జాయింట్ కార్యదర్శి లావణ్య సహాయ కార్యదర్శి రెంటపల్లి మాధవి లత

# వైరా నియోజకవర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 11): వైరా : రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే... స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ. 6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఈ వారం చివరిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు, నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సూతగాని జైపాల్, గుమ్మా రోశయ్య, సీతారాములు, నర్సిరెడ్డి, గోసు మధు, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం అంబేద్కర్ నగర్ వాసుల సమస్యలపై రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి

## - పొంగులేటి సుధాకర్ రెడ్డి



సత్తుపల్లి మార్చి 11(తెలంగాణ పత్రిక):కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ వాసులు సింగరేణి డామేజ్ సైలో బంకర్ కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామానికి అతి సమీపంలో నిర్మించిన ఈ సైలో బంకర్ నుండి వెలువడే దుమ్ము, ధూళి ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ సమస్యపై స్పందించకపోవడం దురదృష్టకరం. ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తక్షణమే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత 15 ఏళ్లుగా సింగరేణిలో నియామకాలు, కాంట్రాక్టులు, నిధుల వినియోగం వంటి అంశాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ని కోరారు. ఈ సమస్యను ఇప్పటికే కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, దృష్టికి తీసుకెళ్లామని, బాధితుల సమస్య పరిష్కారం అయ్యేంత వరకు బీజేపీ వారి వెంట ఉంటుందని త్వరలోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ని సైతం ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు. రేపు జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని ప్రస్తావించనున్నా రని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే బాధితుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కిష్టారం ప్రజలు తీవ్ర ఆవేదనతో రైలు పట్టాలపై కూర్చుని బొగ్గు రైళ్లను అడ్డుకునే స్థాయికి వెళ్లినా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం విడ్డూరమన్నారు. తక్షణమే యుద్ధప్రాతిపదికన పునరావాసం కల్పించి, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఐటీసీ బంగారు భవిష్యత్తు అతి నీరుపేద సహాయక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్



భద్రాచలం మార్చి 11(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ కళాభారతిలో నిర్వహించిన ఐటీసీ బంగారు భవిష్యత్తు అతి నిరుపేద సహాయ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటిడిఏ పీవో రాహుల్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్యాలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీసీ వారు నిర్వహిస్తున్న బంగారు భవిష్యత్తు అతి నిరుపేద సహాయక కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరమని, నిరుపేద మహిళలకు మెలకువలను గుర్తించి వారికి అనేక రంగాలలో ట్రైనింగ్ ఇప్పించి, వారు ఆర్థికంగా నిలదొక్కుకోడానికి పలు రకాల కార్యక్రమాలను నిర్వహించి, ఆర్థికంగా మెరుగుపరిచేందుకు తోడ్పడుతున్న ఐటీసీ వారికి కృతజ్ఞతలతో ధన్యవాదాలు తెలిపారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి

## జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 11 (తెలంగాణ పత్రిక): జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్ ఉండడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కేసులలోని ప్రతి విషయాన్ని ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని సమావేశంలో పాల్గొన్న కోర్టు డ్యూటీ అధికారులకు తెలియజేసారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని హెచ్చరించారు. నాన్ బెయిలబుల్ వారెంట్స్ జారీ విషయంలో అలసత్వం వహించచకుండా వ్యవహరించాలని సూచించారు. నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు. ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల సలహాలు సూచనలతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సైలు హారిక, హసీనా మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.9.10 కోట్లతో చిట్యాల మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి11(తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో రూ.9.10 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఉదయం మండలంలోని గోపాలపూర్ గ్రామంలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ, గోపాలపూర్ నుండి శ్యామ్ నగర్ వరకు బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ముచినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ముచినిపర్తి నుండి కొత్తపేట వరకు బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. చల్లగరిగ, జూకల్, తిరుమలాపూర్, నవాబుపేట, చింతకుంటరామయ్యపల్లి, బావుసింగ్ పల్లి, గాంధీనగర్, నైన్ పాక, చైన్ పాక గ్రామాల్లోని ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా, వెంకట్రావ్ పల్లి(సీ) లో మోడల్ స్కూల్ లో గ్రావెల్ ఫిల్లింగ్, గ్రౌండ్ లెవలింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. బావుసింగ్ పల్లి నుండి చెంచుకాలనీ, వెంచరామి నుండి కుర్మపల్లి వరకు బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 48 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ.48,05,568/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో శంకుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన కార్మికులు



సుజాతనగర్ మండలం మార్చి 11( తెలంగాణ పత్రిక):సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఇల్లందు బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులకు టిఫిన్ సౌకర్యం కల్పించాలని, డిస్ట్రిబ్యూషన్ వద్ద కనీస సౌకర్యాలను కల్పించాలని తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలిపారు. మంగళవారం నాడు బంగ్లోస్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం డైరెక్టర్స్ బంగ్లా వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస సౌకర్యాలులో భాగంగా ప్రతిరోజు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించాలని, బాత్రూంలు, వెహికల్ స్టాండు, డిస్ట్రిబ్యూషన్ పాయింట్ కి షెల్టరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సుదూర ప్రాంతాల నుండి పనులు చేయడానికి విచ్చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సివిల్ అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్, ఏ రాజు, చుక్కయ్య, కళ్యాణ్, కృష్ణమూర్తి, మణెమ్మ, ఆదిలక్ష్మి, సుజాత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి..

## - మీసేవ కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ పథకాల పట్ల దివ్యాంగులకు అవగాహన కల్పించాలి... మీసేవ కేంద్రాలలో అదనంగా రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.. దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డ్ జారీపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్11 మార్చ్ ( తెలంగాణ పత్రిక): దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు జారీపై ఎటువంటి అపోహలు వద్దు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధుల మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, మీసేవ కేంద్ర నిర్వాహకులకు యూనిక్ డిసబిలిటీ ఐడి కార్డ్ జారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై ఎన్నో రకమైన అపోహలు కలిగి ఉన్నారని, వాటిని నివృత్తి చేయడం కొరకే ఈరోజు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు ఇకపై సదరం సర్టిఫికెట్ల జారీ విధానం ఉండదని, వారికి యూడీఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వైద్యులు ధ్రువీకరించిన వైకల్య శాతం సర్టిఫికెట్ను, దివ్యాంగుల పూర్తి వివరాలను యూడీఐడీ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. యూడీఐడీ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు. ఈ కార్డు కోసం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. పూర్వం సదరం ద్వారా 8 రకాల వైకల్యాలకు మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు యూనిక్ డిజబులిటీ ఈ కార్డు ద్వారా 21 రకాల వైకల్యాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యూనిక్ డిజేబులిటీ ఐడి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి 5 సేవలు అందుబాటులో ఉన్నాయని, దానిలో 1)కొత్తగా యుఐడిఐ కార్డు దరఖాస్తు, 2) పాత సదరం కార్డు ఉండి యుఐడిఐ కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి, 3) కార్డు పోయిన వారు తిరిగి దరఖాస్తు చేసుకోవడం, 4) కార్డుల్లో తప్పులు సరి చేయడం మరియు 5) వివిధ కారణాల వల్ల సర్టిఫికెట్ రాని వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు అన్నారు. ఈ యు ఐ డి ఐ దరఖాస్తు చేసుకోవడానికి పేరు, ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి, లింగము, ఫోటో, సంతకం, ఆధార్ కార్డు నెంబరు మరియు అడ్రస్ ఉచితమైన సమాచారాన్ని నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఇంతకుముందు సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు డి ఆర్ డి ఏ కార్యాలయం నందు సంప్రదించడం ద్వారా వారికి యూ డి ఐ డి నెంబర్ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్డు కావలసినవారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో వివిధ అవసరాలపై వచ్చిన దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పథకాల అమలకు వారు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేయడం ద్వారా లబ్ది పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు స్వయం ఉపాధి పథకం, వివాహ ప్రోత్సాహక బహుమతులు, దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాలలు, విద్యార్థులకు స్కాలర్షిప్, బస్ మరియు ట్రైన్ ప్రయాణాలలో రాయితీ మరియు దివ్యాంగులకు అందించే ఉపకరణాలు పై దివ్యాంగులకు అవగాహన ఉండాలని ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. మీసేవ కేంద్రాలన్నిటిలోను ప్రభుత్వ పథకాలు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి బస్ పాస్ ఎలా దరఖాస్తు చేసుకోవాలి అన్నిటికీ సంబంధించిన బ్యానర్లు లేదా పోస్టర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగులకు ఉద్యోగంలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో సింగరేణి, నవభారత్, ఐ టి సి లాంటి సమస్యల్లో కూడా శిక్షణ కేంద్రాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం ద్వారా దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా చిన్న పరిశ్రమల ఏర్పాటు కు రాయితీ కల్పిస్తుందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. మీసేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులకు మంచి సర్వీస్ అందించాలని కలెక్టర్ సూచించారు. వివిధ అవసరాలతో మీ సేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులు వద్ద అధిక రుసుము వసూలు చేసిన, వారికి అందించే సేవల లో అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో మీసేవ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు ఇల్లందులో తమకు బిల్లింగ్ అనుమతి అడుగగా కలెక్టర్ అవసరమైనచోట ఉపయోగం లేకుండా బిల్డింగులు నిర్మించడం కంటే ఆ డబ్బును ఉపయోగించి ఒక పరిశ్రమను స్థాపించడం ద్వారా దివ్యాంగుల ఆర్థికంగా అభివృద్ధి కి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన చెప్పారు. ఆ విధంగా ప్రణాళికల రూపొందించి తమ వద్దకు రావాలని సూచించారు. వెంటనే దివ్యాంగులందరూ తమ చప్పట్లతో కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. అలానే దివ్యాంగులు మీటింగ్లు నిర్వహించుకోవడానికి తమ పరిధిలోని రైతు వేదికలను ఉపయోగించు కోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, మరియు వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రామ్మోహన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, దివ్యాంగులు, మీసేవ కేంద్రాలు నిర్వహకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా వైరా లో అంతర్రాష్ట్ర దోపిడీ దొంగలను అరెస్టు చేసిన పోలీసులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 11): వైరా మండలం దాచాపురం గ్రామం సమీపంలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో కారులో అనుమానాస్పదంగా ఉన్న దోపిడి దొంగలను అరెస్ట్ చేసిన ఏసిపి రహమాన్ సిఐ సాగర్ పోలీస్ సిబ్బంది దోపిడి దొంగల నుంచి 32 లక్షల రూపాయల విలువైన 24 లక్షల రూపాయలు విలువైన బంగారంరెండు కార్లు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు విలేకరుల సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఏసిపి రహమాన్ సిఐ సాగర్ సర్కిల్ ఎస్ఐలు గత నెలలో వైరా లీల సుందరయ్య నగర్ లో వృద్ధురాలపై దాడి చేసి 15 లక్షల రూపాయల విలువైన బంగారాన్ని చోరీ చేసిన దోపిడి దొంగలుగా గుర్తింపు

## అంత్య తండ లో ఘనంగా స్వపరి పాలనా దినోత్సవం

మఠంపల్లి, మార్చి 11(తెలంగాణ పత్రిక ):సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అంత్యా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు ప్రధానోపాధ్యాయులు గా బానోతు త్రివేణి,ఉపాధ్యాయులుగా బానోత్ శ్రీ వల్లీ, బి శశ్విత,బి వసంత,జి శ్రీ విద్య, బి సింధు, బి వాగ్న శ్రీ, బి తేజస్విని,బి అనూష, భూక్య నీల, పి ఇ టి గా బి సుశాంత్, అటెండర్‌గా బి శ్రీ రామ్ విధులు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శేషి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె మస్తాన్, అనిల్ కుమార్,బి బాలాజీ పాల్గొన్నారు.

# జిల్లాలో ఎంత మంది ఆనాథలు ఉన్నారని అడిగితే చెప్పలేని అధికారి

- ఎంతమందికి రక్షణ కల్పించి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తున్నారని అడిగితే చెప్పలేని దుస్థితి
-పేపర్లో ఫోటో కోసం మాత్రమే అనాథల గుర్తింపు మరియు వారి రక్షణ అంటూ కాలయాపన చేస్తున్న అధికారి
- పేరుకు మాత్రమే బాలల సంరక్షణ అధికారి.. అనాథలను గుర్తించడంలో పూర్తిగా విఫలమైన అధికారిగా పేరు..!!
- అనాథలకు అందే ప్రభుత్వ పరమైన డబ్బులను సైతం లెక్క చూపని అధికారి






నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 11:– నిర్మల్ జిల్లా మొత్తం మీద ఈ సంవత్సరం జనవరి 1 నుండి ఇప్పటివరకు బాల కార్మికులను మరియు అనాథలను గుర్తించాలని వారికి ప్రభుత్వమే ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయా పత్రికలలో వార్త వచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు తప్పితే ఇప్పటివరకు ఎంతమందిని గుర్తించారని "తెలంగాణ పత్రిక" ప్రతినిధి చరవాణిలో ఆ అధికారిని సంప్రదిస్తే పొంతనలేని సమాధానాలు చెప్పుకొచ్చాడు. పోనీ ఇప్పటివరకు అనాథలుగా ఉన్న వారికి ప్రభుత్వం ద్వారా ఇంతవరకు సహాయం అడిగితే ఆ విషయాన్ని సైతం దాటవేసే ప్రయత్నం చేశాడు. చివరికి ఒక అంఖ్య చెప్పేసి అంతా అయిపోయింది అన్నట్లు మిన్నకుండిపోయాడు. గతంలో ఈ అధికారిపై తప్పుడు ధృవపత్రాల ద్వారా ఆ ఉద్యోగం పొంది కొనసాగుతున్నట్లు పూర్తి ఆధారాలతో సహా ఒకరు వివరాలు అడగగా ఎలా గోల ఆ విషయాన్ని బయటకి పొక్కనివ్వకుండా చేసి ఇప్పటికి జిల్లా స్థాయి అధికారిగా చలామణి అవుతున్నట్లు ఆ అధికారిపై ఆరోపణలు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల క్రిందట ఓ అనాధ పిల్లల విషయంలో ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేర్చక పోగా వారికి రావాల్సిన సదుపాయాలను రానివ్వకుండా ఎంత మాత్రం వృత్తి ధర్మానికి న్యాయం చేసేలా వ్యవహరించకపోవడం వల్ల ఆ పిల్లలు ఇప్పటికీ ఆపన్న హస్తం కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ఇలా జిల్లా మొత్తం మీద చాలామంది తల్లిని కోల్పోయి కొందరు తండ్రిని కోల్పోయి మరి కొందరు తల్లిదండ్రులను ఇద్దరినీ కోల్పోయి మరి కొంతమంది అనాథలుగా ఉన్నప్పటికీ పై అధికారులు చెప్పారని తాను చేయాల్సిన పనికి అధికారులు అప్పజెప్పిన పనులను జోడిస్తూ కాలయాపన చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. అలా తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆయనకి బాలల సంరక్షణ కేంద్రానికి అధికారిగా ఉన్నటువంటి అధికారికి ఈ అనాథల గోడు ఎలా వినిపిస్తుంది. అనేలా తన వ్యవహార శైలి ఉందంటూ మరి కొంతమంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక అనాథ అలా నిరాకారంగా మిగలడం ఆ అనాథ తప్పు కాదు అది వ్యవస్థీకృత నేరమది. ఓటమి లోనో, విధి వంచితమో ఈ ప్రపంచంలో అతిపెద్ద వ్యదార్థ సమూహం వాళ్ళు. ఒక దేశం మరొక దేశం మీద దండెత్తిన కాలాన జరిగిన హింస మూలంగా అయితేమి, ప్రత్యామ్నాయ రాజకీయాల లో అమ్మా నాన్న కోల్పోయిన వాళ్ళు, పర్యావరణ, ప్రకృతి విలయం, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత బలహీనతలు, రాజ్య హింస, వ్యభిచార కూపాలలో అవాంచిత జననాలు ఒకటా రెండా ఈ దేశం లో అనాదలు లెక్కకు మించి రైల్వే ప్లాట్ ఫారం మీద బస్టాండ్, పార్కులు వీధి లైట్ల కింద బ్రతుకు లీడుస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ అనాథల చుట్టూ అల్లుకుని ఉన్న భావోద్వేగాలెన్నో మానవత్వం ఉన్నవారికి ఇటు ఒక జర్నలిస్ట్ గా నన్ను కూడా బాధకలిగించేలా చేసాయి. ఇక పోతే గణాంకాలు మరీ ఆందోళన కలిగిస్తున్నాయి. యునిసెఫ్ లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఇరవై కోట్లకు పైగా అనాథలు ఉన్నట్లు లెక్కలు కట్టారు. ఇంకా ఎక్కువ ఉండే అవకాశమే ఉంది. కానీ వారికోసం పనిచేసేంత ఇష్టంగా అధికారులు లేరని తెలుస్తోంది. మన దేశంలో పదేల్లకిందనే దాదాపు రెండున్నర కోట్ల మంది అనాథలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రోజుకి ఆరేడు వేల మంది అనాథలు వీధుల పాలు అవుతున్నారు. వీల్లంతా పదిహేడు ఏళ్ళ లోపు వాళ్ళే. వారి బ్రతుకు పట్ల, రక్షణ పట్ల ,భవిష్యత్ పట్ల ఒక మద్దతు మన్నన కల్పించే చట్టాలు దుర్భిణి వేసి వెతికినా దొరకవు. అనాథలు కూడా మన లాగే మనుషులు అనీ వారికి కూడా జీవించే హక్కు ఉంది, వారికి ప్రభుత్వ ఉపాధి పరికల్పన అవసరం అనే చట్టాలు ఇంకా మాటలుగా నే మిగిలాయి. వారి భవిష్యత్ కోసం సమగ్ర చట్టాల రూపకల్పన అవసరం అనే నినాదం ఒక ఉద్యమ స్థాయిలో బయలుదేరాల్సిన అవసరం ఉంది. బహుశా ఆ ఆ వైఫల్యమే బాల్యం లోనే ఆదరణ కోల్పోయి డ్రగ్ బానిసలుగా, నేరస్వభావలక్షణాలు పెరిగి అసాంఘిక శక్తులుగా మారే అవకాశం మనమే ఇస్తున్నాం. ఆ వ్యవస్థను సరిదిద్దాల్సిన పాలకులు, పౌర సమాజ నిర్లిప్తత కు మనం తగిన మూల్యమే చెల్లిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు తమ విధులను సజావుగా నిర్వర్తిస్తే తప్పకుండా కన్నీళ్లు లేని కల్మషం లేని ఆ పసి హృదయాలను గుర్తించి వారికి అండగా నిలబడిన వాళ్లమవుతామని పలువురు మేధావులు అంటున్నారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం ఈ చిత్రాలు

### "తెలంగాణ పత్రిక" సమాచారంతో మహనీయులకు తొలగిన ముసుగులు

### ఎన్నికల కోడ్ ముగిసిపోయి రోజులు గడుస్తున్న విగ్రహాలకు అలాగే ఉండిపోయిన ముసుగులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 11:– ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు రాజకీయ నాయకుల విగ్రహాలకు ఆ సమయంలో ముసుగులు వేశారు. అంతవరకు బాగానే ఉంది. ఎన్నికల ప్రచారం ముగిసింది, ఓట్లు ముగిసిపోయాయి, ఫలితాలు వచ్చి కూడా వారం గడిచిపోతుంది, అయినా "ఆ మహనీయులు ముసుగుల చాటున దాగి ఊపిరాడకుండా ఉన్నారేమో..!!" అని కనిపించేలా ఎన్నికల అధికారుల నిర్లక్ష్యమా.. లేక మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యమా..! అనేలా మంగళవారం "తెలంగాణ పత్రిక" కెమెరాకి చిక్కిన చిత్రాలు ఇవి. నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం అనేలా మహనీయుల విగ్రహాలకి ఎలక్షన్ కోడ్ ఉన్న నేపథ్యంలో ముసుగులు వేశారు. ఫలితాలు వచ్చి రోజులు గడిచిపోయినప్పటికీ వాటిని తొలగించకపోయేసరికి అటుగా వెళుతున్న "తెలంగాణ పత్రిక" నిర్మల్ జిల్లా ప్రతినిధి చరవాణిలో నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్ కి ఎలక్షన్ కోడ్ ముగిసినప్పటికీ ఇంకా ముసుగులు ఎందుకు తీయలేదు అనే కోణంలో అడిగిన ప్రశ్నకి వెంటనే స్పందించడం వల్ల రోజుల తరబడి ముసుగులో ఉన్న రాజకీయ మహనీయుల విగ్రహాలు కేవలం 15 నిమిషాల వ్యవధిలో పట్టణమంతా తెరుచుకొని మళ్లీ దర్శనమిచ్చాయి. "తెలంగాణ పత్రిక ప్రతినిధి" ఇచ్చిన సమాచారంతో వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్ కి "తెలంగాణ పత్రిక" ధన్యవాదాలు తెలియజేస్తోంది. కారణం ముసుగులు వేయాల్సినా, ఒకవేళ తీయాల్సినా, ఈ రెండు పనులు వారివే అయినప్పటికీ ఇలాంటి సున్నితమైనటువంటి అంశాలలో కాస్త శ్రద్ధ వహించాల్సి ఉంటుందనే విషయాన్ని గమనించారనే.. విషయాన్ని ప్రస్తావిస్తూ "తెలంగాణ పత్రిక" ధన్యవాదాలు చెబుతోంది.

# భీమ్ దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ.



ఏటూరునాగారం(ములుగు) మార్చి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో స్వేరోస్ పవిత్ర మాసం జ్ఞానం కోసం భీమ్ దీక్ష 2025 మార్చి 15న నేలకొండపల్లి బౌద్ధ ధామంలో ప్రారంభమయ్యే భీమ్ దీక్ష గోడపత్రికను ములుగు జిల్లా కేంద్రం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ములుగు జిల్లా కమిటీ అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి ముదిరాజ్ కి ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణకు ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల ములుగు జిల్లా ప్రజాసంఘాల నేత ముంజల బిక్షపతి గౌడ్ హాజరై పోస్టల్ ఆవిష్కరణ చేశారు. స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల మాట్లాడుతూ జ్ఞానం కోసం భీమ్ దీక్ష సేవ పవిత్ర మాసం మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్ష మహనీయుల ఘనంగా నివాళులర్పిస్తూ మన గతాన్ని పరివర్తన పరిశీలిస్తూ మన ఉజ్జల భవిష్యత్తు మన కళ్ళ ముందు గదలాడుతున్నయని ఈ కుళ్ళు కుళ్ళిపోయిన సమాజాన్ని వ్యవస్థను మార్చడానికి మన వంతు కర్తవ్యం గా జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యంగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలకున్న స్వేరోధర్మచారాలు పాటిస్తూ ప్రస్తుత సమాజంలో జీవిస్తున్న కడుపుడి వాడు మొదటివాడు కావడానికి మహనీయులు పరివర్తన కలిగి మన జాతుల ఆత్మగౌరవంతించాలని మనమందరం ఉన్నత విద్యావంతులై సంజు వచ్చిన అవకాశాలను అందుకుంటునే సరికొత్త అవకాశాలను సృష్టించుకుని మనం తెలుసుకున్న రంగాల్లో ఉన్నత శిఖర్లకు అందుకోవడానికి అద్భుతమైన బాటలు వేశారని మహనీయులను బాటలో గౌతమ బుద్ధుడు సంత్ కబీర్ సంత్ రవిదాస్ చత్రపతి శివాజీ మహారాజ్ లాహోజిపాల్కే తిబాబులే సావిత్రిబాయి పూలే సాహు మహారాజ్ సేవాలాల్ నారాయణ గురు పెరియార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత రమాబాయి కొమరం భీమ్ అన్నావురే గుర్రం జాషువా మాన్యవర్ కాన్సిరాం లాంటి మహనీయులు సామాజిక కవులు పోరాట యోధులు వేసిన అనేక సన్మార్గ ప్రవచనాలు యుద్ధాలను ఉద్యమాల ధర సామాజిక న్యాయ పరివర్తన కలిగించి మన జాతర ఆత్మగౌరవ నింపాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్నటువంటి జ్ఞాన ప్రవచనాలు ముందుకు తీసుకుపోవాలని స్వేరో నెట్వర్క్ జ్ఞాన సమాజాన్ని నిర్మాణం కోసం నవనిర్మాణ నంది పలుకుతుందని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల తెలియజేశారు ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ పరం పవిత్ర మాసం మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు పవిత్ర మాసం మహనీయుల చరిత్ర వారి త్యాగాలను ఆలోచన ప్రస్తా పరిస్థితుల్లో నిర్వహిస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తీసుకెళ్లడానికి స్వేరో భావజాలం పరమ పవిత్రమైన అక్షరము ఆరోగ్యం ఆర్థికం విధానాలపై ఆధారపడి రాబోయే రోజుల్లో నవ తరానికి నవ సామ్రాజ్యాన్ని నిర్మించాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని ఉన్నతమైన ఆలోచన విధానం అమలు చేస్తున్నారని అందుకు మన అందరం కూడా అన్ని వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలందరూ కూడా స్వేరోయిజం విశ్వ వ్యాప్తికి సహకరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్వేరో నెట్వర్క్ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షురాలు పోరిక రజిత జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ పాషా కోశాధికారి యూసుఫ్ అధికార ప్రతినిధి డాంగి నాయక్ సహాయ కార్యదర్శి నేరెళ్ల శ్రీకాంత్ కిషన్ జిల్లా రాజకుమార్ నాయక్ స్రవంతి వీర్ నాయక్ జోష్న విజయేందర్ రాము స్వేరో ప్రవళిక అపర్ణ గడ్డమీది అశోక్ మట్టేవాడ రాజు ములుగు జిల్లా సీనియర్ మెప్మా జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ ఆర్ ఎస్ పి ఆర్మీ ఇంచార్జ్ అమ్మఒడి శ్రీనివాస్ సీనియర్ స్వేరోస్ పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 11): ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకోబ్ ప్రతాప్ సూచన మేరకు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మంగళవారం నగరంలోని సరితా క్లినిక్ సెంటర్ లో సంతకాల సేకరణ జరిగింది ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకోబ్ ప్రతాప్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లి ఉపేందర్, నగర అధ్యక్షులు తలారి రాధాకృష్ణ ,నగర ప్రధాన కార్యదర్శి ధోతుల వెంకన్న, యువజన విభాగం అధ్యక్షులు కాశీ మల్ల వెంకటేశ్వర్లు, కొట్టే నాగేందర్, జెట్టి నవీన్ బాబు కొరివి భాస్కర్ ,అంబడిపూడి పేతురు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(తెలంగాణ పత్రిక ): 33 జిల్లాలలో ఏ కలెక్టర్ చేయని విధంగా ఎస్సీ ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ అని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు.

మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ల్యాండ్, సర్వీస్ మరియు అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై జిల్లా అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు చర్చించారు.రాష్ట్రంలో ఏ జిల్లా కూడా శాఖల వారిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమంపై కమిషన్ చైర్మన్ కు పిపిటి ద్వారా ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడం రాష్ట్రంలో మరెక్కడ జరగలేదని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.

జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పనితీరును చైర్మన్ కొనియాడారు. సమావేశ అనంతరం ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ,సభ్యులు రాంబాబు నాయక్ ,జిల్లా శంకర్, కే. నీలాదేవి, లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ తేజస్ ను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ పనితీరుపై సభ్యులు కలేక్టర్ కు అభినందనలు తెలిపారు.




## మాదిగ జాతి ద్రోహి రేవంత్ రెడ్డి సర్కార్

### - మూడవరోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(తెలంగాణ పత్రిక ): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ ఫలితాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వాయిదా వేయాలి.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ మాట్లాడుతూ..నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలకు, మాలల వత్తిళ్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మిగతా అన్ని ఉద్యోగ ఫలితాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ లేకుండా ఉద్యోగ భర్తీ చేయడం వల్ల డీఎస్సీ ఫలితాలలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది, నేడు గ్రూప్స్ మిగతా ఉద్యోగాలలో కూడా వర్గీకరణ లేని ఫలితాలతో అన్యాయం జరుగుతుంది.ఉద్యోగాలు భర్తీ పూర్తయ్యాక వర్గీకరణ జరిగిన మాదిగ జాతికి అందే ఫలితం శూన్యం అవుతుంది. తక్షణమే ఉద్యోగ భర్తీ ఫలితాలను నిలుపుదల చేసి వర్గీకరణ చట్టం చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజవర్గ ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ, మండల అధికార ప్రతినిధి, మిర్యాల చిన్ని మాదిగ, పల్లెల రాములు మాదిగ, శ్రావణ్ మాదిగ, మహేష్ మాదిగ, ఎలంధర్ మాదిగ, శేఖర్ మాదిగ చింటూ మాదిగ, రాకేష్ మాదిగ, శీను మాదిగ, మహేష్ మాదిగ, పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో నగరంలోని ఆక్రమణలను తొలగించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-11నగరంలోని అంతర్గత రహదారులు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ రోడ్డు, బైపాస్ రోడ్డు, వర్ని రోడ్డు, ఆర్మూర్ రోడ్డు, బోధన్ రోడ్లలో ఆక్రమణలను మూడు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని సూచించారు. లేదంటే తామే వాటిని తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## చైతన్య కార్యక్రమాలు అభినందనీయం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-11వినియోగదారులహక్కులపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిజామాబాద్ ఏఎంసీ సెక్రెటరీ అపర్ణ అన్నారు. నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ వినియోగదారుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినియోగదారులకు హక్కులపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంక్షేమ సమితిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్ కుమార్, ప్రవీణ్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్, రూరల్ డివిజన్ అధ్యక్షుడు దేవేష్, రత్నాకర్, వివిన్ వర్మ, రామనాథం, ప్రవలిక, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులోఅనుమానితుడితో పోలీస్ స్టేషన్ ఊడ్పించిన పోలీసులు..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-11బైక్ చోరీ కేసులో అనుమానితుడిగా తీసుకొచ్చిన ఓ వ్యక్తితో స్టేషన్లో పనులు చేయించిన ఘటన బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది. బోధన్ మండలం బెల్లాల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని బైక్ చోరీ చేశాడనే ఆరోపణలతో మంగళవారం రాత్రి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. అయితే అతిడి కాలికి సంకెళ్లు వేశారు. బుధవారం సంకెళ్లు వేసి ఉండగానే పోలీస్ స్టేషన్ ను చీపురుతో శుభ్రం చేశాడు. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గ మారింది. ఈ విషయమై పోలీస్ స్టేషన్లో డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ ను వివరణ కోరగా.. నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించడంతో ఇలా గొలుసులతో బంధించామని చెప్పుకొచ్చారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో దళితులకు ఎక్కువ శాతం ఇవ్వాలి

### - ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాగయ్య



ఎల్లారెడ్డి, మార్చ్11(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను దళితులకు ఎక్కువ శాతం ఇవ్వాలని కామారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య అన్నారు.మంగళవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని దళితులకు ఎక్కువ శాతం ఇండ్లను కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాకుండా తండాల్లో నీటి ఎద్దడి లేకుండా బోర్లను వేస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## 17వ. అడిషనల్ బెటాలియన్ కామాండెంట్ తోట గంగారాం మృతి



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 11. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సుద్దులం గ్రామానికి చెందిన తోట గంగారం 17వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు . రాజన్న సిరిసిల జిల్లాలోని ఓ భవనంలో ఆయన ఎక్కిన లిఫ్ట్ యాక్సిడెంట్ కు గురై మృతి చెందాడని బెటాలియన్ అధికారులు తెలిపారు. ఆయన మృత్తి పట్ల కమాండెంట్ అధికారులు సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.గ్రామ ప్రజలు కోటగిరి ఉమ్మడి మండలాల ప్రజలు ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన భౌతిక దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో 17వ బెటాలియన్ అధికారులు అంత్యక్రియలు జరిపారు.

## ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షా నిర్వహించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-11 నిజామాబాద్ లోని సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు టి యు ఎఫ్ ఐ డి సి కింద డివిజన్ కి కోటి రూపాయల చొప్పున మంజూరు అయినా నిధుల పెండింగ్ విషయం గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ఇంచార్జి మంత్రి స్పందించి 2023 మార్చ్ పెండింగ్ లో ఉన్న టి యు ఎఫ్ ఐ డి సి లో 38 కోట్ల రూపాయలు కార్పొరేషన్ లో డివిజన్ల అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందన్నారు.టి యు ఎఫ్ ఐ డి సి కింద విడుదల అయినా నిధులను డివిజన్లో రోడ్స్, డ్రైనేజీ పనులు పక్షికంగా, అసంపూర్తిగా జరిగిన పనులను పూర్తి చేయాలనీ అధికారులకు సూచించడం జరిగిందన్నారు కాంట్రాక్టర్లు పనులు నాణ్యతతో చేపట్టాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజా ఉపయోగం లోకి తీసుకురావాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ అన్నారు.నగరంలో రోడ్ మరమ్మతులు జరగడం లేదని గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, నగరంలో గుంతలు పుడ్చాలని అదేశించారుఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీమాన్ నారాయణ, డి ఈ ప్రవీణ్, మునిసిపల్ డి ఈ రషీద్, కాంట్రాక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన డ్వాక్రా మహిళా సమైక్య అధ్యక్షులను సన్మానించిన నాయకులు



కామారెడ్డి,మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో మంగళవారం రోజున నూతనముగా ఇందిరా మహిళ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మరియు మహిళా సంఘం భవనంలో నూతన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులను ఎన్నుకోవడం.వారిని దోమకొండ మాజీ జడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ శాలువలతో సన్మానం చేశారు.నూతన అధ్యక్షులుగా భూలక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా శారదలను అభినందించారు. మరియు పాత అధ్యక్షురాలు లక్ష్మి మరియు లత,విజయల ను ఘనముగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ వద్ద గల యూనివర్సిటీ వసతి గృహాల్లో గల సమస్యలను తెలుసుకున్న ప్రొఫెసర్

### - తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు



కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు సందర్శించారు. గతంలో దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ యూనివర్సిటీ వసతి గృహాలలో ఉన్న సమస్యలను వీసీ దృష్టికి తీసుకువెళ్లగా నేడు వసతి గృహాలనును సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. చిన్న చిన్న సమస్యలైన డ్రైనేజీ లాంటి సమస్యలను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలం వచ్చినందున విద్యార్థులకు నీటి సౌకర్యాన్ని సక్రమంగా అందించాలని ఆదేశించారు. కామారెడ్డి జిల్లా బేసిక్ వద్ద గల తెలంగాణ యూనివర్సిటీప్రాంగణంలోని బాలికల, బాలుర హాస్టళ్ల వంట శాలలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజన సౌకర్యాన్ని అలాగే పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని విద్యార్థులు సౌకర్యాలు ఉపయోగించుకుని మంచి చదువు చదవాలని గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు. వీసీ గారి వెంట యూనివర్సిటీ ఏఈ వినోద్, దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, బాలుర బాలికల హాస్టల్ ల వార్డెన్లు డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ నారాయణ, డాక్టర్ రమాదేవి మరియు విద్యార్థులు ఉన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీడీవో



కామారెడ్డి, మార్చ్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాబిబిపేట్ మండలంలో శివరాం రెడ్డి పల్లి లో మోడల్ ఇందిరమ్మ హౌస్ నిర్మాణం సంబంధించి మంగళవారం బిబిపేట ఎంపీడీవో భూమి పూజ చేశారు .గ్రామాన్ని సందర్శించడం జరిగింది దాని తర్వాత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాల పాఠశాల బిబిపేట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం శ్రీనివాస్ మరియు ఎంపీడీవో ఎంపీవో హాజరైనారు.

## ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి



కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే వరకు ఎలాంటి నియమాకాలను చేపట్టకూడదని గ్రూప్1, గ్రూప్2, గ్రూప్ 3పరీక్ష ఫలితాలను ప్రకటించడానికి ఖండిస్తూ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కొనసాగించడం జరిగింది,ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగయ్య, గన్నారం అల్లూరి తొంట సాయిలు మాట్లాడారు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కామారెడ్డిలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని అప్పటివరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోని వెంటనే వర్గీకరణ చేయాలని తెలిపారు. ఈదీక్షలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి పద్మారావు, నాగిరెడ్డి పేట మండలం అధ్యక్షులు తొంట సాయిలు,గన్నారం అల్లూరి,గణేష్, సంగమేశ్వర్ , బీఎస్పీ పార్టీ సీనియర్ ఎర్ర శివరాజ్ , లింగం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

### - కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లాలో పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా సిబ్బంది చూడాలని నూతన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు మంగళవారం ఆయన భిక్కనూరు మండలం పోలీస్ స్టేషన్ను సందర్శించారు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు స్టేషన్ పరిధిలో ఉండే గ్రామాల వివరాలను ఎస్సై ఆంజనేయులు ద్వారా తెలుసుకున్నారు అనంతరం స్టేషన్ పరిసరాలను ప్రాంతాలను రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు ఎస్పీ వెంట బిక్కనూరు సిఐ సంపత్ కుమార్ ఎస్సై ఆంజనేయులు కానిస్టేబుల్ లో సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ...

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు చదువులో రాణించాలి
- విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన కలెక్టర్

సిరిసిల్ల, మార్చి 11,(తెలంగాణ పత్రిక)ఉత్తమ భోధన అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆర్.బి.ఎస్.కె. మొబైల్ హెల్త్ బృందాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, జిల్లాలో మొత్తం 2,010 మంది విద్యార్థులు దృష్టి లోపంతో బాధపడుతున్నారని నిర్ధారించారు. ఇందులో ఈరోజు జిల్లా వ్యాప్తంగా 338 కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ లోని సరోజిని కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కలెక్టర్ కంటి అద్దాలను అందజేశారు.తదనంతరం విద్యాలయంలోని తరగతి గదులను, కిచెన్, స్టోర్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.సంపత్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.నయీం జహా, మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.





## ప్రతి పేద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది: ప్రభుత్వ విప్



వేములవాడ మార్చి 11 తెలంగాణ దినపత్రిక ప్రతి పేద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో (ఆర్ బి ఎస్ కే )ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు కంటిఅద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తామన్నారు.

## వేములవాడ: రాజన్న ఆలయంలో రేపు కామ దహనం



వేములవాడ మార్చి 11 తెలంగాణ దినపత్రిక దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానములో రేపు (బుధవారం) కామ దహనం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. సాయంత్రం ప్రదోషపూజ అనంతరం కామదహన ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు మూడు రోజులు శ్రీ స్వామివారి కళ్యాణమండపములో సాయంత్రం డోలా ఉత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

గంగాధర (తెలంగాణ ప్రతిక మార్చి 11) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మంగళ వాయిద్యాలతో, భక్తులు గోవిందా! జై శ్రీమన్నారాయణ! అంటూ నామస్మరణ చేస్తుండగా ఆలయ అర్చకులు,వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా నిర్వహించగా కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారికి ఓడిబియ్యం కుడుకలు కనుములు అందజేశారు. తర్వాత స్వామివారిని తులాభారం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ గంగాధర మండలంలోని గర్శకుర్తి వెంకటేశ్వర స్వామి చాలా పురాతమైన దేవాలయం ఇక్కడికి చుట్టుపక్క గ్రామాల భక్తులు చాలామంది వస్తారు ఈ బ్రహ్మోత్సవాలు ఏడు రోజులు జరుగుతాయి భక్తుల కోరికలు తీర్చే మహిమగల వెంకటేశ్వర స్వామి అని చెప్పారు ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు ఉండేలా మా కమిటీ మెంబర్స్ మా గ్రామ భక్తులు నా తోడు ఉంటూ మేము భక్తులకు అన్నీ వసతులు కల్పిస్తున్నాము కావున చుట్టుపక్క గ్రామాల భక్తులు మా గ్రామ భక్తులు అధిక సంఖ్యలో రావాలి అన్న రు స్వామి కళ్యాణం లో యువకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## శివ కళ్యాణానికి ముస్తాబవుతున్న రాజన్న ఆలయం



వేములవాడ మార్చి 11 తెలంగాణ దినపత్రిక ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి సన్నిధానంలో జరిగే శివ కళ్యాణానికి ఆదివారం రాజన్న ఆలయం ముస్తాబవుతోంది. ప్రతి సంవత్సరం రాజన్న సన్నిధానంలో మహాశివరాత్రి జాతర తర్వాత కామ దహనం, హోలీ పర్వదినాల తర్వాత శివ కళ్యాణం జరుగుతుందని స్థానిక ప్రజలు, భక్తులు తెలిపారు.

# గ్రూప్-1 లో 456 మార్కులు, గ్రూప్-2లో 363 ర్యాంకు సాధించిన బుర్ర భువన

- గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలలో మెరిసిన విద్యా కుసుమం బుర్ర భువన

సిరిసిల్ల, మార్చి 11,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ కుమార్తె బుర్ర భువన నిన్న ప్రకటించిన గ్రూప్ -1 ఫలితాలలో 456 మార్కులు సాధించిన బుర్ర భువన ప్రకటించిన గ్రూపు-2 ఫలితాలలో 374.272 మార్కులతో రాష్ట్రవ్యాప్తంగా 363 ర్యాంకు సాధించడం విశేషం. చిన్ననాటి నుండే చదువుపై ఆసక్తి కలిగిన చొప్పదండి జవహర్ నవోదయ పాఠశాలలో చదివి 10జిపిఎ సాధించింది. అనంతరం ఎస్ ఆర్ కళాశాల హనుమకొండలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎన్ఐటి వరంగల్ లో సీటు సంపాదించి బీటెక్ పూర్తి చేసిన భువన గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో మూడు సంవత్సరాలు అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేసి అది నచ్చక రాజీనామా చేసిన భువన ప్రిపరేషన్ ప్రారంభించి గ్రూప్-4 సెలెక్ట్ అయి ప్రస్తుతం కలెక్టరేట్ లోని ల్యాండ్ అండ్ రెవెన్యూ విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న భువన గ్రూప్ వన్ గ్రూప్ టు ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి మెరుగైన ఫలితాలను సాధించడం విశేషం. ఈ సందర్భంగా బుర్ర భువన మాట్లాడుతూ... తన కృషికి, తన విజయాలకు తన తల్లిదండ్రులు చూపిన మార్గ నిర్దేశం, తన తల్లిదండ్రులు తన పట్ల చూపిన ఆదరణ చేసిన కృషి ప్రధాన కారణమన్నారు.తనకు దక్కిన ప్రతి విజయంలో తన తల్లిదండ్రుల పాత్ర మరియు ఇద్దరు అన్నయ్యల పాత్ర ఉందన్నారు. వారు తనకు ఇచ్చిన ప్రోత్సాహము చేసిన కృషిని నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేని వని కొనియాడారు.గ్రూప్-1 గ్రూప్-2లో అద్భుతం విజయాన్ని సాధించిన భువనను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగుపొరుగు వారు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.



## దీపక్ నగర్ 15వ వార్డుకు చెందిన



మందమర్రి టౌన్ మార్చి 11 (తెలంగాణ పత్రిక)మజిక సరోజ స్వర్గస్తులైనారని తెలిసి జాతీయ మాల మహానాడు మందమర్రి పట్టణ అధ్యక్షులు దాసరి రామన్న ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం ఈయడం జరిగిందిఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గజ్జలి లక్ష్మణ్. రాష్ట్ర ప్రచార కార్యదర్శి పరిగి కనకరాజు జిల్లా ఉపాధ్యక్షులు మార్త కుమారస్వామి జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య మందమర్రి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు నాగుల నారాయణ అధికార ప్రతినిధి బండ రవి యూత్ అధ్యక్షులు దాసరి అనిల్ సత్లపోషం కోట మొగిలి మద్దెల విజయ్ బన్న శ్రీనివాస్ కోట శ్రీనివాస్ రంజిత్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 11:- మగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిష్కారంపై పంచాయతీ, మున్సిపల్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31వ తేదీలోపు పూర్తి ఫీజు చెల్లిస్తేనే 25 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 46వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే అధికారులకు దరఖాస్తుల పరిష్కారం పై అవగాహన, శిక్షణలు అందించడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎల్ ఆర్ ఎస్ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, లోకల్ టీవీ ఛానల్ లలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో టాం టాం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారం పై రోజువారి రిపోర్టులను అందజేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన జరిగి, ప్రజలకు లబ్ధి చేకూరేలా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎల్సీగా అద్దంకి దయాకర్ పేరు ప్రకటనపై మందమర్రిలో సంబరాలు



మందమర్రి టౌన్ మార్చి11 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాతీయ మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక ఉద్యమనేత అద్దంకి దయాకర్ పేరును కాంగ్రెస్ పార్టీ అదీష్టానం ఎం ఎల్ సి గా పేరు ఖరారు చేసిన సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ జాతీయ మాలమహానాడు నాయకులతో కలిసి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న మందమర్రి పట్టణ అద్యక్షులు దాసరి రాములు , జిల్లా అధ్యక్షులు గాజెల్లి లక్ష్మణ్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు , జిల్లా ఉపాధ్యక్షులు మార్త కుమారస్వామి , జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడం శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు నాగుల నారాయణ , పౌల్ ,అధికార ప్రతినిధి బండ రవి , యూత్ నాయకులు దాసరి అనిల్ , రంజిత్ , వార్డు నాయకులు పోషం ,నరసయ్య,మద్దెల విజయ్, బన్న శ్రీనివాస్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి- తెలంగాణ పత్రిక-మార్చి 11:- మంగళవారం కడెం మండలం కొత్తమద్దిపడగ గ్రామ శివారు పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు కడెం ప్రాజెక్టు సదర్మాట్ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు అవసరమైన మేరకు నీటిని అందిస్తామని తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రతి పంట పొలానికి ఏప్రిల్ చివరినాటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, నీటిపారుదల శాఖ ఈఈ విట్టల్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు : ధనపురి సాగర్



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 11: హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 1వ డివిజన్ తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 31 విద్యార్థులకు మా సంస్థ పక్షాన పరీక్ష సామాగ్రి, అట్టలు మరియు పెన్నులు అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను పండుగలాగా భావించాలని, భయపడకుండా, ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్న పత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు. రాబోవు వార్షిక పరీక్షల్లో ఏ విద్యార్థి అయితే 9.8 జిపిఏ పై సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ,సంస్థ సభ్యులు %+%. శ్రీధర్ రెడ్డి,%ఖ%.మన్ సాయి, హిమ సాయి, సాయి వర్ధన్ ఉ పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి భార్యకు గాయత్రి బ్యాంక్ చెక్కు అందజేత



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 11:రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్ గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడు కెన్నరసారం తిరుపతి సతీమణి వెంకటలక్ష్మికి లక్ష రూపాయల భీమా మొత్తాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. కేశవపట్నం గ్రామానికి చెందిన తిరుపతి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, నామిని అయిన అతని భార్య వెంకటలక్ష్మికి ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గొట్టె అశోక్, సీనియర్ ఆఫీసర్ వేముల విష్ణువర్ధన్, జూనియర్ ఆఫీసర్ ఉల్లంగుల అనిల్, బ్యాంకు అడ్వకేట్ కొరిమి ప్రవీణ్ కుమార్, కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొడిసెల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా రమేష్ నియామకం



రామడుగు మండలం (తెలంగాణ పత్రిక మార్చి 11)కరీంనగర్ బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ న్యాయవాది చామనపెల్లి రమేష్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిలు కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ తిరుపతి, సెక్రటరీ టూ గవర్నమెంట్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రామడుగు మండలం లోని వెలిచాల గ్రామానికి చెందిన రమేష్ 2004 లో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించి పలు సివిల్, క్రిమినల్ కేసులు వాదించారు. ఈయన మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం తరపున సమోదైన పలు సివిల్ కేసులను వాదించనున్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా నియామక మైన రమేష్ ని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రాజ్ కుమార్, కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు కల్లేపల్లి లక్ష్మయ్య, కొత్త ప్రకాశ్, సీనియర్ న్యాయవాదులు గడ్డం లక్ష్మణ్, కొరివి వేణు గోపాల్, ఎర్రం రాజి రెడ్డి, వివి రమణ రావు, పెంచాల మురహరి రావు లు అభినందించారు.

# ఇందిరా భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



మార్చి 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూగతంలో రామాలయం వద్ద ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి, నిర్వహణ లోపం తో మూసివేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది.ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ధర్మ శాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, ఇసుక డంపులను అరికట్టడంలో జిల్లా కలెక్టర్ చొరవ అభినందనీయం.నిర్మాణ రంగంలో ఇసుక ప్రాధాన్యతను వివరిస్తూ సిరిసిల్ల క్వారీ నుండి ఇసుక తీసుకువచ్చి, ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలనీ ఈ మేరకు కలెక్టర్, మినరల్ డెవలప్మెంట్ అధికారులకు లేఖ రాశాను.రైతులు వరికి ప్రత్యామ్నాయంగా సాగు చేసిన మొక్కజొన్న కు గతేడాది క్వింటాల్ కు 2500 లకు పైగా ఉన్న ధర, మొక్కజొన్న మార్కెట్ కు చేరుకొనే సమయానికి ధర రూ.2000 లకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.కందులకు సైతం మద్దతు ధర కల్పించేందుకు కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం కు లేఖ రాశానని గుర్తు చేశారు.పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని మద్దతు ధర కల్పించాల్సిన అవసరం ఉంది.పసుపు రైతులకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.పసుపు బోర్డు ఏర్పాటు పసుపు నాణ్యత పెంచడంతో పాటు, మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత గా భావించాలి.ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించకపోవడం పై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, ఎమ్మెల్సీ అభ్యర్థులను పార్టీ సామాజిక కోణంలో ఎంపిక చేసినట్లు భావిస్తున్నాను అని అన్నారు.పదవితో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల్లో ఒకడిగా సేవలు అందిస్తాను అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ కమిషనర్ కి కార్మిక సమస్యలపై విజ్ఞాపన పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ యూనియన్

వేములవాడ,మార్చి,11, తెలంగాణ పత్రిక. వేములవాడ,తెలంగాణ మున్సిపల్ స్టాఫ్%ఠ%ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్,ఏఐటీయూసీ అనుబంధం,రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ కి ఈ రోజు కార్మిక సమస్యలపై విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులకు,కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు ట్రెజరీ ద్వారా ఇవ్వాలని,వేతనాలు పెంచే వరకు తాత్కాలిక భృతి కింద 4 వేల రూపాయలు అదనంగా ఇవ్వాలని అన్నారు.%+.ూ%. నెంబర్ 60 ప్రకారం పెంచిన వేతనంలోని బకాయిలు 3 నెలలవి చెల్లించాలని,వేతన సవరణ కాలం 2022 జులై తో ముగిసింది.కావున వెంటనే వేతన సవరణ చేయగలరు. మరియు కనీస వేతనం. 26 వేలు ఇవ్వాలని కొరడమైనది.మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే 25 లక్షలు ఇవ్వాలని,60 సంవత్సరాల వయసు దాటిన ఔట్ సోర్సింగ్ కార్మికులకు పదవీ విరమణ జరిగితే 10 లక్షల రూపాయలు ఇవ్వాలి.వేములవాడ పర్యాటక కేంద్రం కాబట్టి భవన నిర్మాణాలు,అపార్ట్మెంట్స్,నత్రములు,రెస్టారెంట్లు, హెటల్స్,విపరీతంగా పెరుగుతున్న తరుణంలో రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్న సందర్భంగా వారు వాడినటువంటి వ్యర్థ పదార్థాల వలన చెత్త విపరీతంగా పెరుగుతున్నది,అందువలన ఇప్పుడున్న సిబ్బంది కంటే అధికంగా పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని కోరుతున్నాం.ప్రతి కార్మికుని %ఞీ% లెక్కలు 6 నెలలకొకసారి నోటీస్ బోర్డులో పెట్టాలని, మున్సిపల్ కార్మికులు,ఉద్యోగులకు బట్టలు,కుట్టుకూలీలు,చెప్పులు,నూనెలు,సబ్బులు,దీపురు కట్టలు,ఎలక్ట్రీషియన్ పనిముట్లు వెంటనే ఇవ్వాలి.ప్రతి కార్మికునికి మున్సిపల్ వారే భీమా పథకం అమలు చేయాలి.ప్రతి 3 సంవత్సరాల కు ఒక సారి .మున్సిపల్ వారే ఆరోగ్య పరీక్షలు చేయించాలి.పర్మినెంట్ కార్మికులకు ఇవ్వవలసిన %ఛూ% లు ఇవ్వాలి. అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు,%ఠ%. మల్లేశం,%వీ%. రాజయ్య,దుర్గయ్య,%ూ%. మల్లయ్య,%డీ%. లక్ష్మీరాజం,చంద్రయ్య,%ూ%. రాజు,%+%. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- పల్లె దవాఖాన, అధునపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్**

**- విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన విప్**

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 11ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..మంగళవారం కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో పల్లెదవఖాన, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి గంభీర్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో %=దీూఖ% వారి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కంటి అద్దాలను ప్రభుత్వ విప్ పంపిణీ చేసిన చేశారు.. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు..రాష్ట్రంలో ఇప్పటికే 55 ఇంటిగ్రేటెడ్ నిర్మాణం కోసం 200 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు..రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు..గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు.. విద్య వైద్యం ఆరోగ్యపరంగా పేద ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్న అని అందులో భాగంగా నూతనంగా పల్లె దవఖాన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు.. రాళ్లవాగు ప్రాజెక్టు ద్వారా కథలాపూర్ మండల రైతాంగానికి సాగునీరు అందించడానికి చెడిపోయిన కాలువల నిర్మాణం కొనసాగుతుందని పేర్కొన్నారు..పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాలు చూసుకొనే బాధ్యత ప్రభుత్వాన్నిదని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు..





# గురుకుల విద్యార్థులకు కంటి పరీక్షలు, కళ్లద్దాలు పంపిణీ

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల (ప్రతినిధి, మార్చి 11, ( తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం, జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా భవాని నగర్ ఉమెన్స్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించగా, కంటి చూపు సమస్య తో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు మంజూరైన 31 కళ్లద్దాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంపిణీ చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ గురుకులాలు వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టిక ఆహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రత కోసం డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలను 40% మేర పెంచడం జరిగిందని అన్నారు. విద్యార్థుల పౌష్టిక ఆహారం ఆరోగ్యానికి సంబంధించి ప్రతినెల బిల్లులు చెల్లించే విధంగా గ్రీన్ చానెల్ ను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగిందని 200 కోట్ల నిధులు సైతం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 11 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని జగిత్యాల కు సైతం నిధులు మంజూరు చేసింది అని అన్నారు. ప్రభుత్వ గురుకులాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేయడం ద్వారా ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల ఉన్న ప్రత్యేక శ్రద్ధను అర్థం చేసుకోవచ్చని విద్యార్థులు తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ ప్రమోద్, ప్రిన్సిపాల్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, ఆదువల లక్ష్మణ్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, దుమల రాజ్ కుమార్, తిరుమలయ్య, గోపి, కృష్ణ రావు, కుసరి అనిల్, ఎల్ జి రమేష్, ఓద్నాల శ్రీనివాస్, కొలగని సత్యం, రామ్మోహన్ రావు,బొడ్ల జగదీష్, బిపెల్లి శ్రీనివాస్, పోతూనుక మహేష్, గిరి, ప్రవీణ్ రావు, ముఖీద్ రవి శంకర్, క్రాంతి, వంశి బాబు, సంకెమహేష్, రవి, వైద్య సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సభ్యుల ఖాతాలలో 12% డివిడెండ్ జమ

**- సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ పాలకవర్గం నిర్ణయం**

సిరిసిల్ల టౌన్ మార్చి 11( తెలంగాణ పత్రిక) సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ తమ ఖాతాదారులకు డివిడెండ్ అందించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ వార్షిక మహాసభ తీర్మానం ప్రకారం సభ్యులకు 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను 12 శాతం డివిడెండ్ సభ్యుల ఖాతాలలో జమ చేయాలని నిర్ణయించారు. అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సమావేశం మంగళవారం అధ్యక్షులు రాపల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఇందులో చేసిన తీర్మానాలను మీడియాకు వెల్లడించారు. అర్బన్ బ్యాంకులో మొత్తం 7200 మంది సభ్యులకు గాను 4,600 మంది ఖాతాలను కలిగి ఉన్నారు . 12 శాతం డివిడెండ్ ను సభ్యుల ఖాతాలలో జమ చేయాలని నిర్ణయించిన దృష్ట్యా సభ్యులు తమ సేవింగ్ ఖాతాలను కేవైసీ ఆధార్, పాన్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఖాతాలు లేని సభ్యులు బ్యాంకులో సేవింగ్ ఖాతాను ఓపెన్ చేసి డివిడెండ్ ను తమ ఖాతాలో జమ చేసుకోవాలని పాలకవర్గం కోరింది. బ్యాంకులో 31-08- 2024 నుండి టర్మ్ డిపాజిట్లపై స్థానికంగా ఉన్న మిగతా అన్ని బ్యాంకుల కంటే అధిక వడ్డీని ఇస్తున్నట్లు తెలుపుతూ, ఈ అవకాశాన్ని సిరిసిల్ల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం పక్షాన కోరారు. అలాగే 2024 25 సంవత్సరానికి గాను డివిడెన్డ్ ను పెంచడానికి ప్రయత్నిస్తామని తెలిపారు సిరిసిల్ల అడ్మిన్ బ్యాంక్ అర్ధ



వార్షిక మహాసభ ఈనెల 26 తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు, పద్మశాలి కళ్యాణ భవనం సంఘం లో జరుపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మహాసభకు గౌరవ సభ్యులందరూ హాజరు కావాలని పాలకవర్గం కోరింది. ఈ సమావేశంలో బ్యాంకు అధ్యక్షులు రాపల్లి లక్ష్మీనారాయణ తోపాటు ఉపాధ్యక్షులు అడ్డగట్ల మురళి కార్యవర్గ సభ్యులు గుడ్ల సత్యానందం, చొప్పదండి ప్రమోద్, పార్టీ కుమార్ రాజు, బుర్ర రాజు, వేముల సుక్కమ్మ, అడ్డగట్ల దేవదాస్, ఎనగందుల శంకర్, వలస హరిణి, పత్తిపాక సురేష్, కోడం సంజీవ్, బ్యాంక్ సీఈఓ పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో న్యాయ గెలిచింది

**- కుల దురహంకారులకు ఈ తీర్పు కనువిప్పు**

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 11 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలంలో పత్రిక ప్రకటన ద్వారా జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోసల చంద్రం తెలియజేస్తూ 2018 సంవత్సరంలో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును మాల మహానాడు స్వాగతిస్తుంది ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడని పెరుమాళ్ళ ప్రణయ్ అనే మాల కులానికి చెందిన దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును మాల మహానాడు సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబంతోపాటు అమృత బాలస్వామి కుటుంబాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు మాల మహానాడుతో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు మాల మహానాడు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

# రైతుల పంట పొలాలను సందర్శించిన జిల్లా ఏరువాక కేంద్రం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 11) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని మర్లపేట గ్రామములోని రైతులు సాగు చేస్తున్న వరి పంట పొలాలను పరిశీలించి కరీంనగర్ జిల్లా శాస్త్రవేత్తలు ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు మండల వ్యవసాయ అధికారిని రైతులకు తగు సూచనలు చేశారు. యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు మరియు అగ్గి తెగులు లక్షణాలను కూడా గమనించడం జరిగింది. వరి పంటను ఆశించే కాండం తొలిచే పురుగు నివారణకు 60 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్, మందుని లేదా 400 గ్రాముల కార్టప్ హైడ్రో క్లోరైడ్, మందుని లేదా 120 మి.లీ. ఐసోసైక్లోసిరమ్, మందుని ఒక ఎకరా పొలానికి పిచికారి చేయాలి. అలాగే అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలి. తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్, 300 మి. లీ. మందును ఎకరాకు పిచికారి చేయాలి. ఒకవేళ అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నచో టేబుకోనజోల్ం ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్, 0.4 గ్రాముల లేదా పికాక్సీ స్ట్రోబిన్ం ట్రై సైక్లోజల్, 400 %ఎశ్రీ% మందుని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా



గింజ మచ్చ తెగులు గమనించినట్లయితే ప్రోపికొనజోల్, 200 %ఎశ్రీ% మందుని ఎకరాకు పిచికారి చేసుకోవాలి. ఈ పంట పొలాల క్షేత్రస్థాయి సందర్శనలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె.మదన్ మోహన్ రెడ్డి, మరియు శాస్త్రవేత్త డా.ఏం. రాజేంద్ర ప్రసాద్, మరియు మండల వ్యవసాయ అధికారిని ప్రణీత, మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు : ధనపురి సాగర్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 11: హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 1వ డివిజన్ తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 31 విద్యార్థులకు మా సంస్థ పక్షణ పరీక్ష సామాగ్రి, అట్టలు మరియు పెన్నులు అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను పండుగలాగా భావించాలని, భయపడకుండా, ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్న పత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు. రాబోవు వార్షిక పరీక్షలో ఏ విద్యార్థి అయితే 9.8 జిపిఎ పై సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయురాలు కరుణ,సంస్థ సభ్యులు %+%. శ్రీధర్ రెడ్డి,%ఖ%.మన్ సాయి, హిమ సాయి, సాయి వర్ధన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి భార్యకు గాయత్రి బ్యాంక్ చెక్కు అందజేత

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 11:రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్ గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడు కెన్నరసారం తిరుపతి సతీమణి వెంకటలక్ష్మికి లక్ష రూపాయల భీమా మొత్తాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. కేశవపట్నం గ్రామానికి చెందిన తిరుపతి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, నామిని అయిన అతని భార్య వెంకటలక్ష్మికి ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గొట్టె అశోక్, సీనియర్ ఆఫీసర్ వేముల విష్ణువర్ధన్, జూనియర్ ఆఫీసర్ ఉల్లంగుల అనిల్, బ్యాంకు అడ్వకేట్ కొరిమి ప్రవీణ్ కుమార్, కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకుడు



గొడిసల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో పైపులు పగిలి రోడ్డుపై వృధాగా పోతున్న నీళ్లు

**- పగిలి చాలా రోజులు అవుతున్న పట్టించుకోని అధికారులు**



బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, మార్చి,11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామం లో పెరుక రవి ఇంటి పక్కన డంబార్ రోడ్డు పై పెద్ద గండి పడి గ్రామపంచాయతీ నల్లాలకు సంబందించిన పైపులైన్ రోడ్డు మధ్యలో పగిలి నీళ్లు రోడ్డు వెంబడి వృధాగా పారుకుంటూ వెళ్లడం జరుగుతుంది వృధాగా పోయే నీళ్లలో నుండి ఆటోలు, లారీలు, స్కూల్ బస్సులు, ద్విచక్రవాహనాలు, వందల సంఖ్యలో నడుస్తాయి. గ్రామపంచాయతీ నల్ల బంద్ చేసాక తిరిగి ఇవ్వే నీళ్లు మళ్ళీ అదే పైపుల గుండా వెనుకకు వెళ్లి మళ్ళీ నీళ్లు పెట్టినప్పుడు ఇండ్లలోకి వెళ్లడం జరుగుతుంది.ప్రజలు ఆ నీటిని వాడడం వల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి తక్షణమే దీనిని సరిచేసి ప్రజలకు ఎలాంటి



ఇబ్బంది కలగకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే రోడ్డు పక్కన ఉన్న చెట్ల కొమ్మలు రోడ్డు పైకి వచ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది తక్షణమే వాటిని తొలగించి రాకపోకలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చేయాలని బూరుగుపల్లి గ్రామస్థులు ముగ్దం ప్రసాద్, బోయిని విష్ణు ప్రసాద్, బరిగే వెంకటేష్, లు మాట్లాడడం జరిగింది ఎటువంటి ప్రమాదం జరగక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ జరుగుతుంది.

# అదనపు తరగతి గది, బాత్రూంలో నిర్మాణానికి హామీ

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 11 తండ్రియాల మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యాలు, అదనపు తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తండ్రియాలలో ఐదు లక్షలతో టాయిలెట్ల నిర్మాణం, 15 లక్షలతో అదనపు తరగతి గది, గంభీర్ పూర్ ఒక బ్లాక్ టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.. వీలైనంత త్వరగా నిర్మాణం చేసి వినియోగ తేవాలని తెలిపారు..

# శ్రీ గంగా గౌరీశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు







మల్లాపూర్ మార్చ్ 11 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వి. వి.రావు పేట కు చెందిన శ్రీ గంగ గౌరీశ్వర దేవాలయంలో చుట్టుపక్కల ఉన్న చాలా జిల్లాల నుండి భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. అందులో భాగంగా హుండీలో తమకు తోచినంత వేసి మొక్కలు చెల్లించుకుంటారు దీనిలో భాగంగా దేవదాయ ధర్మదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజ మొగిలి మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి విక్రమ్ ఆధ్వర్యంలో 2024-2025 సంవత్సరానికి సంబంధించి హుండీలో వేసిన నగదును దేవాలయ మండపంలో లెక్కించడం జరిగింది. దీనిలో భాగంగా 1.00435 రూపాయలు అక్షరాల్లో ఒక లక్ష, నాలుగు వందల ముప్పై ఐదు రూపాయలు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎల్లాలా కృష్ణారెడ్డి డైరెక్టర్ కండెల నాగేష్ మరియు వి డి సి సభ్యులు మేడారపు మహేష్ పారుపాటి లక్ష్మణ్,సిరిపురం గంగాధర్, నూనె వంశీ, బాజోజి సత్యనారాయణ ఆలయ సిబ్బంది మరియు ఆలయ అర్చకులు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్



**- జిల్లా అడిషనల్ ఎస్పీ భీమ్ రావు**

జగిత్యాల మార్చి 11 తెలంగాణ పత్రికక్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్ అని ఏఎస్పీ భీమ్ రావ్ అన్నారు.జగిత్యాల పట్టణ కేంద్రంలోని జ్యోతి ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కౌన్సిల్ ఎన్నిక, మరియు జ్యోతి హై స్కూల్ స్కౌట్ సైడ్ గైడ్స్ విద్యార్థుల దీక్షా స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఎస్పి భీమ్ రావ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతోపాటు స్కౌట్స్ లో రాణించాలని, సమాజసేవకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుందని, క్రమశిక్షణ కూడా అలవడుతుందని, సమాజ నిర్మాణంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర కీలకమని అన్నారు. అనంతరం జగిత్యాల విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్కౌట్ శిక్షణ ద్వారా విద్యార్థులలో చిన్నప్పటినుంచి దేశభక్తి, దైవభక్తి, క్రమశిక్షణ, సామాజిక సేవ అలబడుతుందని అన్నారు. అదే విధంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి లో కవాతు పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ కి ప్రశంస పత్రం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏ ఎస్ ఓ సి వెంకటేశ్వర్లు,జిల్లా సెక్రెటరీ మధు సుధన్ ,జిల్లా కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు, జాయింట్ సెక్రెటరీ జమున రాణి,స్కౌట్స్ మాస్టర్స్ నాగరాజు, వెంకటేశ్వర్లు, నర్సయ్య,గోపాల్ రెడ్డి, భూమారెడ్డి, వినోద్ గౌడ్, మహేష్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరె కటిక మహాసభ కు బయలుదేరిన వేములవాడ ఆరే కటిక నాయకులు

వేములవాడ,మార్చి,11, తెలంగాణ పత్రిక. తెలంగాణ రాష్ట్ర ఆరె కటిక మహాసభకు వేములవాడ నుండి హైదరాబాదుకు బయలుదేరిన ఆరె కటిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కోయిల్ కర్ మస్తాన్. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ మా ఆరె కటిక హక్కుల సాధనకై రాష్ట్ర ప్రభుత్వం కి విన్నవించడం జరిగింది ఆరె కటికలు ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడ్డారు. మరియు ఉద్యోగరీత్యా అన్ని రంగాలలో వెనుకబడిన మా అరె కటిక లను బీసీ.డీ నుండి బిసి.ఏ కు మార్చాలని మిగతా 18 రాష్ట్రాలలో ఎస్సీగా ఉన్న ఆరె కటిక లను మరియు మన తెలంగాణ లో ఉన్న బిసి.డి లను బిసి.ఏ కు మార్చాలని మా హక్కుల సాధన కొరకై ఇట్టి రోజు హైదరాబాదు సభకు బయలుదేరడం జరిగింది. వారి వెంట ధర్మరాజు ,ఎల్లోజి ,శ్రీధర్, శశి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



మార్చి 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం, జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా భవాని నగర్ ఉమెన్స్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించగా,కంటి చూపు సమస్య తో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు మంజూరైన 31 కళ్లద్దాలను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డిఎంఎచ్ఓ ప్రమోద్,ప్రిన్సిపాల్ సునీత, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్,వైద్య సిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాతదాంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల కు సౌండ్ సిస్టం వితరణ



మల్లాపూర్ మార్చి 11 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, ప్యాక్స్ డైరెక్టర్ సుతారి రాజేందర్ రూ.10వేల విలువ గల సౌండ్ సిస్టం ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మా గ్రామం నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పాఠశాల తరగతి గదుల్లో విద్యార్థుల రక్షణార్థం కిటికీ లకు దోమ తెరలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలోని 1 నుంచి 5వ తరగతి చదివే ప్రతి విద్యార్థీ ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థికి సొంత నిధులతో రూ.3వేల స్కాలర్ షిప్ అందజేస్తానని ప్రకటించారు. హెచ్ఎం వేణు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కి సహాయం అందిస్తున్న ప్యాక్స్ డైరెక్టర్ సుతారి రాజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి దాత సుతారి రాజేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గజ్జి రాజారెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనిత, నాయకులు కొండ మధు, ఉపాధ్యాయులు భవాని, అరుణ్, అనురాధ, జెమ్లానాయక్, రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో
# కంటి అద్దాలను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్





వేములవాడ, మార్చి, 11, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో %=దీూఖ% వారి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం జరుగుతుంది.ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది ఇప్పటికే 55 ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం 200 కోట్లతో 11 వేళ కోట్లతో నిర్మించడం కోసం ప్రభుత్వం మంజూరు చేసింది.ఎస్సి,ఎస్టీ,బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తాం.మన ప్రాంతలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు అయింది.గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం .విద్యార్థులు తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలి, కష్టపడి ఉన్నత స్థానానికి ఎదగాలి కేజీబీవి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేపడుతున్నాం.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కంటి సమస్యలు గుర్తించి అద్దాలు పంపిణీ చేస్తున్నాం.జిల్లా వ్యాప్తంగా 338 మంది విద్యార్థులను గుర్తించి కంటి అద్దాల ను అందిస్తున్నాం కేజీవీబి, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాలు మా బాధ్యత అని అన్నారు.

# వేములవాడ బద్ది పోచమ్మ తల్లికి బోనాల నైవేద్యాలు





వేములవాడ, మార్చి,11, తెలంగాణ పత్రిక. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు.అమ్మవారికి ఇష్టమైన బోనాల నైవేద్యాలు, పసుపు కుంకుమలు సమర్పించి సేవలో తరించారు.అందరిని చల్లగా చూడు తల్లి అంటూ అమ్మవారిని వేడుకున్నారు బోనాల నైవేద్యాలు సమర్పించెందుకు అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఇబ్బందులు లేకుండా అధికారులు పర్యవేక్షించారు.

# ఉపాధి హామీ కూలీలకు కూలి రేట్లు పెంచాలి

### - మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులలో పెరిగిన ధరలకు అనుకూలంగా ఇచ్చే కూలి ఏదైతే ఉందో అది ఏమాత్రం సరిపోవటం లేదని వాపోతున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉపాధి హామీ బడ్జెట్ పెంచవలసిన బడ్జెట్ను ప్రతి సంవత్సరం తగ్గించుకుంటూ కుదించి వారికి సరైన కూలీ రేట్లు అమలు అవడం లేదు. ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 600, రూపాయలు చెల్లించాలని సిపిఎం పార్టీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు రామన్నపేట ఉపాధి కూలీలు కొత్తకొండ మల్లేశం, గడ్డం సత్యం రెడ్డి, కొత్తకొండ శీను, చిచ్చుల ప్రభాకర్, మరియు మహిళా ఉపాధి కూలీలు మంథని లచ్చవ్వ, సామ కవిత, కొత్తకొండ లావణ్య, చిచ్చుల వెంకటవ్వ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు రైటింగ్ పాడ్స్ పెన్నుల పంపిణీ



### - గిఫ్ట్ ఏ స్మైల్ పేరిట విద్యార్థులకు అందజేత




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 11 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 518 విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద ప్యాడ్స్ మరియు పెన్నులను బిఆర్ఎస్ నాయకులు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ప్రతి సంవత్సరం గిఫ్ట్ ఏ స్మైల్ కింద ప్యాడ్స్ మరియు పెన్నులను విద్యార్థులకు చిరుకానుకగా అందిస్తారు ఈ సంవత్సరం కూడా ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది విద్యార్థిని విద్యార్థులు అందరూ ఎలాంటి ఆందోళన లేకుండా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్. సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు. గంభీరావుపేట పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్. మండల యువజన నాయకులు రత్నాకర్ మాజీ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజు గౌడ్ మాజీ ఎంపీటీసీలు ఎగదండి స్వామి గోగు లింగం యాదవ్ మైనార్టీ నాయకులు వహీద్ నాయకులు రెడ్డిమల్ల రాజనర్సు. దండవేని మీను. శ్రీధర్. కుతుబ్. రాజనర్సు. ఆనందం తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..





రాయికల్ మార్చి 11(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మంగళ వాయిద్యాలతో, భక్తులు గోవిందా! జై శ్రీమన్నారాయణ! అంటూ నామస్మరణ చేస్తుండగా ఆలయ అర్చకులు జగన్మోహనాచార్యులు, వేద పండితులు మరన్గంటి కళ్యాణ చార్యులు, వేదమంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా నిర్వహించగా కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారికి ఓడిబియ్యం కుడుకలు కనుములు అందజేశారు. తర్వాత స్వామివారిని తులాభారం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, సురకంటి నాగిరెడ్డి, సామల్ల వేణు, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, రఘునాథ చార్యులు, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, నాయకులు, యువకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థుల సామర్థ్యాలపై సర్వే చేసిన వాలంటీర్లు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 11 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గంభీర్ పూర్, తండ్రియాల, దుంపేట, జూలూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాలపై వాలంటీర్లు మంగళవారం సర్వే చేశారు తెలుగు సబ్జెక్టులో ఏ మేరకు ప్రగతి ఉందనే విషయాలను విద్యార్థులతో చర్చించి సమాధానాలు రాబట్టారు ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ లోకి శ్రీనివాస్, హెచ్ఎం విజయ్ పర్యవేక్షించారు

# కొత్తపేట గ్రామంలో రోడ్డు మధ్యలో గుంత

### - రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మారిన గుంత
### - పట్టించుకోని ఆర్%డ%బి అధికారులు



బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, మార్చి 11) :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామంలో రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మారిన గుంత మార్గమధ్యలో గత కొన్ని నెలలుగా గుంత పడి గ్రామ ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే ఈ గుంత వల్ల చాలా ప్రమాదాలు జరిగాయి కాబట్టి చాలా కాలం గా ఉన్న ఈ సమస్య పై అధికారులు స్పందించి, తక్షణమే చర్య తీసుకోని రోడ్డును బాగుచేసి ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఈనెల 16న సిరిసిల్లలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఆత్మీయ సమ్మేళనం

### - వేములవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు



వేములవాడ,మార్చి,11, తెలంగాణ పత్రిక. ఈనెల 16న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేస్తున్నట్లు బిజెపి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మరియు వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, రాగుల రాజిరెడ్డి, కారెడ్ల మల్లారెడ్డి మరియు సంతోష్ రెడ్డి మరియు మరియు వేములవాడ టౌన్ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మరియు కొనరావుపేట్ మండల అధ్యక్షుడు మీరాల్కర్ బాలాజీ మరియు వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మరియు వేములవాడ రూరల్ అధ్యక్షుడు పరమేశ్వర్ మరియు చందుర్తి మండల అధ్యక్షుడు మోకిలే విజయేందర్ మరియు కథలాపూర్ మండల్ అధ్యక్షుడు మారుతి తదితరులు పాల్గొన్నారు..

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# అనధికార లేఔట్లు ప్లాట్లు క్రమబద్ధీకరణ ను సద్వినియం చేసుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చ్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)అనధికార లే అవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని దరఖాస్తు దారులు సద్వినియోగ పరుచుకునే విధంగా సమాచారం అందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి మునిసిపాలిటీ లో ఎల్.ఆర్.ఎస్. హెల్ప్ లైన్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్లు, ప్లాట్ల రెగ్యులరైస్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ల ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పిస్తున్న రిబేట్ గురించి విస్తృతంగా దరఖాస్తుదారులకు తెలిసే విధంగా ప్రచారం చేయాలనీ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటుచేసిన కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతీ దరఖాస్తు దారునికి సమాచారం అందించి, రిబేట్ గురించి తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ ఎల్.ఆర్.ఎస్.పై సమీక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు వాతరింగ్ నిర్వహించాలని అన్నారు. అవసరమైన ట్యాంకర్ లను కొనుగోలు చేయాలనీ ఇప్పటికే చెప్పడం జరిగిందని, పార్కు ల్లో చిన్న పిల్లలు ఆదుకునేందుకు, జిమ్ వంటివి ఏర్పాటుచేయాలని తెలుపడం జరిగిందని, వాటిని తొందరగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవికాలం నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అద్దె పై బోరుబావులు గుర్తించాలని సూచించారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. హరిత హారం. క్రింద నాటిన మొక్కలను సంరక్షించాలనీ తెలిపారు. పట్టణంలో అనధికారికంగా ఏర్పాటుచేసిన హోర్డింగ్స్ లను తొలగించాలని, పర్మిషన్ ఉన్న హోర్డింగ్స్ లపై ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించాలని తెలిపారు.డిమాండు మేరకు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలనీ తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ వేణు గోపాల్, సహాయ ఇంజనీర్ శంకర్,టీ.పి.ఎస్. గిరిధర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ మ్యాచ్ లో కోహ్లీ సరిగా ఆడలేదని యువకుడి ఆత్మహత్య

కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇటీవల దుబాయిలో న్యూజిలాండ్ ఇండియాతో జరిగిన క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో విరాట్ కోహ్లీ సరిగా ఆడలేదని మనస్తాపం చెందిన పదవ తరగతి చదివే క్రికెట్ ప్రేమికుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ సంఘటన కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పళ్లకు శరత్ కుమార్ అనే విద్యార్థికి క్రికెట్ అంటే అభిమానం ఎక్కువ క్రికెట్ మీద ఉన్న అభిమానంతో అతను ఇటీవల జిల్లా జట్టు తరఫున అండర్ 16 విభాగంలో హైదరాబాదులో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో కూడా ఆడి గెలుపొంది వచ్చినట్లుగా తెలిపారు ఛాంపియన్ ట్రోఫీ ఇండియా గెలిచినప్పటికీ ఫైనల్ మ్యాచ్లో మాత్రం విరాట్ కోహ్లీ కేవలం ఒకే ఒక్క పరుగు చేయడంతో మనస్తాపం చెంది గత మూడు రోజులుగా తలలో తానే వెళ్లిపోతూ ఉన్నాడని తెలిపారు కాగా కుటుంబీకులు మాత్రం శరత్ కుమార్ గత కొద్ది రోజులుగా కడుపునొప్పి తో బాధపడుతుండే వాడని ఆ బాధ భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దేవునిపల్లి ఎస్సై రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీతారాముల నవరాత్రి ఉత్సవాలకు అనుమతి



కామారెడ్డి, మార్చ్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) హైదరాబాద్ లోని రైల్వే డి ఆర్ఎం వద్ద 64 వ శ్రీ సీతారాముల నవరాత్రి ఉత్సవాలకు నిర్వాహన సంధర్బంగా రైల్వే స్టేషన్ ప్రాంగణంలో జరిగే కార్యక్రమానికి పర్మిషన్ విషయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చొరవతో డిఆర్ యుసిసి మెంబెర్ మొగిలిపల్లి భూమేష్,పట్టణ ఆర్యవైశ్య సంయుక్త కార్యదర్శి కొడిశాల శివ కుమార్ మరియు సీతారాముల కమిటీ ఆధ్వర్యంలో అనుమతిని తీసుకొవడం జరిగింది.దీనికి సహకరించిన అధికారులకు నిర్వహణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు వ్యాపార రంగంలో తమ సత్తాను నిరూపించాలి

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి**

కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మహిళలు సమాజంలో మగవారికి దీటుగా వ్యాపార రంగంలో అడుగుపెట్టి తమకాలపై తాము నిలబడతామన్న ధైర్యంతో వ్యాపార రంగంలో ముందుకు వెళుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహకారంతో అన్ని వ్యాపార రంగంలో ముందుకు వెళుతూ ఆర్థిక అభివృద్ధి చెంది ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం ఇచ్చే ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకట రమణారెడ్డి సూచించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఐకెపి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎవరికి భారం కాకూడదని తమ శక్తి ఏమిటో వారికి నిరూపించే అవకాశం ఈ వ్యాపార రంగంలో అవకాశం కలుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలు నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు మహిళల్లో ఏర్పడిన క్రమశక్తి ఏమిటో నిరూపించుకునే స్థాయికి ఎదగడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు ఇందిరమ్మ శక్తి మహిళా



క్యాంటీన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా క్యాంటీన్లను మండలాల వారిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం అన్నారు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ శక్తి మహిళా క్యాంటీన్ ను ప్రారంభం సందర్భంగా మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మహిళలు అందరూ తమ పొదుపు డబ్బులతో వినియోగించుకొని వ్యాపారలు చేసేందుకు ముందుకు వచ్చే అవకాశం ఈ కార్యక్రమంలో ఏర్పడుతుందని ఈ అవకాశాన్ని మహిళలు యువతులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎమ్మార్వో ఏపీఎం ఐకెపి సిబ్బంది సీఏలు మహిళా సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 11. కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ సలీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి గ్రామ అభివృద్ధి పనులపై గ్రామసభలు నిర్వహించి తీర్మానాలను నాయకులకు అందజేయాలని ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గ్రామ ప్రజలకు సేవ చేస్తూ అధిష్టానం మేరకు పనిచేస్తూ వారు ఇచ్చిన నిధులతో గ్రామ అభివృద్ధి కొరకు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పుడొచ్చిన నిధులను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ జూనియర్ నాయకులు అని తేడా లేకుండా మండల కాంగ్రెస్ నాయకులకు సమానంగా పనులు కేటాయించి తీర్మానాలు ఇవ్వాలని ఆయనకు కోరారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ దృష్టి సారించి కాంగ్రెస్ కార్యకర్తలకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి కార్యకర్తలకు కాపాడాలని ఆమెకు పత్రిక ముఖంగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సలీం జిల్లా మైనార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వహీద్ అజార్ అయూబ్ ఫిరోజ్ సుల్తాన్ వాజిద్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీఈవో కు ఎస్ఎస్ఆర్ పాఠశాలపై ట్రస్మా ఫిర్యాదు...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-11నందిపేట మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ ఐఐటి కరిక్యులం పేరుతో నూతనంగా ఎస్ ఎస్ ఆర్ గ్రీన్ ఫీల్డ్ ప్రైవేటు పాఠశాల భవన నిర్మాణాన్ని భారీ ఎత్తున షాపూర్ వెళ్లే దారిలో గరీబాబా దర్గా వద్ద చేపట్టారు..ఈ పాఠశాల భవన నిర్మాణం పూర్తికాకున్నా అప్పుడే అడ్మిషన్స్ ప్రక్రియ మొదలెట్టారని, బిల్డింగ్ పనులే పూర్తి కాకుండా విద్యార్థులను ఎలా భర్తీ చేసుకుంటారని తక్షణమే ఈ నూతన పాఠశాలపై చర్య తీసుకోవాలంటూ జిల్లా ట్రస్మా అధ్యక్షులు రాస నిత్యానందం ఆధ్వర్యంలో ట్రస్మా కార్యవర్గ సభ్యులంతా జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్కు మెమోరండాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నందిపేట మండల ట్రస్మా అధ్యక్షులు చుక్కబొట్ల దేవన్న మాట్లాడుతూ,.... నూతనంగా నిర్మిస్తున్న ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం పూర్తి కాకుండానే వచ్చే విద్యా సంవత్సరం కొరకు అడ్మిషన్స్ ప్రక్రియను చేపట్టడం, అలాగే మండల కేంద్ర ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందినీ భర్తీ చేసుకోవడం విడ్డూరమని అన్నారు.విద్యను అందించే హక్కు అందరికీ ఉందని కానీ దానికి కొన్ని నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని, ఇలా నిబంధనలకు విరుద్ధంగా పూర్తికాని భవనానికి అనుమతులు ఇవ్వడమేంటని, పాఠశాలకు కావాల్సిన రిక్వైర్మెంట్లకు అధికారులు అనుమతుల రూపంలో ఇచ్చేసారని సమాచారం ఉందని, అందుకే దర్జాగా ప్రచారం చేసుకుంటూ అడ్మిషన్స్ ల ప్రక్రియ చేపట్టారని ఇటువంటి విద్యాసంస్థలపై తక్షిణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే ట్రస్మా ఆధ్వర్యంలో దీని వెనకాల ముడుపుల బాగోతాన్ని బయటకు తీసే వరకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఇదే విషయమై ఎంఈఓను వివరణ కోరగా మండల కేంద్ర ఎస్ ఎస్ ఆర్ పాఠశాలపై ఫిర్యాదు అందడంతో ఎటువంటి అనుమతులు లేకుండా అడ్మిషన్స్ ప్రక్రియ చేపట్టరాదని, అలాగే ప్రచారం కూడా చేసుకోకూడదని నోటీసులు జారీ చేశామని, అడ్మిషన్స్ చేపట్టినట్టయితే తప్పకుండా చర్య తీసుకుంటామని ఎంఈఓ



అవధూత గంగాధర్ తెలిపారు.స్టేట్ జాయింట్ సెక్రెటరీ నవోదయ రమేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ లిటిల్ ఫ్లవర్ అరుణ్, నందిపేట ట్రస్మ అధ్యక్షులు చుక్కబట్ల దేవన్న, నందిపేట డొంకేశ్వర్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తృప్తి అంటే ఏమిటి మానవులు ఎందుకు తృప్తి పడుట లేదు

**- కవి ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)మనిషి తప్ప ఇతర జీవులన్నీ తృప్తిగానేజీవిస్తుంటాయి.మనిషికి మనస్సు అనేదిఒకటుంది. ఒక కారుంటే తృప్తిలేదు. నాలుగు కార్లు కావాలి. తృప్తి ఉంటే ఆనందము దక్కుతుంది. తృప్తి లేకపోతే అత్యధిక ఆనందం లభిస్తుంది.ఈ సృష్టిలో రకరకాల జీవులున్నాయి. మనిషి తప్ప ఇతర జీవులన్నీ తృప్తిగానే జీవిస్తుంటాయి.ఎందుకంటే అవన్నీ జీవించటానికి తమ శరీరాలను నిలుపుకోవటానికి ఆవశ్యకమైనవి ఏవో అవి లభిస్తే చాలు. మనిషికి కూడా శారీరక అవసరాల విషయంలో ఒక హద్దు ఉంటుంది. దప్పిక కలుగుతుంది. తగినంత నీరు తాగితే తృప్తి లభిస్తుంది. ఆకలి అవుతుంది. కడుపునిండా ఆహారం లభిస్తే చాలు తృప్తి కలుగుతుంది. ఇంకాస్త తినండి అని అంటే వద్దు, వద్దు, ఇక చాలు అని అంటాడు.నిద్ర విషయమూ అంతే. రాత్రంతా గాఢంగా నిద్రపోతే, ఉదయాన్నే సంతోషంగా లేచి పనిచేయటానికి ఉపక్రమిస్తాడు.అయితే మనిషికి మనస్సు అనేది ఒకటుంది. దాన్ని తృప్తి పరచేది కష్టముతో కూడుకున్న పని. కోరికలు పుట్టేది అక్కడే. అవి అనంతములు. ఒక్క కోర్కెను తీరిస్తే వంద కోరికలు పుట్టుకొస్తాయి.ఓషో ఒక కథ చెబుతాడు. ఒక భిక్షగాడు రాజభవనం ముందు నిలబడి భిక్ష వేయమని కోరాడు. రాజే స్వయంగా వచ్చి ఏమి ఇవ్వమంటావు? అన్నాడు. ఏమి ఇచ్చినా పర్వాలేదు గానీ ఈ పాత్ర నిండే వరకు ఇవ్వాలి అని తన భిక్షాపాత్రను రాజుకు చూపాడు ఆ భిక్షగాడు. అదేమంత కష్టం, 'ఒరే ఈ పాత్ర నిండా వజ్రాలు, మణులు, మాణిక్యాలు వేయండ్రా' అన్నాడు భటులతో. వారు ఆ భిక్షాపాత్రలో ఎన్ని వేసినా నిండలేదు. అద్భుతం!ఈ పాత్ర దేనితో తయారుచేయబడింది?' అని ప్రశ్నించాడు రాజు. 'ఓ రాజా! ఈ పాత్ర మనిషి పుర్రె' అన్నాడు భిక్షగాడు. అసలు విషయం అర్థమవుతుంది. అంతులేని కోరికలతో నిండిన మనిషి తల అది. ఎంతిచ్చినా తృప్తి చెందదు, ఏమిచ్చినా తృప్తి చెందదు. ఇంకా కావాలి, ఇంకా కావాలి అంటాడు మనిషి. ఒక ఇల్లు ఉంటే తృప్తిలేదు. నాలుగిండ్లు కావాలి అంటాడు మనిషి. ఒక కారుంటే



తృప్తిలేదు. నాలుగు కార్లు కావాలి. లక్షరూపాయలుంటే తృప్తి లేదు, కోటి రూపాయలు కావాలి. రెండు తరాలకు సరిపడే ఆస్తి ఉంటే తృప్తిలేదు,పది తరాలకు సరిపడే ఆస్తిని కూడబెట్టాలి. ఇక శాంతి ఎక్క డుంటుంది? జీవితమంతా ఆరాటము, పోరాటమే, ఆందో ళన, అలసటే. అందుకే ఉన్న దా నితో తృప్తి పడు అంటారు పెద్దలు.అయితే కొన్ని విషయా ల్లో తృప్తి ప డరాదట. తనకు ప్రాప్తించిన భార్య, భోజనము, ధ నము ఈ మూడింటి విష యం లో తృప్తి ఉండాలి. వేదా ధ్యన ము, జపము, దానము ఈ మూడింటి విషయంలోచేసి న ది చాలు అను తృప్తి ఉండ రాదు. భార్య, భోజనము,ధన ము విషయంలో తృప్తి ఉంటే ఆనందము దక్కుతుం ది. తృప్తి లేకపోతే అత్యధిక ఆనందం లభిస్తుంది.ఈ విష యా న్ని ఏ వ్యక్తి అయినా అ ను భవ పూర్వకంగా గ్రహించ వచ్చు. వివేకవంతుడు సరైన విషయాలను సరైన విధంగా ఎంపిక చేసుకుని తృప్తి చెందు తాడు, లాభపడతాడు. ఆనం దా న్ని అనుభవిస్తాడు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన యునైటెడ్ ఫ్రెండ్స్

ఇబ్రహీంపట్నం మార్చ్ 11 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన సామాగ్రిని యునైటెడ్ ఫ్రెండ్స్ సభ్యులు మంగళవారం అందజేసారు.విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా యునైటెడ్ సభ్యులు కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్,విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు,యునైటెడ్ ఫ్రెండ్స్ కమిటీ సభ్యులు కృష్ణ,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో విద్యుత్ షాక్ తో రైతు వద్ద మంగళవారం తెల్లవారుజాము మృతి చెందారు. గ్రామస్తుల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన వ్యక్తిగాడి రామ్ చంద్రం మంగళవారం ఉదయం గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో నీరు పాటించడానికి బోర్ స్టాటర్ స్టార్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు ఎంతసేపైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ప్రమాదవశాత్తు బోరు మోటార్ వద్ద విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు మృతునికి కూతురికి పెళ్లి కాగా కుమారుడు ఉన్నారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజంపేట ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.



# విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం

**- నిధుల కొరత ఉన్న హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నాం**
**- కేటీఆర్ అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌పై ఆరోపణలు**
**- ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లల్లో రూ.42 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,**
**- ఉప్పల్ మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 11 ( తెలంగాణ పత్రిక)హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నట్టుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి ఆపకుండా పనులు చేస్తున్నట్టుగా చెప్పారు. టీడీఆర్ అనేది కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తెచ్చిందేనన్నారు. ఆయన సమయంలో చేసిన అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌లో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని ఆరోపించారు. ఉప్పల్,రామంతాపూర్ డివిజన్ లలో రూ. 42 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మోతె శ్రీలత, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బండారు శ్రీవాణి, స్వర్ణరాజ్ శివమణితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పల్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. ఉప్పల్ తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేశామన్నారు. నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైన అందిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి, వాతావరణం కు తోడు అభివృద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళన కు ప్రభుత్వం స్వీకారంచుట్టిందన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ప్రజలకు విద్య, వైద్యం, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రపంచంలోని పారిశ్రామిక దేశాలకు దీటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యువత అభివృద్ధితో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని కూడా చేస్తున్నామన్నారు.గోదావరి కృష్ణా జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తామన్నారు. టిడిఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. టిడిఆర్ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కానీ కేటీఆర్ వారికి సంబంధించిన అవినీతి బయటపడుతుందని విమర్శలు ఆరోపణలు చేస్తున్నారని గుర్తు చేశారు. నిధుల కొరత వెంటాడుతున్నా, నిధులు లేకున్నా గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైనసూచనలు, సహకారాన్ని తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేరు. అయినా సీఎం రేవంతన్న, మంత్రి శ్రీధర్ బాబు ఎలాంటి వివక్ష చూపకుండా.. ఉప్పల్ ప్రజల కోసం అభివృద్ధి పనులకు కావాల్సినన్ని నిధులు ఇస్తున్నారని గుర్తు చేశారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలో మన ఉప్పల్, రామంతపూర్ డివిజన్లలో ఒకే రోజు దాదాపు రూ.50 కోట్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 10 సంవత్సరాలుగా నిధులు లేక ఇబ్బంది పడ్డ ఉప్పల్ నియోజకవర్గ వాసులకు సీఎం రేవంతన్న, శ్రీధర్ బాబు నేతృత్వంలో నిధులు మంజూరు అవుతున్నాయి. నేడు మన నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా చేపడుతూ సమస్యలను ఇంచార్జ్ మంత్రిగా శ్రీధర్ బాబుగా తీరుస్తున్నారన్నారు. ఉప్పల్ సర్కిల్ లోని మూడు డివిజన్లల్లో ఏళ్ల తబరడి ట్రంక్ లైన సమస్య పెండింగ్‌లో ఉ ందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరి కృషితో రూ.8 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సూపర్ సక్కర్ అనే యంత్రంతో ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఉప్పల్ వాసుల కోరిక మేరకు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఉప్పల్ భాగాయత్ లో మొదలు పెట్టాలని మంత్రిని కోరారు. ఉప్పల్ భగాయత్ లో జాగా ఉంది కాబట్టి.. దీనిలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి స్థలం, కావాల్సిన నిధుల విషయాన్ని ఇప్పటికే మీ దృష్టికీ తేవడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా ఈ పనులను కూడా చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ కింద పలు పనులకు రూ.101 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనుల శంకుస్థాపనకు సీఎం రేవంత్‌రెడ్డి ని నియోజకవర్గానికి తీసుకు రావాలని, వారితో కలిసి మీరు ఈ పనులకు శంకుస్థాపన చేయాలని శ్రీధర్‌బాబుగా ను మనస్ఫూర్తిగా కోరుతున్నట్టుగా చెప్పారు. ప్రతి విషయంలోనూ సహకరిస్తూ వస్తున్న.. విప్ పట్నం మహేందర్ రెడ్డి కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అవగాహన సదస్సు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 11 ( తెలంగాణ పత్రిక )ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ మన బాధ్యతలపై అవగాహన సదస్సు లో పాల్గొన్న పంజాల శ్రవణ్ గౌడ్ మంగళవారంఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథి జిల్లా ఎస్పీ గిరిధర్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ఇంచార్జ్ అగిరప్ప ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ కార్యక్రమం నిర్వాహకులు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు శివలింగం మేకల పోచయ్య మాజీ ఎస్ఐ సింగర్ రాజ్ వర్మ గోపగోని రాము గౌడ్ మేడ్చల్ మల్కాజిగిరి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు నితీష్ బాబు పాల్గొన్నారు.

## రామచంద్రరావును పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



రాజేంద్రనగర్ ప్రతినిధి, మార్చి 11, తెలంగాణ పత్రిక..రాజేంద్ర నగర్ నియోకవర్గం మణికొండ మున్సిపాలిటీలో ఎమ్మెల్సీ కవిత మంగళవారం నాడు పర్యటించారు.అల్కాపురి కాలనీ రోడ్ నెంబర్ 25 లో గ్రీన్ స్పెస్ థ హైవ్ అపార్ట్మెంట్ ఏ బ్లాక్ లో నివసించే బి ఆర్ ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గమనించిన ఎమ్మెల్సీ కవిత మంగళవారం నాడు కవిత మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ను పరామర్శించి,యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రామచంద్ర రావుకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉ ంటుందని తెలిపారు.మణికొండ చేరకున్న ఎమ్మెల్సీ కవిత కు మణికొండ బి ఆర్ ఎస్ నేతలు బొక్కెలతో ఘన స్వాగతం పలికారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి ఆందోళన చెందవలసిన పనిలేదని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు.

## ఓవర్ స్పీడ్ తో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి



రాజేంద్రనగర్ ప్రతినిధి, మార్చి 11,తెలంగాణ పత్రిక...రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి మూవీ టవర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిబిఐటి కళాశాలకు చెందిన ఆరు మంది ఇంజనీరింగ్ విద్యార్థులు కారులో మితిమీరిన వేగంతో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొనడంతోకారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కారులో ప్రయాణించిన ఆరు మంది విద్యార్థులు సిబిఐటి కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులుగా పోలీసులు తెలియజేశారు. మితిమీరిన వేగమే వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకుందామని పోలీసులు తెలిపారు.క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.గండిపేట్ కళాశాల నుండి హైదరాబాద్ వెళు తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిపారు.




# బాటసింగారం పండ్ల మార్కెట్ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి...

**-మార్కెట్ అనుమతి లేకుండ ఇతర ప్రాంతాల్లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**-సీపీ కి వినతి పత్రం అందజేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం**

అబ్దుల్లాపూర్ మెట్ మార్చ్ 11 (తెలంగాణ పత్రిక):-అబ్దుల్లాపూర్ మెట్ మండలం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు మంగళవారం ఎల్బీనగర్ లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు,నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సీపీ ని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.అదేవిధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండి పడుతున్నట్లు తెలిపారు.ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ,విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి,సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి,మెగావత్ గణేష్ నాయక్,చెన్ రెడ్డి



రఘుపతిరెడ్డి,దోమలపల్లి అంజయ్య,జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన యునైటెడ్ ఫ్రెండ్స్

ఇబ్రహీంపట్నం మార్చ్ 11 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన సామాగ్రిని యునైటెడ్ ఫ్రెండ్స్ సభ్యులు మంగళవారం అందజేసారు.విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా యునైటెడ్ సభ్యులు కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్,విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు,యునైటెడ్ ఫ్రెండ్స్ కమిటీ సభ్యులు కృష్ణ,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే బండారి , కార్పొరేటర్ జెరిపోతుల జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యట

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 11 ( తెలంగాణ పత్రిక )జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటన. బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి మరియు తదితర అంశాలపై గౌరవ జోనల్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యచరణ చేపడుతామని, ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ సీఈ భాస్కర్ రెడ్డి, ఎస్ ఈ నిత్యానంద, స్పోర్ట్స్ వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, ప్రాజెక్ట్స్ డీఈ ఉ మారాణి, ప్రాజెక్ట్స్ ఈఈ రోహిణీ, ఏఈఈ భరత్ భూషణ్, డీఈ రూప, ఏఈ లింగరావ్, వర్క్ ఇనస్పెక్టర్ శ్రీనివాస్ స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, భానురి రాకేష్, వేణు గౌడ్, వాసుచారి, శ్యామ్, రాజు, సాయి, నరసింహ గౌడ్, కృష్ణ, బాలయ్య గౌడ్, చారి, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పార్కింగ్ స్థలంలో ఛాయ దుకాణం బేకరీ తొలగించాలన్న రామరాజు యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్మార్చి 11 ( తెలంగాణ పత్రిక )చిల్క నగర్ డివిజన్లోని జహీద్ నగర్ లో లో ఉన్న పిస్తా హౌస్ హోటల్ దగ్గర ఉన్న పార్కింగ్ ప్రదేశంలో అనుమతులకు విరుద్ధంగా చాయ్ దుకాణం బేకరీ దుకాణము ను నిర్వహిస్తూ వాహనాలను రోడ్లపై నిలిపివేస్తున్నారు, అలాగే జనవరి 26న సంభవించిన అగ్ని ప్రమాదము రోజున అగ్నిమాపక వాహనము పోవడానికి స్థలము లేక రోడ్డుపైనే అగ్నిమాపక వాహనంను నిలిపి అగ్ని ప్రమాదంలో నివారించారు, కనుక నిబంధనలకు విరుద్ధంగా పెట్టిన చాయి దుకాణం బేకరీ ని తొలగించాలని చట్టబైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం,

# గొడ్డలితో మహిళపై దాడి




మందమర్రి టౌన్ మార్చి 11 (తెలంగాణ పత్రిక)నిందితుని రిమాండుకు తరలింపు మద్యం మత్తులో తాగునీరు ఇవ్వలేదనే సాకుతో కందుల కుమార్ అనే వ్యక్తి పొగిడిరాంబాయి అనే మహిళపై పాశవికంగా గొడ్డలితో దాడి చేసిన సంఘటన పట్టణంలోని పాత సీఎస్పీరోడ్డులో చోటు చేసుకుంది. మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాత సీఎస్పీరోడ్డులో నివాసమున్న కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడు. అప్పటి నుండి ఆర్కే- 5 ఏరియా నస్పూర్ కాలనీకి కుటుంబంతో సహా వెళ్లి అక్కడేఉంటున్నాడు. నాలుగు రోజుల క్రితం పాత సీఎస్పీ రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చాడు,వచ్చి ఇక్కడే మద్యం సేవిస్తూ ఉంటున్నాడు. సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటలప్రాంతంలో అతిగా మద్యం సేవించి సమీపంలోని రాంబాయి ఇంటికి వెళ్లి త్రాగేందుకు నీరుకావాలని అడిగాడు. రాంబాయి కుమారుడు రవికుమార్ తాగేందుకు నీరివ్వగా వాటిని తాగివెళ్లిపోయాడు. మళ్లీ కొంచెం సేపటికి వచ్చి నీరు కావాలని అడిగగా రాంబాయి నీళ్లు లేవనిసమాదానం చెబుతూ ఖాళీ బిందెను చూపించింది. మీరు కావాలనే తాగేందుకు నీరు ఇవ్వడం లేదని బయటకు వెళ్లి గొడ్డలి తీసుకుని వచ్చి దాడికి తెగపడ్డాడు. ఇంట్లోఉన్న రవికుమార్ బయటకు వచ్చే లోపల కుమార్ ఫరారయ్యాడు. సమాచారం పోలీసులకుఅందించగా వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రాంబాయిని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికితరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ తలించారు. రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి నిందితుని కోసం గాలిస్తుండగా మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్దపారిపోవడానికి సిద్ధంగా ఉన్న కుమార్ను అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించినట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన మంచు మోహన్ బాబు, మంచు విష్ణు



**- రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించిన సినీ నటులు**
**- రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చించామని విష్ణు ట్వీట్**
**- చిత్ర పరిశ్రమకు ఆయన చొరవ చూపుతున్నారని కితాబు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు విష్ణు కలిశారు. ముఖ్యమంత్రికి శాలువా కప్పి సన్మానించారు. ముఖ్యమంత్రితో భేటీకి సంబంధించిన ఫొటోలను మంచు విష్ణు తన 'ఎక్స్' ఖాతా వేదికగా పంచుకున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం తమకు లభించిందని మంచు విష్ణు పేర్కొన్నారు. పలు ముఖ్యమైన అంశాలపై ఆయనతో చర్చించడం ఆనందంగా ఉందని రాసుకొచ్చారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆయన చూపిన చొరవకు, నిబద్ధతకు ధన్యవాదాలు అని తెలిపారు.

# సెల్ టవర్‌ను అనుమతించాం - కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 11 ( తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్ లో శివాలయం పక్కన ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వ్యతిరేకిస్తూ బస్తివాసులు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కార్యాలయానికి విచ్చేసి కార్పొరేటర్ గారికి సెల్ టవర్ ఏర్పాటు చేసే దాన్ని వ్యతిరేకిస్తూ సెల్ టవర్ ని అక్రమంగా నిర్మిస్తున్నారని దాని తొలగించాలని వారికి విన్నవించుకోవడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ స్పందిస్తూ వచ్చిన బస్తీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ను కలిసి రాతపూర్వకంగా కమిషనర్కు అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ ని తొలగించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వెంటనే తొలగించాలని లేని పక్షాన డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనే బస్తీ వాసులతో పాటు కూర్చొని నిరసన గా ధర్నా చేస్తానని డిప్యూటీ కమిషనర్కు చెప్పడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు వెంటనే స్పందిస్తూ సెల్ టవర్ నిర్మిస్తున్న వారిని పిలిపించి వారి వద్దనున్న అనుమతి పత్రాలను పరిశీలిస్తానని తెలుపుతూ అదేవిధంగా టౌన్ ప్లానింగ్ వారికి సెల్ టవర్ నిర్మిస్తున్న భవనం యజమానిని వారి దగ్గర ఉన్న భవన నిర్మాణ పర్మిషన్ పత్రాలను తెప్పించి పరిశీలించాల్సిందిగా ఆదేశించడం జరిగింది.అదేవిధంగా సెల్ టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి గనుక లేకుంటే వెంటనే సెల్ టవర్ ని తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా విద్యుత్ అధికారి ఏ డి తో ఫోన్లో మాట్లాడుతూ అనుమతి లేని భవనాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకండి అని తెలుపుతూ సెల్



టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి లేకుంటే వెంటనే విద్యుత్ కనెక్షన్ తొలగించాలని విద్యుత్ అధికారి డిఈ కి ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఎండి షఫీ, ఎండి గౌస్, శ్యామ్,బంటి గౌడ్, బస్తీ వాసులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంపెనీ సెక్రటరీ కోర్స్ తో కెరీర్" ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 11 ( తెలంగాణ పత్రిక )ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో మంగళవారం రోజున కామర్స్ విభాగం వారు కంపెనీ సెక్రటరీ కోర్స్ ద్వారా విద్యార్థులకు లభించే ఉపాధి అవకాశాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నుండి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన కంపెనీ సెక్రటరీ ఇ.ఎస్.పి. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీ సెక్రటరీ (సీఎస్) కోర్సు చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు వృత్తిపరమైన మధ్యవర్తిత్వంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. స్వయం ఉపాధే కాకుండా.. కార్పొరేట్ కంపెనీలు %డ% సంస్థలలో ఉద్యోగాలు,లీగల్ కౌన్సెలర్‌గా,హ్యూమన్ రిసోర్స్ గా, మేనేజర్‌గా, లీగల్ మేనేజర్‌గా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అవగాహన కల్పించారు. కార్యక్రమ సమన్వయ కర్త వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి



డా.సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో న్యాయసలహాదారులుగా, బోధకులుగా పని చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.ఎన్ రాజశ్రీ,



జె.విశ్వనాథ్ కుమార్, డా.ఎస్ యమునా రాణి, డా.వి.చంద్రకళ తదితర అధ్యాపకులు , బి.కాం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ ఇన్స్పెక్టర్స్ ప్రోగ్రాం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 11, తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని తెలంగాణ ప్రదేశ్ పోలీస్ అకాడమీలో అసిస్టెంట్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్స్ ప్రోగ్రాంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఇప్పుడు కొత్తగా 96 మంది ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్లకు శిక్షణ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ రోజుల్లో రోడ్డు రవాణా భద్రత, నియమ నిబంధనలను అరికటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం ఈ శిక్షణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారిస్తూ కాలం మారుతున్న కొద్ది పరిజ్ఞానం కూడా అభివృద్ధి చేయడం కోసం ఈ శిక్షణ ఎంతో అవసరం అని తెలిపారు. ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన



వివిధ అంశాల కోసం 96 మంది ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్లను శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు పలు సూచనలు సూచించారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే బండారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 11 (తెలంగాణ పత్రిక)సర్కిల్ 2 లోని 9,10 వార్డుల లో ని రామంతాపూర్,ఇందిరానగర్, లక్ష్మారెడ్డి కాలనీ, స్వరూప్ నగర్, పద్మావతి కాలనీలో,సత్యానగర్,భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో రూ . 41 కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి శ్రీధర్ బాబు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పాల్గొన్న మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ,మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ , రాంమంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్



రావు, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ





**- రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం.**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 11.బాన్సువాడ నియోజకవర్గంలోని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో కోటగిరి మండలం పలు గ్రామాల లబ్ధిదారులకు 56 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ.... ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ నిధులను మంజూరు చేస్తూ తల్లిదండ్రుల ఆడబిడ్డల పెళ్లిలకు భారం కాకుండా ఉపయోగపడుతుందన్నారు.పే ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాజీ సర్పంచులు పత్తి లక్ష్మణ్ ఎజాజ్ ఖాన్ సహకార సంఘ అధ్యక్షులు సిద్దు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి బర్ల మధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం



**-విలాస్ గాదేవార్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 11:- సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని తెలంగాణ ఉద్యమ నాయకులు,సీనియర్ నాయకులు టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విలాస్ గాదేవార్ అన్నారు. సకలజనుల మద్దతుతో తెలంగాణ రాష్ట్రం సాధించామని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఎందరో మంది ఉద్యమకారులు ధన ప్రాణాలను లెక్కచేయక పోరాటం చేశారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు ముధోల్ నియోజకవర్గం పుస్తకం ఉద్యమకారుల త్యాగాలకు నిదర్శనంగా నిలిచిందని ఆయన అన్నారు.ముధోల్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను పుస్తక రూపంలో తీసుకొని రావడం అభినందనీయం అన్నారు. పుస్తక రూపంలో ఉద్యమకారుల చరిత్ర తీసుకొని రావడానికి ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు ముష్కం రామకృష్ణ గౌడ్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ప్రధాన సంపాదకులు సోమా జనార్దన్ రెడ్డి, సంపాదకులు జాధవ్ పుండలిక్ రావు పాటిల్ సాహసంపాదకులు కదారి దశరథ్, బసవరాజు,పీసర శ్రీనివాస్ గౌడ కృషి అభినందనీయమని అన్నారు. తెలంగాణ కోసం ఎందరో మంది తమ రోజువారి పనులను వదిలివేసి తెలంగాణ పోరాటంలో పాల్గొని అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు . ఇటువంటి త్యాగధనులను భావితరాల వాళ్లకు తెలియజేయటానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగ కారిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- జాతర ఏర్పాట్లు పరిశీలన...ఎస్సై డి.వెంకటేశ్వర్లు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 11:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లను పర్యవేక్షించిన వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. ఈనెల 12 నుండి 14 వరకు జరిగే శ్రీ పార్వతి రామలింగేశ్వర జాతర ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని అన్నారు.వాహనాలు పార్కింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.వారి వెంట దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలి



## . రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





ఏటూరునాగారం(తాడ్వాయి) మార్చి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్. మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రం లో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు. గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పర్యటించాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోటి 50 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న చిల్లీ, పసుపు, మసాలా యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్న ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుందు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డును పరామర్శించి

# సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి

**- ప్రయివేటు సింగరేణి సెక్యూరిటీ గార్డులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సింగరేణి ఎస్ అండ్ పి సి అధికారి శ్రీనివాస్...!- సింగరేణి అధికారులు ఇంట్లో పని చేయని సెక్యూరిటీ గార్డులకు వేధింపులకు గురి చేస్తున్న వైనం- శ్రీనివాస్ మణుగూరు లో జాయిన్ అయిన రోజు నుంచి వేదింపులు తట్టుకోలేక సెక్యూరిటీ గార్డులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారు- తెలంగాణ సింగరేణి సంస్థ సిఎండి ని కలిసి మణుగూరు ప్రయివేట్ సెక్యూరిటీ గార్డులు పైన జరుగుతున్న వేధింపులు పై ఫిర్యాదు చేస్తాను**



పినపాక, మర్చి 11(తెలంగాణ పత్రిక):మణుగూరు ఏరియా సింగరేణి సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న మురళి మ్యాన్ పవర్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వీరబాబును ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ప్రవేట్ సెక్యూరిటీ గార్డుల పట్ల తీరు సరికాదని సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి అన్నారు. ఫిబ్రవరి 26వ తారీఖున బుగ్గ సమీపంలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డుతో రేస్ షెల్టర్ వేసే క్రమంలో వీరబాబు ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికునికి గతంలో ఆపరేషన్ అయిన పొట్ట భాగం పగిలి రక్తం స్రావం అయింది. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ తరలించారు. ఈ సందర్భంగా కర్నే రవి మాట్లాడుతూ ప్రవేట్ సెక్యూరిటీ గార్డులతో విధులు కాకుండా ఇతర పనులు చేయించడం ఏమిటి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇంటిదగ్గర కూడా ఓ ప్రైవేట్ గార్డుతో పనులు చేపించుకుంటూ, అతను మణుగూరు ట్రాన్స్ఫర్ అయిన తన సొంత సామాగ్రి తెప్పించుకోవడానికి టాటా ఐచర్ లో ముగ్గురు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ లను పంపించి సామాగ్రిని తెప్పించడం ఏమిటి సెక్యూరిటీ ఆఫీసర్ను కర్నే రవి ప్రశ్నించాడు. మంగళవారం స్థానిక ఏరియా హాస్పిటల్ లో వీరబాబు ను పరామర్శించీ అతను కోలుకునే వరకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వనదేవతలను దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్



నిలువెత్తు బంగారం సమర్పన.ఏటూరునాగారం(తాడ్వాయి) మార్చి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మంత్రి సీతక్క, శ్రీ సమ్మక్క సారలమ్మ ల ప్రాశస్త్యం గురించీ గవర్నర్ కీ వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి, గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని, గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్లు నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. అయన వెంట రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్, ఏటూరు నాగారం, ఐటీడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా

# తరగతులను జయప్రదం చేయండి

## - పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్నపిలుపు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(తెలంగాణ పత్రిక ): ఈనెల 19 20 తేదీలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంగా రైతాంగ సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాటంలో 4500 మంది అమరులై సువర్ణ అక్షరాలతో లిఖించబడిన ఆ పోరాట చరిత్రకు నేటి తరానికి సాక్షులుగా నిలబడ్డ అమర జీవులు మాజీ ఎంపీ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ సూర్యాపేట జిల్లా ఎర్రజెండా ముద్దుబిడ్డలు కావడం మనకు ఎంతో గర్వకారణం అని అన్నారు. సామాజిక న్యాయం కమ్యూనిస్టుల ఐక్యత కోసం1984 లో ఏర్పడిన ఎం సి పి.ఎం,.ఏం. సిపిఐ, ఎంసిపిఐయు విస్తరించి జనత ప్రజాస్వామ్య విప్లవ సాధనకై పనిచేస్తూ నేడు దేశంలోని 13 రాష్ట్రాలకు విస్తరించి జాతీయ ప్రధాన కార్యదర్శిగాకామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాలకు విస్తరించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ గాధగోని రవి నిత్యం ప్రజా సమస్యలపై పనిచేస్తూ బి.ఎన్ ఓంకార్ కలలుగన్న కమ్యూనిస్టుల ఐక్యత కోసం ఎంసిపిఐయు పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఎం సి పి ఐ యుజిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ ఓంకార్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో శాంతి భద్రతలపై జరిగిన చర్చలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై రెండున్నర గంటలు అనర్గళంగా అసెంబ్లీలో ప్రసంగించిన అసెంబ్లీ టైగర్, పోరాటాల పులిబిడ్డ కామ్రేడ్ భీమిరెడ్డి పాతికేళ్ల పార్లమెంటరీ ఉద్యమ సారథిగా రాష్ట్రపతి అవార్డు అందుకొని సాగునీరు తాగునీరు పేద ప్రజలకు అందించాలని ఆరాటపడి పోరాటం చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదటగా ఏడు కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసి ఆ తర్వాత 9 కమ్యూనిస్టు పార్టీలకు కన్వీనర్ గా వ్యవహరించిన చరిత్ర ఓంకార్ దని ,సామాజిక న్యాయంతో అణగారిన కులాలు, అట్టడుగు వర్గాలు అధికారంలోకి రావాలని లక్ష మందితో సామాజిక న్యాయ సభ జరిపిన చరిత్ర బిఎన్ దని తెలిపారు. రెండు రోజులు జరిగే క్లాసులకు వివిధ కమ్యూనిస్టుల కార్యక్రమం ఏం.సీసిపిఐయు కార్యక్రమం నిబంధనావలి ఎత్తుగడల పందాపై జరిగే ఈ క్లాసులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న జిల్లా కమిటీ సభ్యులు నలుగురి రమేష్ వేముల పెద్ద నరసయ్య, లింగంపల్లి ఓంకార్ మోరపాక ఉగ్రయ్య నూక పంగు వైభవ్, లింగంపల్లి పంచాయతీ రాజ్, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కుర్రారం గ్రామంలో ఎండిపోయిన

# పంటలను పరిశీలించిన సిపిఐ బృందం



యాదాద్రి భువనగిరి జిల్లా పత్రిక (తెలంగాణ పత్రిక) మార్చి 11 రాజపేట మండలం కురారం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం సిపిఐ బృందం పరిశీలించింది. మండల శాఖ కార్యదర్శి చెవుల లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ గ్రామంలో అన్ని బోరు బావులు భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, దాదాపు ఒక్కొక్క రైతుకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టారని లింగం చెప్పారు. ఈ మండలంలో గొలుసుగట్టు చెరువుల ద్వారా చెరువులకు కొండేరు చెరువు రెడ్డి చెరువు సింగారం గ్రామంలో రెడ్డిగూడెం చెరువు ఈ రెండు చెరువుల నింపుకొని ఈ మండలంలో గొలుసుకట్టు చెరువులను నింపితే ఇవాళ రైతులకు ఎంతో మేలు జరిగేదన్నారు. రోజురోజుకు కొన్ని వందల ఎకరాల భూములు ఈ మండలంలో ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే నీళ్లను ఈ మండలానికి తరలించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందా ఐలయ్య పెంటపర్తి రవీందర్ రెడ్డి జూకంటి రజనీకాంత్ నంద వీరేశం రాగుల నరేష్ ఎర్రగుంట సంజీవ జంగా అంజయ్య పాల్గొన్నారు.

# కస్తాల శ్రవణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులుమందా కృష్ణ మాదిగ





హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 11(తెలంగాణ పత్రిక)హుజూర్ నగర్ మాజీ కౌన్సిలర్ కాస్తాల శ్రవణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అన్నారు. పట్టణ కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రావణ్ కుమార్ మరణించిన విషయాన్ని పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ కు చరవాణి ద్వారా సమాచారం తెలియజేయగా ఆంధ్ర ప్రాంతంలోనున్న కృష్ణ మాదిగ నేరుగా అక్కడ నుండి ఈ విషయం తెలిసిన వెంటనే హుజూర్ నగర్ కు చేరుకొని కస్తాల శ్రవణ్ కుమార్ పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రవణ్ కుమార్ మరణం చాలా బాధాకరమని తమ్ముడు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నాడని కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం చాలా విచారకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని డప్పును కొడుతూ పార్థివ దేహం ముందు నడిచారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరు పేద విద్యార్థికి ఆర్థిక

# సాయం చేసిన రాంజీ నాయక్ చౌహాన్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 11 ఉత్తమ విద్యార్థి భూక్య ప్రసాద్ కు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ మంగళవారం ఆర్థిక సాయం చేశారు. పుట్టగూడెం గ్రామం చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ సిద్దిపేట ప్రభుత్వ పాఠశాల చదవుతున్నాడు. తనకు అమ్మ నాన్న చిన్న తనంలో చనిపోయారు. సిద్దిపేటలో హాస్టల్ ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొందుతున్నాడు. ఇటివల జరగిన 9వ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అందులో టైమ్ ట్రాయల్ 6 కిలోమీటర్లు సిల్వర్ మెడల్,మాస్ స్టార్ట్ 10 కిలోమీటర్లు గోల్డ్ మెడల్ సాధించాడు. మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి భూక్య ప్రసాద్ నాయక్ ప్రతినిత్యం వహిస్తున్నాడు. హర్యానా లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటాడని కోచ్ సంజీవ్ తెలిపాడు. అతనికి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో సైక్లింగ్ కి కావాల్సిన సైకిల్ షూస్ జెర్సీ హెల్మెట్ మొత్తం రెండు లక్షల రూపాయల వరకు అవసరమున్నాయి .ప్రసాద్ అనాధ కావడంతో, అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో సాయం చేయాలని రాంజీ నాయక్ కోరుతూ తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం రూ. 5000/- చెసి శాలువాతో సన్మానించి మిఠాయి పంపిణీ చేశారు. దాతలు ఎవరైనా ఉంటే 96400 41237 నెంబర్ కి ఫోన్ పే చేసి మెసేజ్ ప్రసాద్ అని పోస్ట్ చేయాలని రాంజీ నాయక్ కోరారు. ఇలాంటి సమయంలో చేసిన సహాయం తన జీవితంలో ప్రసాదు మర్చిపోలేదని రాంజీ నాయక్ తెలిపారు.

## పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి

# విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- భూపాలపల్లిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ.200 కోట్లు మంజూరు..
- పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ గొప్ప వరం..
- లబ్దిదారులకు 43 చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..
- భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,11 (తెలంగాణ. పత్రిక): పేద, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు మంగళవారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన భూపాలపల్లికి అవకాశం లభించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ. 200 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుందని అన్నారు. కాగా, రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా అక్కడే వసతి కల్పించడానికి గృహ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేయడానికి డిజైన్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు దబ్బేట రమేష్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారు. రూ. 43,04,988 విలువైన కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 43 మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ. 43,04,988/- విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భూపాలపల్లి పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకుల సౌకర్యార్థం నాణ్యమైన భోజనం అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈ తరహా క్యాంటీన్ లను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా మహిళలకు ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం



మఠంపల్లి, మార్చి 11(తెలంగాణ పత్రిక)శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం మట్టపల్లి మహాక్షేత్రం నకు అనుబంధంగా ఉన్న శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంనందు శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారి కళ్యాణం దేవాలయ అర్చకులచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. అలాగే భక్తుల సౌకర్యార్థం రాబోవు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రధాన దేవాలయం వద్ద, ఇతర ప్రదేశములలో చలువ పందిర్లు వేయడం జరిగింది. ఇట్టి విషయమును దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్ కుమార్, మట్టపల్లి రావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ లు ఉన్నారు.

## కస్తాల శ్రవణ్ కుమార్ మరణం పట్టణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు :మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి,మార్చి 11(తెలంగాణ పత్రిక):హుజూర్నగర్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కాస్తాల శ్రవణ్ కుమార్, నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి కి గురయ్యారు. ఆయన హుజూర్నగర్ చేరుకొని కస్తాల శ్రవణ్ కుమార్ పార్థివ దేహంపై మూడు రంగుల జెండా ఉంచి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ శ్రవణ్ కుమార్ మరణం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న రోజుల్లో ఆయన పార్టీకి అండగా ఉంటూ కార్యకర్తలకు వెన్నంటే ఉండి ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశారని మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి ఈరోజు మనకు దూరం అవటం చాలా బాధాకరమని అన్నారు. మరియు కస్తాల శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా శ్రవణ్ కుమార్ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు బంధుమిత్రులు స్నేహితులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 11 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్, మీడియాతో మాట్లాడుతూ. యాదాద్రి భువనగిరి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజా నాయకులు,ప్రజా సేవకులు, ఉట్కూరు అశోక్ గౌడు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 11 మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవము జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపు, మహిళా సంఘాల ద్వారా సాధించిన ప్రగతి,బ్యాంక్ స్త్రీనిధి ద్వారా తీసుకున్న లోను తిరిగి చెల్లించుట , మొదలగు అంశాలలో యాదాద్రి జిల్లా ముందంజలో ఉందన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో ముందు ఉంటున్నారని



తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డిజిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి ,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక,అదనపు జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి శ్రీనివాస్ ,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ లు,స్త్రీనిది సిబ్బంది, జిల్లాలోని మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు కోశాధికారులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 11 . యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి ,మీడియాతో మాట్లాడుతూ. యాదాద్రి భువనగిరి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజా నాయకులు,ప్రజా సేవకులు, ఉట్కూరు అశోక్ గౌడు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు.

## పెన్ పహాడ్ మండలంలో వరి పొలాలను పరిశీలించినజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(తెలంగాణ పత్రిక ): సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం ధర్మాపురం,మేగ్య తండ , భక్తళాపురం గ్రామాలలో ఎస్ ఆర్ ఎస్ పి కాలువ ద్వారా సాగు చేస్తున్న వరి పొలాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూక్యా క్రాంతి అనే రైతు పొలం లోకి దిగి వరి పంటను పరిశీలించారు. సాగు నీటి లభ్యత, బోర్ బావుల ద్వారా ఎంత మేర సాగు అవుతుందో క్షేత్ర స్థాయి లో పరిశీలన చేశారు. బోర్ బావులలో నీరు సరిపోతుందా, ఇంకా ఎన్ని రోజులు నీరు సరఫరా చేస్తే పంట చేతికి వస్తుందని రైతులను అడగగా బోర్లలో నీరు అడుగు అంటిందని ఇంకా 20 రోజులు కాల్వ ద్వారా సాగు నీరు వచ్చేలా చూస్తే బోర్లలో నీరు ఉంటుందని పంట కూడా చేతికి వస్తుందని నీరు వచ్చేలా చూడాలని రైతులు కలెక్టర్ కి విన్నవించారు. రబీ సీజన్ లో వరి కాకుండా నీరు తక్కువ తీసుకునే పంటలను వేసుకునేలా రైతులలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ లాలు, ఇరిగేషన్ ఎఈ లింగయ్య, ఎఓ అనిల్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



తుర్కపల్లి, మార్చ్ 11 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని అలరించింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాలతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాసు లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, తల్లిదండ్రులను కోరారు మండలంలోని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు చదువులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని రూపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, సత్యం ,స్వరూప రాణి ,మంజుష రాణి, పి ఆర్ టి యు అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జన్నెపల్లి అరుణ ,ఉపాధ్యాయులు రాధిక, మీనాదేవి, రజియా సుల్తానా, రాజశేఖర్, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 11. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ. యాదాద్రి భువనగిరి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజా నాయకులు,ప్రజా సేవకులు, ఉట్కూరు అశోక్ గౌడు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు.




# పనికి మాలిన పనులతో పరువు మాయం!

కరీంనగర్,:దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీసులకు ఓ మంచి పేరుంది. డిసిప్లేన్‌తో పాటు.. కేసుల ఇన్వెస్టిగేషన్‌లో తెలంగాణ పోలీసులు ఫాలో అయ్యే టెక్నిక్స్‌కు మంచి పేరుంది. అంతేకాదు ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీని వాడటంలో తెలంగాణ పోలీసులకు సాటీ ఎవరూ రారు అనేది నేషనల్ వైడ్ టాక్. కానీ.. ఇంతటి మంచి పేరు క్రమక్రమంగా మసకబారుతుంది. కొందరు అధికారులు చేసే పనికిమాలిన పనులు.. ఖాకీల పరువు తీస్తున్నాయి. అవసరం లేని విషయాలు తలదూరుస్తున్నారు. అవినీతి మరకలు అంటించుకుంటున్నారుకాంగ్రెస్ సర్కార్ వచ్చాక యాంటీ కరప్షన్ బ్యూరోకు ఫుల్ పవర్స్ వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు జూలు విదిల్చినట్టు వ్యవహరిస్తున్నారు.

ఒక్కో డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలను డేగ కన్నుతో గమనిస్తూ.. టైమ్ చూసి ఒక్కో అవినీతి అధికారికి చుక్కలు చూపిస్తున్నారు. దురదృష్టం ఏంటంటే.. ఇలా లంచాలు తీసుకుంటూ అడ్డంగా బుక్కవుతున్న వారిలో పోలీసులు కూడా ఉంటున్నారు. ఇలా పట్టుబడ్డ వారిలో ఎస్సై నుంచి ఉన్నతాధికారుల వరకు ఉన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతూ సస్పెండ్ అవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. నిజానికి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతి అనేది చాలా రోజులుగా ఉన్న విషయమే. కానీ ఈ మధ్యే ఇది విపరీతంగా పెరిగిపోయింది. భూ వివాదాల్లో కూడా తలదూర్చే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఇంకా దారుణమైన విషయమేంటంటే.. అవినీతి స్థాయిని దాటి అత్యాచారాలు చేసే స్థాయికి దిగజారారు కొందరు పోలీసులు. దీనికి సరైన ఉదాహరణ కాళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్సై భవానీ సేన్ ఉదంతం. ఏకంగా తన పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఓ మహిళా అధికారిపై ఈ దారుణానికి ఒడి గట్టాడు. అయితే ఆ తర్వాత సీఎం రేవంత్ సీరియస్ అవ్వడం, డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ జరగడం, ఉద్యోగం ఊడటం అన్నీ వెంటవెంటనే జరిగిపోయాయి.

కానీ ఈ ఘటన మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కే ఓమాయని మచ్చ. కింది స్థాయి అధికారులు ఇలా ఉంటే.. ఇక ఉన్నతస్థాయి అధికారుల పరిస్థితి మరోలా ఉంది. కొందరు ఎస్పీల తీరు తీవ్ర వివాదస్పదమవుతోంది. విధుల నిర్వహణను గాలికి వదిలేసి.. సొంత పనులపై ఫోకస్ పెడుతున్నారని తెలుస్తోంది. ఉన్నతస్థాయి అధికారుల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక భయంతో పనిచేయాల్సిన అధికారులు ఎలా పనులు చేస్తారు ? అందుకే చాలా మంది కిందిస్థాయి అధికారులు ఎస్పీ, కమిషనర్లను కూడా లెక్కచేయడం లేదు. అయితే దీనికి పొలిటికల్ లింక్స్ కూడా ఓ కారణమని చెప్పాలి.

అసలు ఎంక్వైరీలు జరగవు.. ఒకవేళ జరిగినా తమను నేతలు ఆదుకుంటారన్న ధీమా వారిలో కనిపిస్తుంది. కొన్ని ఎగ్జాంపుల్స్ చూద్దాం. నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు పోలీస్ స్టేషన్ గుర్తుందా ? భూ వివాదంలో దాయాదుల దాడిలో ఓ వ్యక్తి మరణించాడు. అంతకుముందు తమను కొట్టి చంపుతున్నారు.. కాపాడండి అంటూ డయల్ 100కు ఫోన్ చేసినా.. స్థానిక ఎస్సై స్పందించలేదు. దీనికి మూల్యం ఆ బాధితుడి మరణం. ఆ తర్వాత సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయ్యారునిజానికి ఆయనపై గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి. ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదు. చర్యలు తీసుకోకపోగా.. 1500 స్కామ్ జరిగిన ఓ రియల్ ఎస్టేట్ వ్యవహార కేసును ఆయనకే అప్పగించారు.

## అటెండర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

తుర్కపల్లి, మార్చ్ 11 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు అటెండర్ పోస్ట్ ఖాళీని అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు మండలంకు సంబంధించిన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి వి మాలతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ అటెండర్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాల లోపు మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు ఈనెల 11 నుండి 13వ తేదీ సాయంత్రం వరకు తగిన ధ్రువీకరణ తత్రాలను జతపరచి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అందజేయాలని కోరారు.

# సాగు నీటి కోసం రమణన్న పోరుబాట..!

- -ఇక్కడి వారు రైతులు కారా..అక్కడి వారే రైతులా..?
- -చలివాగు ప్రాజెక్టులో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చూడాలి
- -ఇక్కడి రైతులను కాదని ధర్మసాగర్ కు నీటిని పంపు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు
- -అసమర్ధ ప్రభుత్వం నెల రోజుల పాటు చలివాగులోకి నీటిని పంపింగ్ చేయకపోవడం వల్లే సమస్య
- - రైతుల సమస్యపై రాజకీయం చేయడం మాకు అవసరం లేదు..!
- -కానీ రైతుకి అన్యాయం జరిగితే మాత్రం ఉద్యమం చేయడానికి సిద్ధం..!
- -చలివాగు పంపు హౌస్ వద్ద ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి11:(తెలంగాణ పత్రిక)కచంలో కూడున్న తినలేని పరిస్థితి అన్నట్లు, ధర్మసాగర్ వరకు మాత్రమే నీటిని పంపు చేయడం వలన చలివాగు ప్రాజెక్ట్ చేరువలో ఉన్న ఇక్కడి రైతులకు సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను చూసి రైతన్నలు దిగ్భ్రాంతి చెంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న కనీసం కనికరం చూపించని ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై మంగళవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన పంపు హౌస్ సీఈ అశోక్ కుమార్ కు ప్రాజెక్ట్ వద్ద నుండి ఫోన్ చేసి చలివాగు ప్రాజెక్ట్ లో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు చేపట్టి ఇటు చలివాగు ఆయకట్టు వెంట పండే పంట పొలాలకు సాగు నీరు విడుదల చేసిన తరువాతే పైకి ధర్మసాగర్ కి నీటిని పంపిణీ చేయాలని, అలా కాదని ఇక్కడి వారు రైతులు కాదన్నట్లు..వారే రైతులు అన్నట్లు..ఇక్కడి పంట పొలాలను ఎండబెట్టి పైకి నీటిని తీసుకెళ్ళాలని చూస్తే..చూస్తూ ఊరుకునేది లేదని పంపు మోటార్లు బంధు పెడతామని హెచ్చరించారు. ప్రస్తుతం పది అడుగుల నీటిమట్టం మాత్రమే ఉందన్నారు. నెల రోజుల పాటు చలివాగు ప్రాజెక్ట్ లోకి నీటిని విడుదల బంధు పెట్టడం వల్లే ఈ సమస్య ఏర్పడిందన్నారు. మా డిమాండ్ ఒక్కటే ఇక్కడి రైతులకు సాగు, తాగు నీటిని విడుదల చేసిన తరువాత కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకొని తరువాత పైకి నీటిని పంపు చేయాలన్నారు. నీటి మట్టం పెరిగే వరకు మోటార్లు బంధు పెట్టాలని డిమాండ్ చేశారు. అన్నపూర్ణ రాష్ట్రంగా ఉన్న నా తెలంగాణ రాష్ట్రాన్ని అనాలోచిత పరిపాలన అసమర్ధత వల్ల, చేతకానితనం వల్ల ఈ రోజు రైతులు ఎంతో ఆందోళనతో తీవ్రమైన నిరాశ నిస్పృహల మధ్యన ఉన్నారని, అందుకే ఈ రోజు రైతుల పక్షాన, ప్రజల పక్షాన చలివాగు ప్రాజెక్టు వద్ద ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అనాలోచిత పరిపాలన అని ఎందుకు అన్నామంటే జనవరి నెలలో దాదాపు నెల రోజుల పాటు చలివాగు ప్రాజెక్ట్ లోకి నీటి పంపిణీ జరగలేదు ఎందుకు జరగలేదు అంటే కాంట్రాక్టర్ కి ఇవ్వాల్సిన 4 నుండి 5 కోట్ల రూపాయల బిల్లులు ఇవ్వకపోవడంతో వారు స్పందించకపోవడం వలన అక్కడి వర్కర్స్ జీతాలు ఇవ్వకపోవడం వల్ల పంపింగ్ బంధు చేయడంతో ఈ సమస్య ఏర్పడిందన్నారు. రైతులకు సంబంధించిన విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇక్కడుండేటట్టువంటి స్థానిక ఎమ్మెల్యే అసమర్ధత చాలా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నేను ఎంఎల్ఏగా అధికార పక్షంలో ఉన్నప్పుడు, నాకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ వచ్చినప్పటికీ నేను ఎమ్మెల్యేగా ఒక్కటే చెప్పిన నా రైతుల పంట పొలాలు బంధు పెట్టి పైకి నీటిని పంపు చేయలేనని ఖరాఖండిగా చెప్పి ఆ రోజు చలివాగు పంపు మోటార్లు బంధు పెట్టి చలివాగు ఆయకట్టు పొలాలకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఈ రోజు ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం, పైనుండే పొలాలకు నీళ్లు పోతాయి. ఇక్కడి పంట పొలాలు ఎండగొడితే మాత్రం ఎకరాకు రూ.50000/- నష్ట పరిహారం ఈ ప్రభుత్వం బేషరతుగా ఇవ్వకపోతే మాత్రం ఖచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు. దీక్ష చేస్తూ ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఇరిగేషన్ ఈఈ ఇక్కడికి వచ్చి 6 రోజుల లోపుల 15 అడుగుల నీటిమట్టం తీసుకొస్తామని హామీనిచ్చారని, ఒకవేళ కనుక 15 అడుగుల నీటిమట్టం రాకుండా ఇక్కడి పంట పొలాలు ఎండగొడితే మాత్రం రైతుల పక్షాన ఉద్యమం చేస్తామన్నారు. అవసరం అయితే మేమే తాళాలు పగలగొట్టి, మోటార్లు బంధు పెడతామని హెచ్చరించారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారం రోజులకు ఒక్కసారి చలివాగు నీటిమట్టంపై అధికారులతో మాట్లాడి నీటి మట్టం తగ్గితే మోటార్లు బంధు పెట్టించి నీటి మట్టం పెరిగిన తరువాత పంపింగ్ చేయమని అధికారులకు చెప్పేది వాళ్ళు కూడా అదే విధంగా సహకరించేవారన్నారు. కానీ ఈ రోజు ఇక్కడ పర్యవేక్షణ లోపమా, నాయకత్వ లోపమా, చేతకాని తనమో తెలియదు కానీ ఈ రోజు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మాకే ఉద్దేశ్యం లేదు, రైతుల సమస్యలపై రాజకీయం చేసే అవసరం లేదన్నారు. రైతుల పంట పొలాలు ఎండిపోకుండా, చలివాగు ఆయకట్టు వెంట చిట్యాల, రేగొండ, మొగుళ్ళపల్లి, టేకుమట్ల వరకు వారి పంట పొట్ట దశలో ఉందని, అందరూ కూడా రైతులేనని, ఇక్కడి పరిస్థితి అర్థం చేసుకొని చలివాగు తూము ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. డిబిఎం 38 ద్వారా రావలసిన నీటి యొక్క వాటా మాకు రావడం లేదని, పైనున్న వారే ఎక్కువ వాడుకోవడం వల్ల మాకు అన్యాయం జరుగుతుందన్నారు. డిబిఎం 38 ద్వారా గొరికొత్తపల్లి వరకే సాగునీరు వస్తుందన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు పర్యవేక్షణ పెట్టి పోలీసు అధికారులు, మా ప్రజాప్రతినిధుల సహాయంతో చిట్యాల, టేకుమట్ల వరకు నీటిని తీసుకెళ్ళి చిన్న చిన్న చెరువులని నింపి మత్తడి స్థాయి వరకు తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట, గొరికొత్తపల్లి, రేగొండ, చిట్యాల, మొగుళ్ళపల్లి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి జాతర ఏర్పాట్లు పరిశీలన ...ఎస్సై డి.వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 11:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లను పర్యవేక్షించిన వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. ఈనెల 12 నుండి 14 వరకు జరిగే శ్రీ పార్వతి రామలింగేశ్వర జాతర ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని అన్నారు.వాహనాలు పార్కింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.వారి వెంట దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు మార్చి 11: ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీకాలువలో కారు పడి సోమారపు ప్రవీణ్, ఆయన కూతురు కుమారుడు కన్నుమూయడంతో ఎమ్మెల్యే మురళి నాయక్ మంగళవారం వారి కుటుంబాన్ని పరామచించారు. స్వర్గస్తులైన వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రవీణ్ తో పాటు చిన్నారులు అర్ధాంతరంగా స్వర్గస్తులు కావడం కలచివేసిందని విచారం వ్యక్తం చేశారు. అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు ధైర్యవచనాలు చెప్పి ఓదార్చే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,నాయకులు వెలిశాల దేవేందర్ రావు, కూరపాటి వెంకటేశ్వర్లు,దేగల వెంకన్న,గండు వీరన్న, వెంకటరెడ్డి,కొయ్యడి కేదారి,శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం వడదెబ్బ గురికాకుండా చూసుకోవాలి



వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 10.బొమ్మనపల్లి గ్రామంలో మాతా శిశు సంరక్షణ వైద్యాధికారినీ యోహిత, ప్రగల్లపల్లిపల్లె దవాఖాన వైద్యాధికారిని గ్యానస,స్టాఫ్ నర్స్ అనూష బొమ్మనపల్లి గ్రామంలో ఎండాకాలంలో వడదెబ్బ గురికాకుండా చూసుకోవాలని, గ్రామంలో గర్భవతులను పరీక్షించి వయసు పైబడిన వారిని ఇంటి వద్దకెళ్లి వైద్య పరీక్షలు చేసి మధుమేహం,రక్త పోటు ఉన్నవారు తప్పనిసరిగా నెలసరి మందులు వాడాలని గ్రామంలో ఆశా కార్యకర్త ద్వారా మీకు మందుల అంది స్తామని వైద్యాధికారులు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాతా శివ సంరక్షణ వైద్యాధికారి యోహిత,పల్లె దవాఖాన వైద్య అధికారి గ్యానస, స్టాఫ్ నర్స్ అనూష గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## బాల రాజ్ యాదవ్ కు సన్మానం చేసిన బూరుమడ్ల యాదవ సంఘం సభ్యులు

వర్ధన్నపేట, మార్చి 11 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలంలోని బూరుమడ్ల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న పట్నాలను నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ చీఫ్ గోట్ ఫెడరేషన్ ఎక్స్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ హాజరైనారు. బాలరాజు యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరు బాధ్యులు కావాలని అన్నారు. టిఆర్ఎస్ పాలనలోని యాదవులకు ప్రత్యేకమైన గుర్తింపుని ఇచ్చారని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో మళ్ళీ కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.బూర్గుమడ్ల గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు దూదిమెట్ల కుమార్ యాదవ్ వేల్పుల శ్రీను పెద్దబోయిన వెంకన్న మాడెం కుమార్ శ్రీనివాస్ యాకయ్య వెంకన్న నాగరాజు కలిసి శాలువాతో సన్మానించారు.



## పంచాయతీ కార్యదర్శి అనుమతితోనే ఇసుక రవాణా చేయాలి

## ఈనెల 31 తేదీ వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకోవాలి

### నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి: ప్రత్యేక అధికారిణి శాంతి నిర్మల

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 11 :యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారిణి శాంతి నిర్మల రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూసుకోవాలని గ్రామాలలో సంబంధిత గ్రామపం చాయతీ కార్యదర్శి అనుమతి ఉంటేనే ఇసుక అనుమతి ఇవ్వాలని ఇం చార్జ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు కి తెలిపారు. అదేవిధంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు మార్చి 31 తేదీ లోపు ఎల్. ఆర్ ఎస్ రుసుము చెల్లించిన వారికి 25% సబ్సిడీ వర్తిస్తుందని పంచాయతీ కార్యదర్శులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారిణి తెలిపారు.అలాగే తాగునీటి సమస్య రాకుండా గ్రామాలలో పబ్లిక్ లేదా ప్రైవేట్ బోర్లను అద్దెకు



తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ ని, గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో నాగవేణి ,ఇంచార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీఓ ఆవుల కిషన్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక జిల్లాస్థాయి ఉత్తమ మహిళ అవార్డు అందుకున్న బి పొడెం స్వరూప

వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 10. ఎటునాగారం కేంద్రంలో జడ్పీ హైస్కూల్ లో జన విజ్ఞాన వేదిక ద్వారా ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా, జన విజ్ఞాన వేదిక జిల్లాస్థాయి ద్వారా ఏర్పాటు చేసిన ఉత్తమ మహిళా అవార్డు ప్రధానోత్సావం భాగంగా వాజేడు మండలంలో ఎక్కడో మారుమూల ప్రాంతమైన. ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయపడుతూ,ప్రభుత్వ పథకాలను గుర్తించి చెప్పటం, ప్రజలకు ఉచిత సేవలందిస్త, శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన కాఫేడు స్వచ్ఛంద సంస్థ లో యానిమేటర్గా కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తూ పేద ప్రజ లకు సహాయకురాలుగా సేవలందిస్తూ. ఆమెను గుర్తించి జెవివి బృందం వాళ్లు జిల్లా స్థాయి ఉత్తమ మహిళా గా అవార్డు ఇవ్వటం జరిగింది. నాకు జిల్లాస్థాయి ఉత్తమ మహిళ అవార్డు ఇచ్చినందుకు, జన విజ్ఞాన వేదిక బృందానికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



## రైతులు ఎవరు అందులోన చెందవద్దు

# సాగు చేసే ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తాం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



వర్ధన్నపేట,మార్చి 11 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండల కేంద్రంలోని 0.2 పర్వతగిరి రిజర్వాయర్ క్రింద ఉన్న ఆయకట్టు రైతులు నీళ్లు అందడం లేదు రైతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వారు వెంటనే స్పందించి రిజర్వాయర్ సందర్శించి ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు వేసిన పంట పొలాలకు నీళ్ళు అందించలేక జాప్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులను మందలించి సంబంధితఉన్నతాధికారులతో మరియు కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి రైతులు ఎవరు ఆందోళన చెందువద్దు త్వరలోనే 0.2 టిఎంసిలో పర్వతగిరి రిజర్వాయర్లు ద్వారా నీళ్ళు అందించే విధంగా సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ఈఎంసి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్ నాయక్, మండల గ్రామ స్థాయి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ తీరుపై సిపిఎం నిరసన..




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 11: రైతు భరోసా,మహిళల ఆత్మీయ భరోసా తదితర పథకాలు వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ.2500,ఆత్మీయ భరోసా లో ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పి ఏడాది గడిచిన అతి గతి లేదని విమర్శించారు. వెంటనే అమలు చేయకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.పెరుమాండ్ల బాబు గౌడ్,తోటనరసయ్య,బత్తిని వెంకన్న బిక్షపతి పుల్లయ్య తోట శ్రీను ఎల్లయ్య యాకోబు తోట యాకయ్య పాల్గొన్నారు.

## ఆర్డీఎఫ్ కల్లెడ లో కంప్యూటర్ శిక్షణ శిబిరం



వర్ధన్నపేట, మార్చి 11 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండల మహిళలకు, విద్యార్థులకు వేసవి సెలవులలో ఆర్ డి ఎఫ్ వనిత అచ్యుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ పై అవగాహన మరియు టాలీ లో శిక్షణ ఇవ్వబడును కోర్సు వ్యవధి 45 రోజులు. కోర్సు ప్రారంభ తేదీ 20 మార్చ్ 2025 ప్రతిరోజు రెండు గంటల సమయం24 గంటల ఇంటర్నెట్ సదుపాయం1 గంట క్లాస్ మరియు 1గంట ప్రాక్టీస్ఆసక్తిగల మహిళలు, గృహిణిలు, విద్యార్థులు కళాశాల కు విచ్చేసి మీ పేరుని నమోదు చేసుకోవాల్సిందిగా ఆర్ డి ఎఫ్ వనిత అచ్యుతాపాయ్ విద్యాలయ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు సంప్రదించవలసిన నెంబరు9490379775-9494921759

## పది'ఎగ్జామ్ సెంటర్ల లో ఎంఇఒ ఆరా..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 11:10వ,తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుంచి జరగనున్న దృష్ట్యా సంబంధిత ఎగ్జామ్స్ సెంటర్లు గౌట్ హైస్కూల్, మోడల్ స్కూల్ లను ఎంఈఓ రాందాస్ మంగళవారం విజిట్ చేశారు.కేంద్రాలలో అందించాల్సిన వసతులపై ఆరా తీశారు.పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా సమాధానాలు రాయాలని సూచించారు.మండలంలోని 9 హై స్కూల్స్ నుంచి 358 మంది టెన్త్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వీరికి సరైన ఏర్పాట్లు చేసేందుకు ఇప్పటికే ఆయా పాఠశాలల హెచ్ఎంలు కసరత్తు చేశారని మిగిలిన వాటిని సమకూర్చుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జీవన్ కుమార్,జి ఉపేందర్ రావు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

## జి డబ్ల్యు ఎం సి మాజి కార్పొరేటర్ బోడ డిన్నా



వర్ధన్నపేట, మార్చి 11 (తెలంగాణ పత్రిక): విద్యార్థులు కష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జి డబ్ల్యూ ఎం సి మాజి కార్పొరేటర్ మరియు ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ ఇన్చార్జి బోడ డిన్నా అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ నాయకులు గారే జయరాజ్ ఆద్వర్యం లో పదవతరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదు అని అమ్మాయిలు ఆత్మవిశ్వాసం తో జీవితం లో ముందుకెళ్లాలని అన్నారు. పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు లు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష సమయం సమీపిస్తునందున ఆందోళన కు, ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా మాట్లాడుతూ మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పదవతరగతి విద్యార్థులను కోరారు. స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, వరంగల్ జిల్లా నాయకులు తేజస్విని, జోనల్ నాయకులు యకయ్య, బానోత్ రమేష్, రాహుల్, తదీతరులు పాల్గోన్నారు.

# కొత్తగూడలో ఎలాంటి సమాచారం లేకుండా!

# ఇల్లందు ఎమ్మెల్యే పర్యటన దేనికి అర్థం?

## కోరం కనకయ్య పర్యటనను ఖండించిన

## కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకర బోయిన మొగిలి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, కొత్తగూడ లో 11 మార్చి, 2025 నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ, ములుగు అసెంబ్లీ శాసన సభ్యురాలు, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి (అనసూయ) సీతక్క ఆదేశాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా కొత్తగూడలో పర్యటన చేశారు. వారు పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీకి ఏలాంటి సంబంధం లేకుండా, పార్టీకి సంబంధం లేని వ్యక్తులతో ప్రతిపక్ష పార్టీ నాయకులతో పర్యటించిన విధానాన్ని తీవ్రంగా ఖండించిన, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి. దీనికి కోరం కనకయ్య ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి కి, రాష్ట్ర అధిష్టానానికి అధికారికంగా తెలియజేస్తామని తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు

# రెండు పంటలకు సాగునీరు అందిస్తాం



ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య: పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు,కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల మండలాల రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందించడమే మా ధ్యేయమని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మీడియా సమావేశంలో అన్నారు. వరంగల్ జిల్లా, కానాపురం మండలం పాకాల చెరువు కు, దేవాదుల ద్వారా నీరు వస్తుందని అట్టనీరును లిఫ్ట్ ద్వారా కొత్తగూడెం మండల మీదుగా, గంగారం మండలంలోని పుట్టల భూపతి గ్రామం సమీపంలో ఉన్న, పంది పంపుల వాగు నుండి బయ్యారం చెరువుకు, అక్కడి నుండి గార్ల మండలం లోని ప్రజలందరికీ తాగు, సాగునీటిని అందించేందుకు కృషి చేస్తామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అయి, మంత్రి పదవి పొందినప్పటికీ ఏజెన్సీ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించలేని దుస్థితి నెలకొని ఉందని దుయ్యబట్టారు. పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజలను ఏమాత్రం పట్టించుకోని నాయకులు. ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతలు ప్రభుత్వం అని ఈ ప్రాంతంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతామని, మీడియా సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.

# విద్యా రంగానికి కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుంది

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



పినపాక, మర్చి 11(తెలంగాణ పత్రిక):విద్యారంగానికి సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పినపాక మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం అన్నారు. మంగళవారం పిరపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులకు వచ్చిన సంవత్సరంలోపే 50వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలు విద్యా రంగానికి కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో నియోజకవర్గానికి నవోదయ పాఠశాల , ఇంటిగ్రేటెడ్ కళాశాల సైతం వచ్చిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే పాయం పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాంబ, లక్ష్మణ్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు

# సిమెంటు పరిశ్రమను అడ్డుకుంటాం



భువనగిరి: ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోబోమని, తరిమికొడతామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. రామన్నపేటలో నెలకొల్పుతున్న సిమెంటు ఫ్యాక్టరీని రద్దు చేయాలనే డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ప్రాణాలైన అర్పించి అంబుజా సిమెంటు ఫ్యాక్టరీని ఆపేస్తా మని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసే వ రకు తిరుగుబాటు చేస్తామని అన్నారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లా డుతూ రామన్నపేట పరిధిలో డ్రైపోర్టు ఏర్పాటు చేస్తామని పలువురు రైతుల వద్ద గతంలో సుమారు 360 ఎకరాల భూమిని కొను గోలు చేసి నేడు ఆ రైతుల ప్రాణాలను మింగే పరిశ్రమ నిర్మిస్తామం టే ఊరుకోబోమన్నారు. వ్యవసాయం, కులవృత్తులపై ఆధారపడిన ప్రజలకు పరిశ్రమ ఏర్పాటుతో గాలి, నీరు కాలుష్యకారంగా మారి వ్యవసాయం జరగక ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఉపాధి కోల్పోయి ప్రజలు వలసలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. జనావాసాలకు దూరంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా ఎటూ చుట్టు రెండు కిలో మీటర్ల పరిధిలో ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దయతో భూముల దరలు పెరిగితే రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో మంది ఉపాధి దొరికిందని అన్నారు. ఫ్యాక్టరీని నిలుపుదల చేయకుంటే తిరుగుబాటు చేస్తామని జైలుకైనా వెళతామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనివ్వబోమని హెచ్చరించారు. ప్రజాఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామన్నారు. భువనగిరి మునిసిపల్ మాజీ చైర్మన ఎనబో యిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యద ర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, నర్సింహ, నాకోటి నగేశ, మల్లేశం, దయాకర్, బొక్క మాధ వరెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణను రాజకీయాల కతీతంగా వ్యతిరేకించి కాలుష్య పరిశ్రమను పారదోలాలని అఖిలపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. రామన్నపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ మూలంగా రామన్నపేట పర్యావరణ ప్రజారోగ్యం దెబ్బతిని భవిష్యత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. మండల ప్రజలంతా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమించా లన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్ల అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ.రేహన, అఖిలపక్ష నాయకులు పల్లపు దుర్గయ్య, ఊట్కూరి నరసింహ, బొడ్డుపల్లి వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ.ఫజల్‌బేగ్, జమీరుద్దీన, నకిరెకంటి నరేందర్, గూనిరాజు, హనుమంతు, గొరిగె సోములు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు వినతి పత్రం అందజేసిన మొక్కజొన్న రైతులు

## విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి సూచించిన గవర్నర్..



నూగుర్ వెంకటాపురం తెలంగాణ పత్రిక) మర్చి 11 ములుగు జిల్లా :ప్రభుత్వం, అధికారులు తమ విధులు సరిగా నిర్వర్తించక పోవడం కారణంగానే అనుమతులు లేని విదేశీ విత్తన కంపెనీలు అన్నదాతలను మోసం చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు . మంగళవారం నర్సింహా మూర్తి మొక్కజొన్న రైతుల తో పాటు వెళ్లి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కొండపర్తి గ్రామం లో కలిసి వినతిపత్రం అందజేశారు. కొండపర్తి ఆదివాసీ గ్రామాన్ని దత్త తీసుకునే సందర్భంగా మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ గ్రామానికి వచ్చారు. బహుళజాతి విదేశీ విత్తన మొక్కజొన్న కంపెనీలు మారు మూల ఏజెన్సీ గ్రామాలను ఎంచుకొని రైతుల చేత గుట్టు చప్పుడు కాకుండా సాగు చేపిస్తున్నారని గవర్నర్ కు తెలిపారు. గుడవర్తి నర్సింహా మూర్తి, మన్యం సురేష్, దనపనేని నాగరాజు, తన్నీరు రాంబాబు లు ఆర్గనైజర్లు గా వ్యవహారిస్తూ కంపెనీలను ఏజెన్సీ ప్రాంతానికి తీసుకొచ్చి రైతులను కోట్ల రూపాయల మేరకు మోసం చేస్తున్నారని రైతులు అన్నారు. అధిక దిగుబడులు వస్తాయని, ధరలు అధికంగా ఇస్తామని ఒప్పంద వ్యవసాయం అని మోసం చేస్తున్నారని వివరించారు. పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఆర్గనైజర్లు, కంపెనీలు ముందుకు రావడం లేదన్నారు. రైతులకు ఒప్పంద వ్యవసాయం అని చెప్పి ఎటువంటి ఒప్పంద పత్రాలు ఇవ్వలేదని రైతులు గవర్నర్ ముందు వాపోయారు. కంపెనీ టన్నుకు కల్పించే మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదన్నారు. కంపెనీ ఇచ్చే వాస్తవ ధర ఆర్గనైజర్లు రైతులకు ఇవ్వడం లేదన్నారు. దీనితో రైతులు లక్షల రూపాయలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని తెలియపర్చారు. నష్టపరిహారం ఇవ్వమని ఆర్గనైజర్లను అడిగితె అప్పులు కట్టమని బెదిరిస్తున్నట్లు గవర్నర్ దృష్టి కి తీసుకెళ్లారు. ముందుగా ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని వినతిపత్రం లో పేరకున్నట్లు రైతులు తెలిపారు.మొక్కజొన చేనులో పని చేసిన కూలీలకు, పొట్టలు తిన్న రైతులకు పక్షవాతం వచ్చి మంచం పట్టినారని అన్నారు. జన్యు మార్పిడి విత్తనాల సాగు చేస్తూ ఉన్నట్టు రైతులు అనుమానం వ్యక్తం చేసారు.సమగ్ర విచారణ చేపట్టి రైతులను మోసం చేసిన మొక్కజొన్న కంపెనీల పైన, సంబంధిత ఆర్గనైజర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని గవర్నర్ కలెక్టర్ దివాకర టి ఎస్ కు సూచించారు.సమస్య సత్వరమే పరిస్కారం అవుతుందని, రైతులకు న్యాయం జరుగుతుంది అని గవర్నర్ హామీ ఇచ్చారు అని రైతులు ఈ సందర్భంగా తెలియజేసారు.పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, లేకం మధు, మిచ్చా ధన, అట్టం సారయ్య, మిచ్చా వెంకటరమణ తదితర రైతులు పాల్గొన్నారు..

## బీసీ రిజర్వేషన్లలో బీసీ ముస్లింలను

# ఎలా మినహాయిస్తారు...?

### -ముస్లిం బీసీలు హిందూ బీసీలు అంటూ మతపరంగా విభజించి కుల గణన చేస్తారా..?-ముస్లిం మైనార్టీలకు, మరియు,బీసీలకు కలిపి 52%రిజర్వేషన్లు కల్పిస్తూ త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఏకగ్రీవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలి- పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహమాన



-11మార్చ్ కొత్తగూడెం క్రైమ్ ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ ఆదేశాలు ఎవరేంతో వారికి అంత అనే పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన చెయ్యడం జరిగింది కుల గణన ద్వారా బీసీల లెక్కలు తియ్యడం బీసీలకు రిజర్వేషన్లు కల్పిం చాలనుకోవడం చారిత్రాత్మక నిర్ణయమే అయిన బీసీలను మత కోణంలో విభజించడం ద్వారా రిజర్వేషన్ల అమలు చేసే ఉద్దేశ్యం కన్నా బీసీ లలో గందరగోళం సృష్టించడం న్యాయస్థానాల అడ్డంకులు ఎదురవ్వలనే ఉద్దేశ్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో రేవంత్ రెడ్డి బీసీలకు 42% ఏ ప్రాతిపదికన హామీ ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు కుల గణనలో కూడా హిందూ బీసీలు 46% ముస్లిం బీసీలు 10% అని ఎలా విభజిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర కేబినెట్ హిందూ బీసీలకు 42% రిజర్వేషన్లకు ఆమోదించడం జరిగింది సంతోషమే, బీజేపీ బీసీ రిజర్వేషన్లలో ముస్లిం బీసీ లను మినహాయించాలని కోరడం రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలను మినహాయించి 42% బీసీ రిజర్వేషన్లను ఆమోదించడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ కంటే వీరి సలహాలు సూచనలు అమలుచేస్తున్నట్లు అనిపిస్తుందని అన్నారు 10% ఉన్న బీసీ ముస్లిం లను మినహాయించి 42% రిజర్వేషన్లు కల్పించడం మత పరమైన కోణంలో ఇవ్వడం అవుతుంది అలాంటి మత కోణంలో తీసుకునే నిర్ణయాలు న్యాయస్థానాలలో నిలవవు అని అన్నారు.మత పరమైన రిజర్వేషన్లు కల్పించినట్లయితే కోర్టులలో తేల్చుకుంటం అని హెచ్చరించారు, అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు తీరా చూస్తే బీసీ ముస్లింలకు ఒక్క కార్పోరేషన్ ఏర్పాటు చేయలేదు, పైగా గతంలో బీసీ బి లకు ఇచ్చిన జీవో నేటికీ అమలు చేయలేదు, తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరములు కావస్తుంది నేటి వరకు ముస్లిం మైనార్టీ పక్షాన తెలంగాణ క్యాబినెట్లో ముస్లిం వ్యక్తి మంత్రిగా లేరు చాలా బాధాకరం, 16 కార్పోరేషన్ లు ప్రకటించిన అందులో ముస్లింలను మినహాయించడం విస్మయం కలిగించింది, ముస్లిం సమాజం కు నాయకత్వం వహిస్తున్న మైనారిటీ నాయకులు పార్టీల జెండాలు పక్కన బెట్టి ఉద్యమించాలని పిలుపునిచ్చారు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ముస్లింల ఐక్య కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఉద్యమించడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ముస్లిం మైనార్టీ నాయకులు ఇలాంటి విభజన రాజకీయాలను తీవ్రంగా ఖండించాలని షేక్ అబ్దుల్ రహిమాన్ పిలుపునిచ్చారు.

## మిర్చి రైతు పురుషోత్తం ను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### మిర్చి తోట నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి-అయోధ్య (సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)డిమాండ్



పినపాక, మార్చి 11(తెలంగాణ పత్రిక) పినపాక మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన పొన్నగంటి పోరుషోత్తం తన పొలంలో సుమారు ఆరు ఎకరాల్లో మిర్చి పంటనువేసి సాగు పంట పండించి చేతికొచ్చి ,కోసి మిర్చి ఎండబెడితే కొందరు మిర్చి పంటను సుమారు, 70 క్వింటాలల మిర్చిని కొందరు పంటకు నిప్పు పెట్టి తగలబెట్టారనీ, ఇది దుర్మార్గపు చర్యఅని రైతును ఈ విధంగా ఏడిపించడం మంచి పద్ధతి కాదని ,నోటికాడ పంటను ఈ విధంగా చేయడం దుర్మార్గమన్నారు. మంగళవారం వెంకటరావుపేట గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూఈ పంటపై ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ 0 నుండి నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపట్టాలని, మిర్చి పంట తగలబెట్టిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, మరల ఇలాంటి పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. వీరి వెంట సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా సమితి సభ్యులు గడ్డ మనోహరచారి, పత్తిపాటి నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి సమస్యలకు చెక్!



ధర్మపురి: ఏళ్ల తరబడి సాగునీటి రంగంలో క్షేత్రస్థాయి సిబ్బంది లేక చివరి ఆయకట్టుకు నీరందించడం గగనంగా మారింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన ప్రకటనతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఓ వైపు జిల్లాలో గోదావరి ఎత్తిపోతల పథకాలు, రోళ్లవాగు ప్రాజెక్టు, అక్కపల్లి చెరువు రిజర్వాయర్, బోలిచెరువు, జంగనాల ప్రాజెక్టు, యశ్వంతరావుపేట ప్రాజెక్టు లాంటివి ఉండటం.. మరోవైపు డీ-53, డీ-86 ప్రధాన కాలువలు ఉన్నాయి. వీటి కింద లక్ష ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. కాలువల ద్వారా నీటిని వదిలిన సమయంలో అవి పూడికతో, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో ఏటా చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. గోదావరి ఎత్తిపోతల పథకాలు నూతనంగా నిర్మించడంతో వీటి కింద 20 వేల ఆయకట్టు పెరిగింది. ఈ పథకాలకు క్షేత్రస్థాయి సహాయ సిబ్బంది లేక నిర్వహణకు తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయి. గోదావరికి వరదలు వచ్చినప్పుడల్లా రైతులు సమష్టిగా పథకాలను బాగు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నూతన నియామక ప్రక్రియ రైతులకు దోహద పడనుంది. గోదావరి ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లకు ఎంతమంది ఎలక్ట్రీషియన్లు, ఫిట్టర్లు, పంపు మెకానిక్‌లు అవసరమో ప్రతిపాదించాలని ప్రభుత్వం ఇటీవల ఇరిగేషన్ అధికారులకు లేఖలు ఆ శాఖ ప్రధాన కార్యదర్శి ద్వారా పంపించింది. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో అన్ని పథకాలకు కలిపి 120 మంది వరకు అవసరం ఉంటారని నివేదించారు. ప్రభుత్వం 22 జులై 2016న నీటిపారుదల శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకుంటే ప్రధాన కాలువపై ప్రతి 9 కి.మీ.కి ఒకరు, ఉప కాలువపై ప్రతి 112 కి.మీల వరకు మరొకరు, డిస్ట్రిబ్యూటర్‌పై ప్రతి 2,500 ఎకరాల ఆయకట్టుకు లస్కర్లు ఉండాల్సి ఉండగా అమలు కావడం లేదు. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన ప్రకటన, ప్రభుత్వం ప్రతిపాదనలను కోరడం

# మారుమూల పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

**- పేదల సాగులో ఉన్న అటవీ, రెవిన్యూ భూములపై హక్కు కోసం పోరాడదాం.- వందేళ్ళగా జనం గుండెల్లో సిపిఐది మహోన్నత స్థానం. ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం..-ఆధునిక భారతదేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర.-త్యాగాలతోపునీతమైన చరిత్ర సిపిఐది.-దేశ భవితకు కమ్యూనిజమే మార్గం.-స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి.-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 11 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వస్వసించిన ప్రజల నమ్మకానికి అనుగుణంగా,కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు,నిరంతర కృషి చేస్తున్నారని, అయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషాలి అన్నారు. సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల స్థాయి కౌన్సిల్ సమావేశం మైలారం గ్రామంలో మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మండల పరిధిలో పేదల సాగులో వున్నా పోడు భూములు, అంబసత్రం భూములు, రెవిన్యూ భూములపై హక్కులు కల్పించాలని అనాదిగా సిపిఐ పోరాడుతోం దన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెదలను భూముల నుంచి దూరం కానివ్వబోమన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలు, సదుపాయాలకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుంది కమ్యూనిస్టు పార్టీనేనని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ వందేళు పూర్తిచేసుకున్న సందర్భంగా ఉత్సావాలు ఘనంగా నిర్వహించాలని, గ్రామా గ్రామాన ఎర్రజెండా ఎగురవేసి త్యాగధనులు స్మరించుకోవాలన్నారు. రైతులు పండించిన మిర్చి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా



సమితి సభ్యులు వి. పూర్ణదందర్ రావు, నాయకులు కంటెం సత్యనారాయణ, గుత్తుల సత్యనారాయణ, దారా శ్రీనివాసరావు, కుంజా రాంబాబు, కారం జనార్ధన్, శాపావత్ రవి, లగడపాటి రమేష్, ఈ రామారావు, మిర్యాల రాము, దేవరగట్ల రాంబాబు, వెంకట నర్సయ్య, గ్రాబ్రియేలు, రామ్ ప్రసాద్, జలీల్ పాషా, కోడి లింగయ్య, జర్పుల ఉపేందర్, బానోత్ నెహ్రు, పరుపర్తి రాజు, జోగా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'దర్శన్'బర్తడే.. 'ఇఫ్తార్'కు పండ్లు పంపిణీ



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 11: మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన చిరంజీవి కూటికంటి దర్శన్ బర్తడే పురస్కరించుకొని స్థానిక మస్జిద్ఎ అక్సా లో ముస్లింలకు రంజాన్ మాసం ఇఫ్తార్ సందర్భంగా మంగళవారం కూటికంటి మధు శైలజ దంపతులు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఇమామ్ సాబ్ అబ్దుల్ రహమాన్ బాలుడు దర్శన్ ను ఆశీర్వదించి అభినందించారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి సావిత్రిబాయి పూలే చిత్రపటం బహుకరణ



పాలకుర్తి మార్చి 11(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి అమెరికాకు వెళ్లి తిరిగి వచ్చిన సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే లేని కారణంగా మంగళవారం రోజు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని ఇచ్చి కాలువలతో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఫుల్ గణేష్ గౌడ్, కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, ఎండి మదార్, పన్నీరు వెంకన్న, కిషన్ నాయక్ ,అంజి రావు తదితరులు పాల్గొన్నారు.

## మృత దేహాలకు నివాళులర్పించి ఆర్థిక సాయం అందించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్



నర్సంపేట మార్చి 11 (తెలంగాణ పత్రిక): నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడుగుల అజయ్ బైక్ యాక్సిడెంట్ తో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మరియు అనారోగ్యంతో మృతి చెందిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ తుపాకుల ప్రసాద్ రావు మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చనారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్లు వైనాల అశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్ ఉపాధ్యక్షులు అడపరాజు మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయ సాబు నాయకులు వడ్లూరి రాజేష్ మురహరి లింగమూర్తి శ్రీపతి యుగంధర్ అట్టే నవీన్ దండం రవీందర్ పాక కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి తుపాకుల ప్రసాద్ రావు మృతి



నల్లబెల్లి మార్చి 11 (తెలంగాణ పత్రిక) నారక్కపేట గ్రామానికి చెందిన తుపాకుల ప్రసాదరావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తేదీ 10.03.2025 రోజున ఇంట్లో ఎవరూ లేని సమయంలో తుపాకుల ప్రసాదరావు మధ్యాహ్నం 3 గంటల సమయంలో కడుపునొప్పి రాగా కడుపు నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందు తాగగా ప్రసాదరావు కొడుకు అయిన తుపాకుల కర్ణాకర్ చూసి వారి ఇంటిపక్క వారి సహాయం తో చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రి కి తరలించారు అక్కడ డాక్టర్లు పరిశీలించి మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజిఎం హాస్పిటల్ వరంగల్ కు తీసుకెల్లగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం 4 గంటలకు చనిపోయినాడు. ప్రసాదరావు కొడుకు అయిన తుపాకుల కర్ణాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## బాధిత రైతు పురుషోత్తం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

పినపాక,, మార్చి 11(తెలంగాణ పత్రిక)పినపాక మండలం వెంకటరా వుపేట గ్రామానికి చెందిన రైతు పొనగంటి పురుషోత్తం మిర్చి పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధం ఐయ్యింది. విషయం తెలుసుకున్న పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకొని రైతు కుటుంబాన్ని ఓదార్చి, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# కుంటుపడుతున్న పట్టణాభివృద్ధి..?

రాయదుర్గం,జిల్లాలోని నగరపాలక, పురపాలక సంఘాల్లో కొన్ని నెలలుగా పన్నుల వసూళ్లు మందగించాయి. ఫలితంగా ఖజానాలు ఖాళీ అవుతున్నాయి. కొన్నింటిలో లక్ష్యాలు అధిగమించినా.. ఎక్కువ మున్సిపాలిటీల్లో వెనుకబడ్డాయి. దాంతో పట్టణాభివృద్ధి కుంటుపడుతోంది. రోడ్లు, మురుగు కాలువలు వంటి పనులకు ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడాల్సి వస్తోంది. గత వైకాపా పాలనలో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులు కూడా పడకేశాయి. వాటిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో పట్టణాభివృద్ధిపై అనిశ్చితి నెలకొంది. పురపాలక సంఘాల్లో కొన్నేళ్లుగా పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు జరగడం లేదు. దాంతో ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించారు. వారికి సాధారణ నిధులతోనే జీతాలు ఇవ్వాల్సి వస్తుంది. ఎక్కువ భాగం నిధులు వారి జీతాలకే సరిపోతుంది. వీధి దీపాలకు ప్రతినెలా ఎల్‌టీ(లోటెన్షన్), నీటి నిర్వహణకు అయ్యే హెచ్‌టీ(హైటెన్షన్) బిల్లులు కూడా రూ.లక్షల మేర చెల్లించాల్సి ఉంటుంది. పారిశుద్ధ్య నిర్వహణకు మందులు, పరికరాలు, డీజిల్ బిల్లులు, తాగునీటి శుద్ధికి కోలరిన్ గ్యాస్, ఆలం కొనుగోళ్లు, విద్యుత్తు నియంత్రికలు, మోటార్లు, లీకేజీ మరమ్మతులు, మున్సిపల్ ఖర్చులకు పన్నులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 పురపాలక సంఘాలు ఉన్నాయి. గత ఏప్రిల్ ఒకటి నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు అర్ధ భాగం, అక్టోబరు 1 నుంచి 2025 మార్చి నెలాఖరు వరకు రెండో అర్ధ భాగం ఆయా పట్టణాల్లో వార్షిక పన్నులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక సంవత్సరంలో అర్ధ భాగం పూర్తయ్యింది. సాధారణ ఎన్నికలు, ఉద్యోగుల బదిలీలు, కరవు పరిస్థితులతో వ్యాపారాలు



తగ్గటం, ఇసుక కొరతతో పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని రెండో అర్ధ భాగంలో చెల్లిస్తామనుకోవటం తదితర కారణాలతో పన్నులు వసూలు కాలేదు. ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేసేందుకు 125 రోజుల ప్రణాళికతో బృందాలు ఏర్పాటు చేస్తాం.
రోజువారీలక్ష్యాలను నిర్దేశిస్తాం. ఎక్కువ బకాయిలు చెల్లించని వంద మంది జాబితాలు సిద్ధం చేసి, వసూలు చేస్తాం. మూడేళ్లకు పైబడి బకాయిదారులపై ఛార్జిషీట్లు దాఖలు చేసి కోర్టుకెళతాం. రెవెన్యూ రికవరీ యాక్టు కింద ఆస్తుల జప్తునకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పన్నుల బకాయి వసూళ్లు చేపడతాం.

# సరకుల మూట.. పొదుపు బాట

కళ్యాణదుర్గం: రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘాల (ఎఫ్‌పీవో) సభ్యులు వినూత్నంగా ఆలోచించారు. గ్రామాల్లో 'రైతు అంగడి' ఏర్పాటు చేసి పండగల పూట నిత్యావసర సరకులు విక్రయిస్తున్నారు. వారి ప్రయత్నం సత్ఫలితాన్నిస్తోంది. ఆ వచ్చిన లాభాలను పొదుపు చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం, కూడేరు, కుందుర్పి, బెళుగుప్ప, శెట్టూరు, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో 14 రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘాలు(ఎఫ్‌పీవో) ఉన్నాయి. వాటిలో 5వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరంతా సమావేశమై పండగల సమయంలో కాస్త తక్కువ ధరకే ఓ కుటుంబానికి సరిపడే నిత్యావసరాలు విక్రయించాలని ఆలోచించారు. వీరికి ఏఎఫ్ ఎకాలజీ ప్రోత్సాహం అందిస్తోంది. మొత్తం రూ.14 లక్షల విలువైన 16 రకాల సరకులను హోల్‌సేల్‌గా కొనుగోలు చేశారు.
వాటిని ఓ సంచిలో ఉంచి దసరా కిట్‌గా తయారు చేశారు. కిట్లను గ్రామాల్లో 'రైతు అంగడి' ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. ఇప్పటి వరకు 1000 కిట్లు తయారు చేశారు. ఒక్కోటి రూ.700కు అమ్ముతున్నారు. ఒక్కో కిట్టుపై రూ.50 లాభం వచ్చేలా నిర్ణయించారు. అది కూడా వారి



ఎఫ్‌పీవోల పొదుపులోకి చేరనుంది. దీపావళి నాటికి 3వేల కిట్లు విక్రయించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. పండగకు అవసరమైన సరకులు కొనేందుకు గ్రామీణులు పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది. అందుకు వారు పనులు వదులుకుని, ఓ రోజంతా కేటాయించాలి. పైగా వ్యయ ప్రయాసకులోను కావాల్సి వస్తుంది. దీన్ని గుర్తించిన ఎఫ్‌పీవోలు పండగ సరకులను కిట్లుగా తయారు చేసి స్థానికంగా విక్రయిస్తున్నారు. ప్రజలు సైతం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

కల్లూరు: వివిధ అంశాల్లో తీర్చిదునిస్తోంది. శిక్షణతో సరిపెట్టక అర్హులైనవారికి రుణాలిచ్చి తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే వేలాది మంది శిక్షణ తీసుకుని స్వయం ఉపాధి సాధించడం విశేషం. కర్నూలు నగరంలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను 2003లో ప్రారంభించారు. అప్పటినుంచి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 10,13,30 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. ఈ సమయంలో వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రతి నెలా ఏదో ఒక రంగంలో తర్ఫీదు ఇస్తుంటారు. యువతలో నైపుణ్యాలను వృద్ధి చేసి స్వయం ఉపాధి కల్పించడమే సంస్థ ముఖ్య ఉద్దేశం. సంస్థ ప్రారంభించినప్పటి 2,291 మంది,మహిళలు 6,497 మంది ఉన్నారు. 2,401మందికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించారు. పురుషులకు ద్విచక్రవాహన మరమ్మతులు, సర్వీసింగ్, చరవాణుల రిపేరు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రికల్ హోం వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, ఎలక్ట్రికల్ మోటారు రీవైండింగ్, టైలరింగ్, డ్రస్ డిజైనింగ్ ఫర్ మెన్, సీసీటీవీ కెమెరా ఇన్‌స్టలేషన్ సర్వీసింగ్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, పాడిపరిశ్రమ, వర్మీ కంపోస్టు తయారీ, గొర్రెల పెంపకం తదితర వాటిపై శిక్షణ ఇస్తారు. మహిళలకు టైలరింగ్, డ్రస్ డిజైనింగ్, బ్యూటీషియన్, పెళ్లికుమార్తె మేకప్, మెహందీ వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ, మగ్గం, ఫ్యాబ్రిక్, పెయింటింగ్ తదితర వాటిల్లో శిక్షణ ఉంటుంది. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఆయా వృత్తిలో శిక్షణ పొందాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏఏ రంగాలలో శిక్షణ ఇస్తారో సంస్థ ప్రతినిధులు ముందుగా పత్రికా ప్రకటనల ద్వారా, గ్రామాల్లో పొదుపు సంఘాల ద్వారా, ఆయా ప్రభుత్వ శాఖలు, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం ఇస్తారు. . యువతలో నైపుణ్యా లను వృద్ధి చేసి స్వయం ఉపాధి కల్పించడమే సంస్థ ముఖ్య ఉద్దేశం. సంస్థ ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు మరిన్ని వివరాలకు కల్లూరు తహసీల్దారు కార్యాలయం సమీపంలోని సంస్థ కార్యాలయంలో ప్రతినిధులను సంప్రదించవచ్చు. సంస్థలో నిరంతరం శిక్షణ కార్యక్రమాలు జరుగుతుంటాయి. తూతూమంత్రంగాకాక వృత్తిపై పట్టు సాధించేలా ఉంటుంది. ప్రాక్టికల్స్ సైతం నిర్వహిస్తారు. అందులో ఉత్తీర్ణత సాధిస్తే ధ్రువపత్రం ఇస్తారు. దీనిద్వారా బ్యాంకుల నుంచి రుణం పొంది స్వయం ఉపాధిలో రాణించేందుకు అవకాశముంటుంది. ఆసక్తి కలిగిన వారికి రుణాలు మంజూరు చేయించి ఆర్థిక తోడ్పాటు అందిస్తు ంటారు. దీంతోపాటు శిక్షణ పూర్తైన తర్వాత యువతకు.. ఆయా వృత్తులకు సంబంధించిన కిట్లను సైతం ఉచితంగా అందజేస్తున్నారు.

## అనాధ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

కొత్తగూడెం ఆర్ సి మార్చి 11 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని. చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న శ్రీ జ్యోతి అనాధ వృద్ధాశ్రమాన్ని మరియు రైటర్ బస్తిలో ఉన్న సత్య సాయి అనాధాశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి వృద్ధులకు మరియు మానసిక వికలాంగులకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన వృద్ధులకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని



అన్నారు. జ్యోతి అనాధ వృద్ధాశ్రమంలో రిజిస్టర్స్ సరిగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## ఈ నెల 13 న జిల్లా సీనియర్ మెన్ హాకీ ఎంపికలు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 11 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల పరిధిలోని. జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 న ( గురువారం ) స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో సీనియర్ మెన్ హాకీ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బట్టు ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ మెన్ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 16 నుంచి 18 వరకు కరీంనగర్ జిల్లా లోనిహుజూరబాద్ లో జరుగనున్నట్లు , ఈ పోటీల్లో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈమంది ఉదయ్ కుమార్ తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట హాకీ ఇండియా గుర్తింపు కార్డు మరియు ఆధార్ కార్డు తప్పక తీసుకుని రావాలని కోరారు.

## స్మశాన వాటికను పరిశీలించిన మట్టా దయానంద్



సత్తుపల్లి మార్చి 11(తెలంగాణ పత్రిక)రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం సత్తుపల్లి పట్టణంలోగల స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటిక లో వాటర్ సమస్య, పెండింగ్ సమస్యలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మరియు పట్టణ కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎస్.ఇ., ఎస్.ఇ

కల్లూరు మార్చి 11(తెలంగాణ పత్రిక)ఖమ్మం జిల్లా నూతన ఎస్.ఇ.గా బాధ్యతలు చేపట్టిన ఇ. శ్రీనివాస చారి, సత్తుపల్లి ఆపరేషన్ డివిజన్ నూతన ఎస్.ఇ. ఎల్. రాములు మంగళవారం సత్తుపల్లి ఎం.ఎల్.ఏ మట్టా రాగమయి దయానంద్ ను కల్లూరు మండలం లోకవరం గ్రామం లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం లోకవరం గ్రామం లోని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ సబ్ స్టేషన్ ను, ప్లాంట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఇ. మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు అనగా సింగిల్ ఫేజ్ లైన్ల నుండి త్రీ ఫేజ్ లైన్ల గా మార్పు చేయుట, లో వోల్టేజి సమస్యను అధిగమించుటకు విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంపు, కొత్త విద్యుత్ నియంత్రికల ఏర్పాటు చేయటం పెద్ద ఎత్తున జరుగుతున్నదని తెలిపారు. ఇట్టి కార్యక్రమములలో భాగంగా కల్లూరు పట్టణంలో కొత్తగా 100 కె.వి.ఎ. సామర్థ్యం ఉన్న 3 ఫేజు విద్యుత్ నియంత్రికలు 10 ఏర్పాటు చేయటం జరిగిందని మరియు 1 ఫేజు నుండి 3 ఫేజు లైన్ల గా 10 కి. మీ. మేర మార్చటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములలో కల్లూరు విద్యుత్ శాఖ ఏ.ఇ. పి. వెంకట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మాయదారి స్త్రీ నీది బ్యాంక్-ప్రైవేట్ బ్యాంకుల కంటే అదనంగా వసూళ్లు

**- అప్పు తీరిన అదనంగా ఒక నెల అదనంగా కట్టాల్సిందేనా!- శ్రీనిధి లోను కావాలంటే 1000 రూపాయలు చెల్లించాల్సిందేనా?- అవసరానికి లోను అందక ప్రైవేట్ సెక్టార్ల వైపు మగువలు ప్రయాణం- శ్రీనిధి బ్యాంకు సిబ్బంది లేక ఆలస్యం అవుతుందని అంగీకారం- లోన్ రికవరీలో ఒక్క నెల ఆగిన అదనపు వడ్డీలు మూత- క్రమేపి నెలసరి లోన్ కిస్తీలు కట్టిన అందరితోపాటు బ్యాంకు దీవెనలు- అక్రమాలకు నిలయంగా మారిన బయటపడని గ్రూపు సభ్యులు- నలుగురితో నారాయణ కులంతో గోవిందా! అన్న సామెత వల్లే గ్రూపులు- అప్పుల ఊపుల్లో కూరుకుపోతున్న శ్రీ శక్తి**








అశ్వరావుపేట మార్చి 11. (తెలంగాణ పత్రిక):ప్రపంచంలో స్త్రీ అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అనేక ప్రణాళికలను రూపకల్పన చేస్తుంది ఇటువంటి వాటిలో డ్వాక్రా సంఘాల నుండి శ్రీ నిధి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా అభివృద్ధి జరిగే విధంగా విధివిధానాలను కొనసాగిస్తున్నారు ఇటువంటి బ్యాంకుల్లో సిబ్బంది లేక నియోజకవర్గానికి ఒక బ్యాంక్ మేనేజర్ ఉంచటం తమకు నచ్చిన రీతిలోనే వ్యవహరించటం లోను కావాలంటే వెయ్యి రూపాయలు ముందుగా చెల్లించి ఆన్లైన్లో నమోదు కార్యక్రమం జరిపించుకోవడం లోన్ రికవరీలో ఒక్క నెల ఆగిన అదనపు వడ్డీల మోత మోగించటం క్రమేపి నెలసరిలో లోన్ కిస్తీ కట్టిన అందరితోపాటు బ్యాంకు మేనేజర్ దీవెనలు తీసుకోవడం వడ్డీలు ఎంత వడ్డిస్తారో తెలియక అమాయకంగా ఎంత అయితే అంత సమర్పించుకుం టూ నలుగురితో నారాయణ కులంతో గోవిందా అన్న సామెత వల్లే గ్రూప్ సభ్యులు అప్పులు ఊపులో పూర్కు పోతున్న సందర్భాలు లేకపోలేదు లక్షల రూపాయలకు వేల రూపాయలు వడ్డీలు చెల్లిస్తున్న ఒక్క ఇన్సూరెన్స్ పాలసీలు ఉండే ప్రసక్తే లేదని తెలుస్తుంది అదే ప్రభుత్వ సెక్టార్ల బ్యాంకులో లింకేజీ తీసుకుంటే ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చెల్లిస్తుందని ప్రభుత్వ సెక్టార్ బ్యాంక్ మేనేజర్లు చెబుతున్న మాటలు నిజానికి లక్ష రూపాయలు ఒక సభ్యులు రుణం కింద పొందితే 25 వేల రూపాయలు వడ్డీ కట్టినప్పటికీ ఇన్సూరెన్స్ పాలసీలు లేకపోవడం దురదృష్టకరమే ఇటువంటి శ్రీనిధి లోన్లు మంజూరు చేసే బ్యాంకు మేనేజర్ లోన్ పొందే వ్యక్తి వద్ద నుండి వేల రూపాయలను ముందే పొందటం చూస్తుంటే నిజంగా మాయదారి శ్రీనిధి బ్యాంకులు అన్నట్లుగా మారింది.

**నియోజకవర్గానికి ఒక్క బ్యాంకు మేనేజరే ?**

డ్వాక్రా సంఘాలు లో సభ్యులకు శ్రీనిధి బ్యాంకుల నుండి లక్షల రూపాయల నిధులను మంజూరు చేసేది కేవలం ఒకే ఒక అధికారి మాత్రమే అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట, ములకలపల్లి,చంద్రుగొండ, అన్నపరెడ్డి పల్లి. మండలాలలో వేలకొద్దీ డ్వాక్రా సంఘాలు ఉన్నప్పటికీ ఇటువంటి సంఘాలలో 10 నుంచి 15 మంది సభ్యులు ఉన్న శ్రీనిధి సభ్యులకు మాత్రం నిధులు మంజూరు చేసే వ్యక్తి కేవలం ఒక్క బ్యాంకు మేనేజర్ మాత్రమే ఇటువంటి అధికారి మండలానికి కేవలం మూడు రోజులు మాత్రమే తమ విధి నిర్వహణలో కొనసాగిస్తూ శ్రీనిధి సభ్యులు కట్టిన నిధిని జమ చేసుకున్న సందర్భంలో కేవలం లెక్కలు తేల్చే సభ్యులు మాత్రం గ్రామ దీపిక మరియు శ్రీనిధి బ్యాంక్ మేనేజర్ మాత్రమే.

లక్షకు 25 వేల రూపాయలు కట్టిన వడ్డీ ఎంతో చెప్పని శ్రీనిధి సభ్యులు కొందరు స్త్రీలు డ్వాక్రాలోని లోన్ మంజూరు చేయుట కోసం శ్రీనిధి పొదుపు నిమిత్తం కేవలం 750 రూపాయలు ఒక్కొక్క సభ్యుని చేత నమోదు చేయించుకున్న పిమ్మట గ్రామ సమస్యలు 100 రూపాయలు చొప్పున ప్రతి పదిమంది చెల్లించాల్సిందే ఇంతవరకు బాగానే ఉన్నా ఒక్కొక్క శ్రీనిధి సభ్యులు లోన్ మంజూరు కొరకు ముందుగా గ్రామ దీపికను సంప్రదించగా శ్రీనిధి బ్యాంక్ మేనేజర్‌కు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వటంతో సభ్యులు లోను మొత్తం( క్లియర్) సంస్థకి చెల్లింపు ఆన్లైన్లోనే సమాచారం తెలుసుకొని మరల లోన్ మంజూరు చేయటం కొరకు ప్రయత్నాలు కొనసాగిస్తారు ఇటువంటి దానిలో మొదటిగా ఒక్కొక్క సభ్యులకు లక్ష రూపాయలు రుణం మంజూరు చేయటం తదుపరి అటువంటి రుణాన్ని సంవత్సరం పాటు కట్టేందుకు 25 వేల రూపాయలను వడ్డీ చెల్లింపులకు సానుకూలంగా ఉన్నప్పటికీ మహిళా ఆర్థిక పరిస్థితులలో ఒక్క నెల కిస్తీ కట్టని యెడల ఎంత వడ్డీ వడ్డిస్తారు ఆ దేవుడికే ఎరుక ఈ రహస్యం కేవలం శ్రీనిధి బ్యాంక్ మేనేజర్ మరియు గ్రామ దీపికలకే ఎరుక!

ప్రభుత్వ సెక్టర్ బ్యాంకు లావాదేవుల్లా కనిపించని శ్రీనిధి బ్యాంక్ లావాదేవులు ప్రభుత్వ సెక్టార్లు అయినా ఆంధ్ర బ్యాంకు యూనియన్ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు వంటి బ్యాంకుల్లో లావాదేవులు ఎప్పటికప్పుడు ఒక పుస్తకము పైన తెలుపబడుతూ ఉంటాయి. వ్యక్తిగత లావాదేవులు సైతం బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు అన్ని రకాలుగా సహకారాలు అందించుకుంటూ బ్యాంకులను ముందుకు నడిపిస్తూ ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడుచుకుంటూ ఉంటారు కానీ డ్వాక్రా సంఘాలకు అనుసంధానంగా నడిపే శ్రీనిధి బ్యాంక్ లావాదేవులు కేవలం ఒక్క బ్యాంక్ మేనేజర్ తప్ప సభ్యులు గానీ లేక సభ్యుల్లో లీడర్ గాని తెలిసే ప్రసక్తే లేదని కొందరు శ్రీనిధి సభ్యులు ముక్తకంఠంగా మాట్లాడుకుంటున్నారు నిజానికి బ్యాంకుల్లో వడ్డీలు అధికంగా ఎంత వసూళ్లకు పాల్పడుతున్నారు తెలిసే పరిస్థితి సైతం కనిపించదు ఎందుకంటే కేవలం బ్యాంక్ మేనేజర్ వద్ద ఓ చరవాణి ఉండటమే ప్రధానం లక్షల నుండి కోట్ల రూపాయలు వ్యాపారం శ్రీనిధి బ్యాంకుల ద్వారా వందలకొద్దీ డ్వాక్రా గ్రూపుల నుండి అనుసంధానంగా నడిపే శ్రీనిధి సభ్యులు కష్టార్జితం వారికి తెలియకుండానే అధిక మొత్తంలో వడ్డీలను వడ్డిస్తూ అప్పుల ఊపుల్లో నెట్టేస్తున్నారని సాక్షాత్తు కొందరు శ్రీనిధి సభ్యులే మీడియా ముఖంగా మాట్లాడుతున్నారు. నియోజకవర్గంలోని వందల కొద్ది డ్వాక్రా సంఘాలు ఉన్నప్పటికీ ఇటువంటి సంఘాలు నడిపే కొందరు గ్రామ దీపికలు అతివి తెలివిగా వ్యవహరిస్తూ నడిపిస్తారన్నది నగ్న సత్యం

**శ్రీనిధి లావాదేవులంతా ఒక రహస్యమే?**

శ్రీనిధి బ్యాంకు లోని కోట్ల రూపాయలు లావాదేవులు అంతా ఓ రహస్యం కిందే కొనసాగుతుంది నిజానికి కేవలం ఒకే ఒక బ్యాంకు మేనేజర్ వారు వద్ద సమాచారం తప్ప వేరే వారు వద్ద లేకపోవడంతో ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితిలో శ్రీనిధి సభ్యులు ఉంటున్నారు అన్నది తేటతెల్లమవుతుంది నిజానికి శ్రీనిధి లోన్ మంజూరు అయినప్పటికీ నాటినుండి లోను తీరినాటి వరకు ఎంత వడ్డీలు చెల్లించామో ఎంత చెల్లించలేదు అదనంగా చెల్లించామా లేదా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పే పరిస్థితి సైతం శ్రీనిధి బ్యాంక్ మేనేజర్ అవకాశం కూడా ఇచ్చే పరిస్థితి ఉండదని నచ్చిన వారికి లక్షలలో నిధులు మంజూరు చేయటం నచ్చని వారికి వేళల్లో లోన్లు మంజూరు చేయటం బ్యాంక్ మేనేజర్ గా మారుతుంది ఇటువంటి బ్యాంక్ మేనేజర్లు కేవలం వాళ్ళ కమిషన్ల కోసమే అమాయక శ్రీనిధి సభ్యుల కష్టార్జితాన్ని దొంగలిస్తున్నారని ఇప్పటికైనా ఇటువంటి సంస్థల్లో పని చేస్తున్న ఉన్నత స్థాయి అధికారులు అశ్వరావుపేట పట్టణంలో ఉన్న శ్రీనిధి సంస్థలపై నిగా పెట్టి( విజిట్) ఎంక్వయిరీ జరిపిస్తే అవినీతి కుప్పలతెప్పలగా బయటపడే అవకాశం ఉంటుందని అశ్వరావుపేట మండల ప్రజలు కోరుకుంటున్నారు

# వసతుల్లేవు.. పర్యవేక్షణ లేదు



నరసరావుపేట:నరసరావుపేట రామిరెడ్డిపేటలోని పోస్టుమెట్రిక్ వసతి గృహంలో సిగరెట్ పీకలు, మద్యం సీసాలు గుట్టలుగా మద్యం సీసాలు.. విచ్చలవిడిగా సిగరెట్ పీకలు.. తిరగని ఫ్యాన్‌లు.. పనిచేయని స్విచ్‌బోర్డులు.. అపరిశుభ్ర పరిసరాలు.. జిల్లాలోని పలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు ఇవి. ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థులుండే వసతి గృహాల్లో సౌకర్యాలు కొరవడ్డాయి. బాగా చదువుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడ తారని గ్రామాల నుంచి పట్టణాలకు పంపించి ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్పిస్తే అక్కడ ఉండే వాతావరణం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. పలు వసతి గృహాల్లో విద్యార్థులు పక్కదారి పట్టేలా పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్యలు పరిష్కరించకుంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకా రమేనని విద్యావేత్తలు ఆవేదన చెందుతున్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లోనే ఇలాంటి వాతావరణం కనిపిస్తోంది. జిల్లాలో పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో వార్డెన్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఎస్సీ వసతి గృహాలనే తీసుకుంటే జిల్లాలో 11 వసతి గృహా లుండగా.. ఇందులో ఏడింట్లో రెగ్యులర్ వార్డెన్లు ఉండగా.. నాలుగు చోట్ల ఇన్‌ఛార్జిలతో నడిపిస్తున్నారు. 14 బీసీ వసతి గృహాల్లో ఒకచోట ఇన్‌ఛార్జి వార్డెన్ ఉన్నారు. గిరిజన వసతి గృహాల్లో మాత్రం మూడుచోట్లా రెగ్యులర్ వార్డెన్లు ఉన్నారు. వసతి గృహాల్లో వార్డెన్లు లేక విద్యార్థుల ఇష్టా రాజ్యం అవుతోంది. అడిగేవారు లేకపోవడంతో రాత్రిళ్లు కొన్నిచోట్ల మద్యం సీసాలను నేరుగా వసతిగృహాలకే తీసుకొస్తున్నారు. కొందరు ధూమపానం కూడా చేస్తున్నట్లు సమాచారం. కళాశాల విద్య కోసం గ్రామాల నుంచి పట్టణాలకు రావడం.. కొత్త స్నేహాలు.. బిర్యానీ.. మందు.. సిగరెట్.. వంటి అలవాట్లతో విద్యార్థులు పక్కదారి పడుతున్నారు. ఇలాంటి అలవా ట్లకు వసతిగృహాలు నిలయాలుగా మారడం బాధాకరం. నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, మాచర్ల, చిలకలూరిపేట వంటి పట్టణాల్లో ఉండే పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. కొన్నింటికి సొంతభవనాలు లేవు.

అద్దె భవనాల్లో నడిపిస్తున్నారు. ఫ్యాన్లు తిరగవు. కొన్నిచోట్ల అయితే ఫ్యాన్లను ధ్వంసం చేస్తున్నారు. స్విచ్‌బోర్డు ఊడిపోయి.. విద్యుత్తు తీగలు వేలాడుతూ భయంకరంగా ఉన్నాయి.

కిటికీలు,తలుపులు ఊడిపోయాయి. మరుగుదొడ్ల సంగతి సరేసరి. ఆహారం కూడా నాణ్యత ఉండడం లేదని పలువురు చెబుతున్నారు. జిల్లా కేంద్రం రామిరెడ్డిపేటలో ఉండే వసతిగృహం పరిస్థితి తీసికట్టుగా ఉంది.ఎక్కడి కక్కడ చెత్త.. మద్యం సీసాలు,సిగరేట్ పీకలు కనిపిస్తున్నాయి. వసతి గృహంలోకి అడుగుపెట్టగానే దుర్వాసన వస్తోంది. ఇలా ఉండబట్టే విద్యార్థుల సంఖ్య కూడా ఆయా వసతిగృహాల్లో రానురాను తగ్గిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సందర్శించి గాడినపెట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## విద్యుత్తు పరికరాల
# అంచనా వ్యయాలు ఏపీలో ఎక్కువ



కర్నూలు: దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు పరికరాల అంచనా వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఛైర్మన్ జస్టిస్ సి.నాగార్జునరెడ్డి అన్నారు. కర్నూలులోని ఏపీఈఆర్సీ కార్యాలయంలో నిర్వహించిన 'రాష్ట్ర విద్యుత్తు సమన్వయ ఫోరం' సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ 'సమీకృత స్వచ్ఛ ఇంధన విధానం'లోని ముఖ్య అంశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అన్నిరకాల విద్యుత్తు వినియోగదారులకు ఉపయుక్తంగా ఉండేలా 2024-25 నుంచి 2028-29 ఆర్థిక సంవత్సరం వరకు ఐదేళ్లపాటు అమలులో ఉండే రాష్ట్ర విద్యుత్తు ప్రణాళికను తీర్చిదిద్దినట్లు గుర్తుచేశారు. సమీకృత స్వచ్ఛ ఇంధన విధానానికి అనుగుణంగా ఆ రాష్ట్ర ప్రణాళికను అవసరం మేరకు పునఃసమీక్ష చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని విద్యుత్తు సంస్థలు ఏటా డిసెంబరు నెలాఖరుకల్లా.. ఆ తర్వాత ఆర్థిక సంవత్సరానికి అమలుచేసే 'కాస్ట్‌డేటా'కు ఏపీఈఆర్సీ అనుమతి తీసుకోవాలని గుర్తుచేశారు. ప్రతి విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్తు నియంత్రణ మండలి తరఫున ఒక ప్రత్యేకాధికారిని నియమించామని తెలిపారు. వారు సంస్థ పరిధిలోని లైన్లు, ఉప కేంద్రాలు తనిఖీ చేసి భద్రతా చర్యల నిమిత్తం తగిన సలహాలు, సూచనలు చేస్తారని.. వాటిని కమిషన్ ఆదేశాలుగా పరిగణించి పంపిణీ సంస్థలు అమలుచేయాలని పేర్కొన్నారు. వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్తు పంపిణీ సంస్థ పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర విద్యుత్తు ప్రణాళిక ఉద్దేశాలు, లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీసభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, వెంకటరామరెడ్డి, పంపిణీ సంస్థల సీఎండీలు పి.రవి, సంతోష్‌రావు, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, ఎన్టీపీసీ, సెకి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు పనితీరు మెరుగుపర్చుకోవాలి : కలెక్టర్




రాజంపేట :రెవెన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని స్థానిక కళాంజలి కల్యాణమండపంలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజంపేట డివిజన్ తహశీల్దార్‌లు, డిటిలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు విఆర్ఒలు, విఆర్ఎలతో రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయం, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ల పరిశీలన, హైకోర్టు, ఆర్‌టిఐ, జాతీయ మానవ హక్కులు, లోకాయుక్త కమిషన్ కేసుల గురించి చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలలో భూసే కరణ, అలియనేషన్ ప్రతిపాదనలు, నాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ తదితర అంశాలలో కలెక్టర్ సమ గ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించడమే మన ధ్యేయం కావాలని తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, ఎస్ఎల్ఏ పరిధిలో ఉన్న దరఖాస్తులు,నాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ తదితర అంశాలలో కలెక్టర్ సమ గ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం, బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తుల పై సమీక్షించారు. పిజిఆర్ఎస్ సిఎంకు అత్యంత ముఖ్యమైనదని, ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందని తెలిపారు. రాజంపేట డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ భూముల పరిశీలనను సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో బాగా నిర్వహించారని అన్నారు. కోర్టు కేసులు లోకాయుక్త, జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. బదిలీ అయిన విఆర్ఒలను వెంటనే రిలీవ్ చేయాలని తహశీల్దార్లకు సూచించారు. బదిలీ అయిన ప్రదేశంలో విర్ఒలు విధుల్లో చేరాలని, విధుల్లో చేరని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ తదితర అంశాలలో కలెక్టర్ సమ గ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. సమావేశంలో జెసి ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ ఆయా అంశాల్లో తహశీల్దార్లు తమ పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని చెప్పారు. వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని ఈ మేరకు నిబంధనలను అవగాహన కల్పించుకొని మండల సివిఎస్‌డిటి, డిఎస్ఒలతో సంప్రదించి రేషన్ కార్డులు జారీ చేయాల్సిన జాబితాను రూపొందించాలని పేర్కొన్నారు. సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి, సర్వే శాఖ జిల్లా అధికారి భరత్ న్మార్, డిఎసఐ, తహసిల్దార్లు, డిటిలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, విఆర్ఒలు, విఆర్ఎలు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# నంబరు ప్లేటు.. నచ్చినట్లు రాస్తే కుదరదు




రాజమహేంద్రవరం :మీ వాహనానికి నంబరు ప్లేటు సరిగా లేకుంటే జరిమానా కట్టాల్సిందే. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీసు, రవాణా శాఖల అధికారులు స్పష్టం చేస్తున్నారు. పలువురు చోదకులు నంబరు ప్లేట్లను ఇష్టానుసారం రాయించుకుని వాహనాలు తిప్పేస్తున్నారు. కొందరు అసలు నంబరు ప్లేటు లేకుండా వాహనాలు తిప్పుతున్నారు. 2016నుంచి షోరూంలలో వాహనాలను కొన్నవారు తప్పనిసరిగా ప్రభుత్వం అందజేస్తున్నహై సెక్యూరిటీ నంబరు ప్లేట్‌ను మాత్రమే బిగించుకోవాలన్న నిబంధన ఉన్నా చాలామంది అతిక్రమిస్తున్నారు. రవాణేతర వాహనాలకు నంబరు ప్లేటు తెలుపుగా ఉండి దానిపై నల్ల అక్షరాలు, అంకెలు ఉండాలి. రవాణా వాహనాలకు పసుపు నంబరు ప్లేటుపై నల్ల అక్షరాలు, అంకెలు ఉండాలి. ః రిజిస్ట్రేషన్ జరిగే విద్యుత్తు వాహనాలకు ఆకుపచ్చ నంబరు ప్లేటు ఉండాలి. నంబరు ప్లేట్‌తో ఓ వాహనం చరిత్ర మొత్తం ఇట్టే తెలుసుకోవచ్చు. దీని ప్రాధాన్యతను గుర్తించి కేంద్ర మోటారు వెహికల్ చట్టంలో కొన్ని నిబంధనలను ఉంచారు. వాహనం కేటగిరీని బట్టి కచ్చితంగా హై సెక్యూరిటీ నంబరు ప్లేట్‌ను మాత్రమే బిగించుకోవాల్సి ఉంది. ప్లేటుపై నంబరులోని అంకెలు, అక్షరాలు మినహా ఏమీ ఉండకూడదు. చాలా వాహనాలకు సినీనటులు, రాజకీయ నాయకులు చిత్రాలు ఉంటున్నాయి. అంకెలు, అక్షరాలను జిగ్ జాగ్‌గా రాస్తున్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం..

ఫ్యాన్సీ నంబర్లతో తిరుగుతుంటే రవాణేతర వాహనాలకు రూ.1,150, రవాణా వాహనాలకు రూ.1,300 అపరాధ రుసుం విధిస్తారు. ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లచి పట్టుబడితే రూ.100 నుంచి రూ.150 వరకు చలానా రాస్తారు. ఇతర ఉల్లంఘనలుంటే అపరాధ రుసుములు మరింతపెరగడంతోపాటు కేసులు నమోదు వరకూ వెళ్తుంది.

# ప్రత్యేక శిబిరాలు పెట్టి ఏంలాభం?



చీరాల:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు ఎంతో కీలకమైంది. ఆధార్ నవీకరణకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో లక్షల మంది ఇంకా దూరంగా ఉన్నారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు జిల్లాలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో పుర కమిషనర్లకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినా ఆధార్ నవీకరణ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. గంటలు తరబడి వేచి ఉన్నా.. సర్వర్ మొరాయించడంతో తిప్పలు తప్పడం లేదు. జిల్లాలోని 96 సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం 64చోట్లే పని చేస్తున్నాయి. మార్పులు చేర్పులు చేయడానికి అక్కడి డిజిటల్ సహాయకులకు ప్రత్యేక శిక్షణ సైతం అందించారు. చీరాల మండలం గవినివారిపాలెంలో ఉదయం కంప్యూటర్ ఆన్ చేయగా.. సాయంత్రం 4 వరకు పని చేయకపోవడం విశేషం. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి ఎదురుకావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే సాంకేతిక సిబ్బంది సాయం తీసుకుని కొన్నిచోట్ల సరిచేశారు. మరికొన్ని చోట్ల మాత్రం సమస్య కొనసాగింది. తొలి రోజు అతికష్టం మీద 1170 దరఖాస్తులను పరిష్కరించినట్లు చెబుతున్నారు. రెండోరోజు గురువారం ఆన్‌లైన్ అవాంతరాలు కొనసాగడంతో ఈ సంఖ్య 633కి పడిపోయింది. జిల్లా వ్యాప్తంగా కొన్ని ఇబ్బందులు తమ దృష్టికి వచ్చినట్లు వార్డు, గ్రామ సచివాలయల జిల్లా అధికారిణి సువార్త పేర్కొన్నారు. సమస్యలు ఎదురైతే ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు.